విశాఖపట్టణం
బుధవారం 24 సెప్టెంబర్ 2025

For a pure tomorrow..

జయ జయహే

jayajayahey.in సంపుటి: 8 సంచిక: 235 వెల: రూ.5/- పేజీలు: 12

Published From Visakapatanam Circulated by Ananthapur, Kadapa, Chittor, Srikakulam, Vijayanagaram, Thirupathi, Ongole, East, West Vijayawada, SPSR Nellore, Prakasham, Guntur, Kurnool

# ఇక వీరికి తల్లికి వందనం



అంగన్వాడీలకు, ఆశావర్కర్లకు వర్తింపు

పరిశీలన చేస్తున్నాం

కేబినెట్‌లో నిర్ణయం తీసుకుంటాం

మండలిలో మంత్రి నారా లోకేష్ వెల్లడి

2



# సినీ పురస్కారాలు ప్రదానం

### మోహన్ లాల్‌కు ఫాల్కే అవార్డు

### ఉత్తమ చిత్రంగా భగవంత్ కేసరికి

### ప్రదానం చేసిన రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము

ప్రత్యేకప్రతినిధి, జయజయహే

71వ జాతీయ చలన చిత్ర అవార్డుల ప్రదానోత్సవం దిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో అట్టహాసంగా జరిగింది. విజేతలకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పురస్కారాలతో పాటు ప్రశంసా పత్రాలు అందజేశారు. 2023కి గానూ కేంద్రం ఇటీవల ఎంపిక చేసిన ఉత్తమ చిత్రాలు, నటులు, సాంకేతిక నిపుణులు అవార్డులు అందుకున్నారు. భారత చిత్ర పరిశ్రమలో అత్యున్నత పురస్కారంగా భావించే దాదాసాహెబ్ ఫాల్కే అవార్డును 2023 ఏడాదికిగాను రాష్ట్రపతి చేతుల మీదుగా మలయాళ నటుడు మోహన్‌లాల్ అందుకున్నారు. జాతీయ ఉత్తమ నటుడి అవార్డును షారుక్ ఖాన్, విక్రాంత్ మైసీ అందుకున్నారు. జవాన్ చిత్రానికిగానూ షారూక్ అవార్డు అందుకోగా 12th ఫెయిల్ చిత్రానికిగానూ విక్రాంత్ మెస్సే పురస్కారం అందుకున్నారు. జాతీయ ఉత్తమ నటిగా రాణీ ముఖర్జీ అవార్డును అందుకున్నారు. మిస్సెస్ ఛటర్జీ వర్సెస్ నార్వే-హిందీ సినిమాలో నటనకు రాణీ ముఖర్జీకీ ఈ అవార్డు వరించింది. ఉత్తమ ఫీచర్ ఫిల్మ్ అవార్డును 12th ఫెయిల్ చిత్ర బృందం అందుకుంది. ఉత్తమ దర్శకుడిగా "ది కేరళ స్టోరీని" తెరకెక్కించిన సుదీప్తో సేన్ అవార్డు దక్కించుకున్నారు.



# ఆరోగ్యాంధ్ర

### మనందరి ఆకాంక్ష కావాలి


### రాష్ట్రంలో పీహెచ్ సీల సగటు ఎక్కువే

### ప్రభుత్వాసుపత్రుల్లో ప్రసవాలు పెంచాలి

### అసెంబ్లీలో సీఎం చంద్రబాబు నాయుడు

ప్రత్యేకప్రతినిధి, జయజయహే

ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ మనందరి ఆకాంక్ష అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. అసెంబ్లీలో మంగళవారం వైద్యా, ఆరోగ్య శాఖ పై చర్చ జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడారు. 2026 నాటికి రాష్ట్రంలో 5.37 కోట్ల మంది జనాభా ఉంటారని వెల్లడించారు. 2047 నాటికి భారత్ జనాభా 162 కోట్లు దాటుతుందని చెప్పుకొచ్చారు సీఎం చంద్రబాబు. 2047 నాటికి చైనా జనాభా 100 కోట్లే ఉంటుందని తెలిపారు. ఆరోగ్యం కాపాడుకోవడం అతి ముఖ్యమని సూచించారు. దక్షిణాదిలో జనాభా క్రమంగా తగ్గుతోందని చెప్పుకొచ్చారు. యూపీ, బిహార్ వల్లే జనాభా బ్యాలెన్స్ అవుతుందని పేర్కొన్నారు. అభివృద్ధి చెందిన దేశాల్లో జనాభా తగ్గుతోందని తెలిపారు. రాష్ట్రంలో పీహెచ్‌సీల సంఖ్య జాతీయ సగటు కంటే ఎక్కువ అని వివరించారు సీఎం చంద్రబాబు. డబ్ల్యూహెచ్‌వో ప్రకారం మెడికల్ ఆఫీసర్లు మనదగ్గరే ఎక్కువ అని చెప్పుకొచ్చారు. ప్రస్తుతం 1.15 లక్షలమంది వైద్యులు ఉన్నారని వెల్లడించారు. భారతదేశంలో సగటు జీవితకాలం 70 ఏళ్లు అని వివరించారు. భారతదేశంలో ఎం ఆర్ ఆర్ 30గా ఉందని తెలిపారు. మనదేశంలో ఇమ్యూనైజేషన్ 97 శాతమని చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో 98 శాతం ప్రసవాలు ఆస్పత్రుల్లోనే జరుగుతున్నాయని వెల్లడించారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాలు 42 శాతమేనని వివరించారు సీఎం చంద్రబాబు. ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డు 78 శాతం సాధించామని వెల్లడించారు. త్వరలో ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డులో 100 శాతం సాధిస్తామని ఉద్ఘాటించారు. గర్భిణుల్లో అనీమియా 32 శాతం ఉందని తెలిపారు. సిజేరియన్‌లో మనమే నెంబర్‌వన్.. ఇది సరికాదని చెప్పుకొచ్చారు. 90 శాతం సిజేరియన్లు ప్రైవేట్ ఆస్పత్రుల్లోనే జరుగుతున్నాయని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.





# లోకేష్ vs బొత్స

### మండలిలో తీవ్ర వాగ్వాదం

### అప్పుడు మీరేం పీకారంటూ లోకేశ్ వ్యాఖ్య

### అసభ్యజాలం వెనక్కి తీసుకోవాలని బొత్స డిమాండ్

### ఫీజు రియింబర్స్‌మెంట్‌పై చర్చలో రగడ

2

# రెడ్ అలెర్ట్!

### ఉత్తరాంధ్రకు భారీ వర్ష గండం

### 40-50 కి.మీ. వేగంతో ఈదురుగాలులు

### బంగాళాఖాతంలో అల్పపీడన ప్రభావం



ప్రత్యేకప్రతినిధి, జయజయహే :

బంగాళాఖాతంతో ఏర్పడిన అల్పపీడనంతో రాష్ట్రంలో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురుస్తాయని విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ తెలిపారు. పలు జిల్లాలకు పిడుగుపాటుతో కూడిన వానలు పడుతాయని హెచ్చరించారు. 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని చెప్పుకొచ్చారు. భారీ వర్షాల నేపథ్యంలో చెట్ల కింద ప్రజలు నిలబడరాదని సూచించారు. వానలు ..మిగతా 2లో

# స్టీల్ ప్లాంట్‌పై వైసీపీకి ట్విస్ట్

### శాసనమండలిలో అనూహ్య తీర్మానం

### ఉక్కును కాపాడామంటూ తీర్మానం పెట్టిన టీడీపీ

### గత్యంతంతరం లేక ఆమోదించిన వైసీపీ

ప్రత్యేకప్రతినిధి, జయజయహే :

అధికార, ప్రతిపక్ష సభ్యుల వాగ్బాణాలతో వాడివేడిగా సాగుతున్న శాసనమండలి సమావేశాల్లో మంగళవారం సంచలన పరిణామం చోటుచేసుకుంది. విశాఖ స్టీల్ ప్లాంట్ ను కాపాడినందుకు ప్రధాని మోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, కేంద్ర ఉక్కుశాఖ మంత్రి హెచ్.డి కుమార స్వామిని అభినందించడంతో పాటు కేంద్రానికి ధన్యవాదాలు తెలుపుతూ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఈ తీర్మానాన్ని అందరూ ఏకగ్రీవంగా ఆమోదించాలని సభ్యులను కోరారు. అయితే విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వేగంగా అడుగులు పడుతున్నాయంటూ వైసీపీ సభ్యులు సభను




తప్పుదారి పట్టించే ప్రయత్నం చేశారు. దీనిపై మంత్రి లోకేష్ స్పందిస్తూ.. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరగదని, ఈ అంశంపై

# గజల్ శ్రీనివాస్‌కు మాతృ వియోగం



4

# రెవిన్యూ లోటు 12.24 శాతం

### మిగులు జాబితాలో తెలంగాణ

### 16 రాష్ట్రాల్లో మిగులు బడ్జెట్

### 12 రాష్ట్రాల్లో రెవిన్యూ లోటు

### కాగ్ నివేదికలో వెల్లడి

ప్రత్యేకప్రతినిధి, జయజయహే

దేశంలో రెవెన్యూ మిగులు రాష్ట్రాలు, అలాగే రెవెన్యూ లోటు రాష్ట్రాలపై కంప్ట్రోలర్ అండ్ ఆడిట్ జనరల్ (కాగ్) ఆడిట్ నిర్వహించింది. కాగ్ ఆడిట్ ప్రకారం, 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి రెవెన్యూ మిగులు రాష్ట్రాల్లో తెలంగాణ ఉండగా, ..మిగతా 2లో




# వాళ్లపై ఓ కన్ను వేసాం




### ఎప్పటికప్పుడు పరిశీలిస్తున్నాం

### ఈ కామర్స్ సంస్థలపై కేంద్రం స్పష్టీకరణ

### ఈ-కామర్స్‌లో రేట్లు తగ్గలేదు

### జీఎస్టీ శ్లాబ్ తగ్గించినా తేడాలేదు

### ప్రజల నుంచి వెల్లువెత్తుతున్న ఫిర్యాదులు

ప్రత్యేకప్రతినిధి, జయజయహే

జీఎస్టీ రేట్ల కోత ప్రయోజనాలను ఈ-కామర్స్ సంస్థలు ప్రజలకు అందిస్తున్నాయో, లేదో పర్యవేక్షిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపింది. జీఎస్టీ రేట్లు తగ్గినప్పటికీ నిత్యావసర వస్తువుల ధరలను కొన్ని ఈ-కామర్స్ సంస్థలు తగ్గించలేదని ప్రజల నుంచి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. ధరల ..మిగతా 2లో

# రెవిన్యూ లోటు 12.24 శాతం

మొదటి పేజీ తరువాయి...




రెవెన్యూ లోటు రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ ఉంది. మార్చి 2023 నాటికి దేశంలోని 28 రాష్ట్రాలలో 16 రాష్ట్రాలు రెవెన్యూ మిగులులో ఉండగా, మిగిలిన 12 రాష్ట్రాలు మాత్రం రెవెన్యూ లోటులో ఉన్నాయని కాగ్ ప్రకటించింది. రెవెన్యూ మిగులు ఉన్న 16 రాష్ట్రాల్లో ఉత్తర్‌ప్రదేశ్ రూ. 37,263 కోట్లతో అగ్ర స్థానంలో నిలిచింది. గుజరాత్, ఒడిశా తదితర రాష్ట్రాలు తరువాత స్థానాల్లో ఉన్నాయి. అంటే 16 రాష్ట్రాల్లో మాత్రమే వ్యయానికి మించిన ఆదాయం సమకూరింది. యూపీ తొలి స్థానంలో ఉండగా, గుజరాత్ రూ. 19,865 కోట్లు, ఒడిశా రూ. 19,456 కోట్లు, ఝార?ండ్ రూ. 13,564 కోట్లు, కర్ణాటక రూ. 13,494 కోట్లు రెవెన్యూ మిగులుతో టాప్ 5లో నిలిచాయి. ఛత్తీస్‌గఢ్ రూ. 8,592 కోట్లుతో 6వ స్థానం, తెలంగాణ రూ. 5,944 కోట్ల రెవెన్యూ మిగులుతో 7వ స్థానంలో నిలిచింది. ఉత్తరాఖండ్ రూ. 5,310 కోట్లు, మధ్యప్రదేశ్ రూ. 4,091 కోట్లు, గోవా రూ. 2,399 కోట్లు రెవెన్యూ మిగులుతో టాప్ 10లో ఉన్నాయి.

**రెవెన్యూ లోటు రూ. 2,22,648**

ఇదే సమయంలో 12 రాష్ట్రాలలో రెవెన్యూ లోటు ఉందని కాగ్ పేర్కొంది. ఆ రెవెన్యూ లోటు మొత్తం రూ. 2,22,648 కోట్లుగా ఉంది. ఈ రాష్ట్రాల్లో ఆదాయం కంటే వ్యయం ఎక్కువగా ఉంది. 2022-23లో రాష్ట్రాల రెవెన్యూ లోటును భర్తీ చేసేందుకు 14వ ఆర్థిక సంఘం రూ. 86,201 కోట్లు విడుదల చేసింది. ఇది మొత్తం లోటులో 39 శాతంగా ఉంది. బిహార్, కేరళ, మేఘాలయ, మహారాష్ట్ర రాష్ట్రాల్లో తమ రెవెన్యూ వ్యయంపై 90 నుండి 100 శాతం వరకు రాబడి అందుకున్నాయి. 2022-23లో రెవెన్యూ లోటు గ్రాంట్లు, ఆర్థిక సంఘం రాష్ట్రాలకు ఇచ్చే మొత్తం గ్రాంట్లలో 50 శాతంగా ఉన్నాయి. రాజస్థాన్, అస్సాం, హరియాణా, హిమాచల్‌ప్రదేశ్, తమిళనాడు, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రాల్లో రెవెన్యూ ఆదాయం 80 నుండి 90 శాతం ఉండగా, ఆంధ్రప్రదేశ్, పంజాబ్ లలో రెవెన్యూ ఆదాయం 75 నుంచి 80 శాతం వరకు ఉంది.

**బెంగాల్‌లో అధిక రెవెన్యూ లోటు......**

అత్యధికంగా రెవెన్యూ లోటు పశ్చిమ బెంగాల్ (15.76 శాతం) కలిగి ఉంది, తరువాత స్థానాల్లో కేరళ 15.28 శాతం, ఆంధ్రప్రదేశ్ 12.24 శాతం, హిమాచల్‌ప్రదేశ్ 10.88 శాతం వంటి రాష్ట్రాలు ఉన్నాయి. 10 రాష్ట్రాలు ఆర్థిక సంఘం మొత్తం గ్రాంట్లలో 94 శాతం పొందాయి. ఆరోగ్య, పంచాయతీ రాజ్, పట్టణ సంస్థలు, విపత్తు ప్రతిస్పందన నిధి వంటి విభాగాలకు రెవెన్యూ లోటు గ్రాంటు నుండి మంజూరు చేసిన మొత్తం రూ. 1,72,849 కోట్లు. 50 శాతం రెవెన్యూ గ్రాంట్ ఉండగా, అధికంగా పంచాయతీ రాజ్ శాఖకు 26 శాతం, పట్టణ స్థానిక సంస్థలకు 11 శాతం, విపత్తు నిధికి 10 శాతం గ్రాంటును కేంద్ర ప్రభుత్వం అందించింది. అయితే ఇవి ఏపీ, తెలంగాణలో గత పాలకుల పనితనానికి సంబంధించిన రెవెన్యూ వివరాలు అని తెలిసిందే.



# లోకేష్ vs బొత్స

ప్రత్యేకప్రతినిధి, జయజయహే

మహిళలను గౌరవించడమే తమకు నేర్పారని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు. నిండు సభలో తన తల్లిని అవమానించినప్పుడు మీకు ఈ విషయం గుర్తుకు రాలేదా? అంటూ శాసన మండలిలో ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణను మంత్రి నారా లోకేష్ సూటిగా ప్రశ్నించారు. మంగళవారం శాసన మండలిలో అధికార, విపక్ష సభ్యుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. అంతకుముందు వరుదు కళ్యాణిని ఉద్దేశించి మంత్రి నారా లోకేష్ చేసిన వ్యాఖ్యలు సరికాదని బొత్స సత్యనారాయణ అభిప్రాయపడ్డారు. అంతేకాదు.. ఈ వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలంటూ బొత్స డిమాండ్ చేశారు. అయితే తాను ఎలాంటి అనుచిత వ్యాఖ్యలు చేయలేదంటూ మంత్రి నారా లోకేష్ క్లారిటీ ఇచ్చారు. తాను మాట్లాడినప్పుడు సభలో బొత్స సత్యనారాయణ లేరని మంత్రి లోకేష్ గుర్తు చేశార. మహిళల గురించి మీరు కూడా మాట్లాడతారా? అంటూ బొత్సపై నారా లోకేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలను తిడితే ఆనందపడే వ్యక్తులం తాము కాదంటూ వైసీపీ సభ్యులకు మంత్రి లోకేష్ చురకలంటించారు. ఆ క్రమంలో వైసీపీ సభ్యులకు నారా లోకేష్ సమాధానం ఇస్తూపై విధంగా స్పందించారు. ఒక తల్లి పడే ఆవేదన, బాధ తనకు తెలుసునని చెప్పారు. తల్లిని అవమానిస్తే ఆ బాధ ఎలా ఉంటుందో తనకు తెలుసునన్నారు. తన తల్లిని అవమానించిన వారు ఈ రోజు మహిళల గౌరవం గురించి మాట్లాడుతున్నారంటూ లోకేష్ వ్యంగ్యంగా అన్నారు. ఇప్పటికీ వైసీపీ నేతలు మహిళలను దారుణంగా అవమానిస్తున్నారంటూ మండిపడ్డారు. మహిళల గురించి మాట్లాడే హక్కు వైసీపీ నేతలకు లేదన్నారు. తమ మహిళలపై కేసులు పెట్టారని.. అప్పుడు మీరేం చేశారంటూ వైసీపీ నేతలను మంత్రి నారా లోకేష్ సూటిగా ప్రశ్నించారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ జరుగదంటూ మంత్రి లోకేష్ పునరుద్ఘాటించారు. ప్రైవేటీకరణ జరగదని సభలోనే స్పష్టంగా చెప్పామని వైసీపీ సభ్యులకు ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ప్రభుత్వం తరపున స్పష్టంగా చెప్పినా మీకు అర్థం కావట్లేదా? అంటూ వైసీపీ నేతలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

# రెడ్ అలెర్ట్!

మొదటి పేజీ తరువాయి...

పడే సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ పేర్కొన్నారు.



**రెడ్ అలర్ట్**

విజయనగరం, మన్యం, అల్లూరి, విశాఖపట్నం జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన మోస్తారు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని తెలిపారు.

**ఆరెంజ్ అలర్ట్**

శ్రీకాకుళం, కోనసీమ, కృష్ణా, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు జిల్లాల్లో పలుచోట్ల పిడుగులతో కూడిన మోస్తారు వర్షాలు కురుస్తాయని వెల్లడించారు.

**ఎల్లో అలర్ట్**

తిరుపతి, కర్నూలు, నంద్యాల జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి వానలు కురుస్తాయని పేర్కొన్నారు విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్.

# వాళ్లపై ఓ కన్ను వేసాం

మొదటి పేజీ తరువాయి...

మార్పు జరిగిందో, లేదో క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ జరుగుతుందని కేంద్రం వెల్లడించింది. సెప్టెంబర్ 30లోగా క్షేత్రస్థాయి నుంచి నివేదిక అందుతుందని వివరించింది. కాబట్టి ఆ ఫిర్యాదులపై వెంటనే స్పందించలేమని తెలిపింది. జీఎస్టీ సంస్కరణలు సోమవారం నుంచి అమల్లోకి వచ్చాయి. గతంలో ఉన్న నాలుగు స్లాబుల జీఎస్టీని రెండు స్లాబులు 5, 18 శాతంగా మార్చి అమల్లోకి తెచ్చారు. ఫలితంగా కిరాణా సరకులపై కుటుంబ ఖర్చులు 13శాతం తగ్గనుండగా, ఒక చిన్న కారు కొనుగోలు చేస్తే 70 వేల వరకు ఆదా కానుంది. ప్రభుత్వ అంచనాల ప్రకారం స్టేషనరీ, దుస్తులు, పాదరక్షలు, ఔషధాలపై ఖర్చులు 7 నుంచి 12శాతం తగ్గనున్నాయి. వ్యక్తిగత ఆరోగ్య, జీవిత బీమా పాలసీలపై ఉన్న 18శాతం పన్ను తొలగించడంతో ఆ మేరకు ఆదా కానుంది. సెప్టెంబరు 9న సెంట్రల్ జీఎస్టీ ఫీల్డ్ అధికారులకు లేఖ




రాసిన కేంద్ర ఆర్థికశాఖ అత్యంత సాధారణంగా ఉపయోగించే 54 వస్తువుల ధరలపై నెలవారీ నివేదికను సమర్పించాలని ఆదేశించింది. ఈ 54 వస్తువులపై బ్రాండ్ల వారీగా ఎమ్మార్పీ ధరలను సెప్టెంబరు 30 కల్లా కేంద్ర పరోక్ష పన్నులు, కస్టమ్స్- 'సీ.బీ.ఐ.సీ'కి ఫీల్డ్ అధికారులు సమర్పించనున్నారు.

**రేట్లు తగ్గించలేదని ఫిర్యాదులు**

సెప్టెంబర్ 22 నుంచి జీఎస్టీ 2.0 సంస్కరణలు అమలులోకి వచ్చాయి. ఒకప్పుడు ఉన్న 5, 12, 18, 28 శాతం శ్లాబుల స్థానంలో ఇప్పుడు 5 శాతం, 18 శాతం అనే రెండు శ్లాబులను మాత్రమే ఉంచారు. కేవలం కొన్నింటిని మాత్రమే 40 శాతం పన్ను బ్రాకెట్‌లో ఉంచారు. దీని వల్ల రోజువారీ వినియోగ వస్తువుల్లో దాదాపు 99 శాతం వస్తువుల ధరలు తగ్గే అవకాశం ఉంది. అయితే ఇప్పటికీ కొన్ని ఈ-కామర్స్ సంస్థలు జీఎస్టీ 2.0కు అనుగుణంగా ధరలు తగ్గించలేదని ఫిర్యాదులు వచ్చాయి. దీనిపై స్పందించిన కేంద్రం, ప్రస్తుతం యాంటీ-ప్రోఫెటీరింగ్ మెకానిజంను ప్రారంభించలేదని స్పష్టం చేసింది. కానీ మార్కెట్ ధోరణులను చాలా నిశితంగా తాము పరిశీలిస్తున్నామని స్పష్టం చేసింది. మరోవైపు జీఎస్టీ 2.0 అమలులోకి వచ్చాక, చాలా సంస్థలు తమ ఉత్పత్తుల ధరలను గణనీయంగా తగ్గిస్తున్నట్లు స్వచ్ఛందంగా ప్రకటించాయి. దీని వల్ల వినియోగదారులకు ఆర్థికంగా మేలు చేకూరనుందని తెలిపాయి.

ఇంతకు ముందు, సెప్టెంబర్ 9న కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ-జీఎస్టీ క్షేత్రస్థాయి అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేసింది. దైనందిన జీవితంలో సాధారణంగా ఉపయోగించే 54 ఉత్పత్తుల ధర మార్పులను ట్రాక్ చేస్తూ, నెలవారీ నివేదికలను సమర్పించాలని స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో, బ్రాండ్‌ల వారీగా ఆ వస్తువుల గరిష్ఠ రిటైల్ ధర (ఎంఆర్‌పీ) ఎంత మేర తగ్గిందో తెలుపుతూ ఓ తులనాత్మక నివేదికను సెప్టెంబర్ 30 నాటికి సీబీఐసీ అధికారులు అందజేయనున్నారు. సీబీఐసీ పర్యవేక్షించే వస్తువుల జాబితాలో ప్రధానంగా వెన్న, షాంపూ, టూత్‌పేస్టు, టొమాటో కెచప్, జామ్, ఐస్‌క్రీం, ఎయిర్ కండిషనర్లు, టీవీలు, డయాగ్నోస్టిక్ కిట్‌లు, గ్లూకోమీటర్లు, బ్యాండేజీలు, థర్మామీటర్లు, ఎరేజర్లు, క్రెయాన్లు, సిమెంట్ లాంటి నిత్యవసరాలు, గృహోపకారణాలు ఉన్నాయి.

# ఇక వీరికి తల్లికి వందనం

- అంగన్వాడీలకు, ఆశావర్కర్లకు వర్తింపు
- పరిశీలన చేస్తున్నాం
- కేబినెట్ లో నిర్ణయం తీసుకుంటాం
- మండలిలో మంత్రి నారా లోకేష్ వెల్లడి

ప్రత్యేకప్రతినిధి, జయజయహే



రాష్ట్రంలో తల్లికి వందనం పథకం కింద 66,57,508 మంది విద్యార్థులకు సాయం అందించినట్లు విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. రాష్ట్రంలో తల్లికి వందనం పథకం కింద లబ్ధిపొందిన విద్యార్థుల వివరాలపై శాసనమండలిలో యల్లారెడ్డిగారి శివరామిరెడ్డి, రాజగొల్ల రమేష్ యాదవ్, బొమ్మి ఇజ్రాయేల్ అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానం ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పన, పరిశుభ్రత, పాఠశాల నిర్వహణ, విద్య, పర్యావరణ వ్యవస్థను బలోపేతం చేసేందుకు కు విద్యార్థుల నుంచి తగ్గించిన రూ. 2 వేలను వినియోగిస్తున్నామన్నారు. వైసీపీ సభ్యులు అమ్మఒడి అని మాట్లాడుతున్నారు. అది అమ్మఒడి కాదు.. తల్లికి వందనం. ఎంతమంది విద్యార్థులు తల్లికి వందనం కింద లబ్ధిపొందారో ముందు వైసీపీ సభ్యులు స్పష్టత తెచ్చుకోవాలి. ఒక్కో సభ్యుడు ఒక్కో సంఖ్య చెబుతున్నారు. ఒకటో తరగతి విద్యార్థులకు అపార్ ఐడీ మంజూరు చేసిన తర్వాత తల్లికి వందనం అందజేస్తామని చెప్పాం. ఇంటర్ మొదటి ఏడాదిలో చేరిన తర్వాత పరిశీలించి నిధులు విడుదల చేస్తామని చెప్పాం. ఏమైనా తప్పులు ఉంటే సరిదిద్దుకునేందుకు సిద్ధంగా ఉన్నాం. సమస్యలు ఏమైనా ఉంటే వాట్సాప్ ద్వారా సంప్రదించాలని చెప్పామన్నారు.

తల్లికి వందనం నిబంధనలు విషయానికి వస్తే.. గతంలో వైసీపీ పెట్టిన నిబంధనలనే తాము అమలుచేశామన్నారు. 300 యూనిట్లు, ఆప్కాస్ ఉద్యోగుల నిబంధన, భూమి నిబంధనలు పెట్టింది వైసీపీ. అర్హులందరికీ తల్లికి వందనం అందజేశాం. ఎస్సీ విద్యార్థులకు కేంద్రం కూడా నగదు అందజేస్తోంది. రెండింటిని జోడించి నగదు జమచేస్తాం. ఇందుకు కొంతసమయం పడుతుంది. వైసీపీ హయాంలో ఏడాదికి రూ. 13వేలు ఇచ్చారు. అది కూడా చివరి ఏడాదిలో రూ. 500 తగ్గించారు. వైసీపీ హయాంలో ఇచ్చింది నాలుగేళ్లు మాత్రమే. అర్హులందరికీ తల్లికి వందనం కింద ప్రతి ఏడాది సాయం అందిస్తాం. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత డిజిటల్ రేషన్ కార్డులు కూడా మంజూరు చేశాం. ఎవరైనా అర్హులు ఉంటే తల్లికి వందనం తప్పకుండా వర్తింపజేస్తాం. ఆశావర్కర్లు, అంగన్వాడీలకు కూడా తల్లికి వందనం పథకం వర్తింపు విషయాన్ని పరిశీలిస్తున్నాం. కేబినెట్ లో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటాం. పారిశుద్ధ్య కార్మికులకు ఇప్పటికే మినహాయింపు ఇచ్చామని మంత్రి లోకేష్ తెలిపారు.

# స్టీల్ ప్లాంట్‌పై వైసీపీకి ట్విస్ట్

మొదటి పేజీ తరువాయి...

వందసార్లు చెప్పామని, అయినా వైసీపీ సభ్యులకు క్లారిటీ లేదని నిలదీశారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆగిందని వారే చెప్పి.. మళ్లీ సభను వారే తప్పుదారి పట్టిస్తున్నారని మండిపడ్డారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రొడక్షన్ కెపాసిటీని దాదాపు 80శాతానికి తీసుకువచ్చాం. ఐదేళ్లలో వైసీపీ చేసిందేమీ లేదు. వైసీపీ హయాంలో ఉత్పత్తి సామర్థ్యం 48శాతానికి పడిపోయింది. 25వేల కోట్ల అప్పులు తేలాయి. మీరా మాట్లాడేది? సొంత కేసుల గురించి మేం ఢిల్లీ వెళ్లలేదు. కేంద్రాన్ని భయపెట్టాలని, మద్దతు ఉపసంహరించాలని అడుగుతున్నారు. దేశ ప్రయోజనాల కోసం మేం ఎన్డీయేకు బేషరతుగా మద్దతు ఇస్తున్నాం. కేంద్రంతో గొడవ పెట్టుకోం, మేం చర్చిస్తాం, మాట్లాడతాం. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరగదని ఈ సందర్భంగా మంత్రి స్పష్టం చేశారు. తాను ప్రవేశపెట్టిన తీర్మానానికి వైసీపీ సభ్యులు ఆమోదం తెలుపుతున్నారా, లేదా వ్యతిరేకిస్తున్నారా అని మంత్రి సూటిగా ప్రశ్నించారు.

**మద్దతు తెలిపిన వైసీపీ**

మంత్రి నారా లోకేష్ ప్రవేశపెట్టిన తీర్మానానికి వైసీపీ మద్దతు తెలిపింది. మండలి ప్రతిపక్ష నేత బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ.. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను అడ్డుకునేందుకు ఎవరు ఏ ప్రయత్నం చేసినా వైసీపీ సహకరిస్తుంది. సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందని అన్నారు. మండలిలో వైసీపీ పక్షనేత



బొత్స సత్యనారాయణ ప్రవేశపెట్టిన తీర్మానం అసందర్భంగా ఉందని, ఇప్పటికే మంత్రి తాము ఏం చేస్తున్నామో స్పష్టంగా చెప్పారని అధికారపక్ష సభ్యులు అభిప్రాయపడ్డారు. మంత్రి లోకేష్ కలుగజేసుకుని.. అసలు విశాఖ స్టీల్ ప్లాంట్ లో పెట్టుబడుల ఉపసంహరణ ప్రతిపాదనే లేదు, ఇక ఉపసంహరణ ఎక్కడ? స్టీల్ ప్లాంట్ ను ఇప్పటికే రివైవ్ చేశాం. వైసీపీ తీసుకువచ్చిన తీర్మానం అసందర్భంగా ఉంది. ఆరు నెలల ముందు అయితే తీర్మానం రిలవెంట్ గా ఉండేది. ఆరు నెలల ముందు డ్రాఫ్ట్ చేసిన కాపీని ఇప్పుడు తీసుకువచ్చారు. ఇది ఇప్పటికే మేం చేసేశామన్నారు. దీనిపై బొత్స స్పందిస్తూ.. తమ తీర్మానాన్ని కూడా ఆమోదించాలని, లేదంటే డివిజన్ కోరాలన్నారు. దీనిపై మంత్రి పయ్యావుల కేశవ్ స్పందిస్తూ.. విశాఖ స్టీల్ ప్లాంట్ పై మంత్రి తాము ఏం చేస్తున్నామో ఇప్పటికే స్పష్టంగా చెప్పారని, వైసీపీ తీర్మానాన్ని ఉపసంహరించుకుంటారా లేదా అనేది వారి విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు.

**నిరూపిస్తే మంత్రి పదవికి రాజీనామా చేస్తా**

పరిశ్రమలకు విలువైన భూములు ధారాదత్తం చేస్తున్నారంటూ మండలిలో వైసీపీ పక్ష నేత బొత్స సత్యనారాయణ చేసిన దుష్ప్రచారాన్ని మంత్రి లోకేషే సమర్థంగా తిప్పికొట్టారు. విశాఖలో ఉర్సా కంపెనీకి రూపాయికే ఎకరం భూమి కట్టబెట్టారని నిరూపిస్తే మంత్రి పదవికి రాజీనామా చేస్తానని సవాల్ విసిరారు. టీసీఎస్, కాగ్నిజెంట్ పరిశ్రమల ఏర్పాటుద్వారా ఒక్కో కంపెనీ 25వేల ఉద్యోగాలు కల్పిస్తుంది. రూ. 15వేల కోట్ల ఎకనామిక్ యాక్టివిటీని క్రియేట్ అవుతుంది. ఈ రెండు కంపెనీలకు మాత్రమే రూపాయికు భూములు ఇచ్చాం. ఇక ఏ కంపెనీకి ఇవ్వలేదు. ఈ రెండు కంపెనీలకు భూములు ఇవ్వొచ్చా, ఇవ్వకూడదా బొత్స సత్యనారాయణ క్లారిటీ ఇవ్వాలన్నారు. తాము అధికారంలోకి వస్తే కూటమి ప్రభుత్వం పరిశ్రమలకు కేటాయించిన భూములను రద్దు చేస్తామంటూ వైసీపీ బెదిరిస్తోందని, ఈ విషయాన్ని టీసీఎస్ అడుగుతోందని మంత్రి లోకేష్ ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై బొత్స క్లారిటీ ఇవ్వాలన్నారు.

# ప్రభుత్వ వైద్యుల సమ్మెకు సన్నద్ధం





**-జిల్లా కలెక్టర్,జిల్లా వైద్యాధికారులకు వినతి.**

**-గురువారం సమ్మె కార్యాచరణ,ప్రకటన.**

**-వైద్యుల దీర్ఘకాలంగా ఉన్న సమస్యలు పట్టించుకోని ప్రభుత్వాలు.**

**-మా నిరసన ప్రజలపై కాదు ప్రభుత్వ నిర్లక్ష్యం పై!**

**అల్లూరి జిల్లా/అనకాపల్లి జిల్లా, జయజయహే:**

ఆంధ్రప్రదేశ్ ప్రైమరీ హెల్త్ సెంటర్ డాక్టర్స్ అసోసియేషన్ ఆదేశాల మేరకు ఆయా జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్స్ ఆయా జిల్లాల జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య,ఆరోగ్యశాఖా ధికారికి సమ్మె,డిమాండ్స్ తో కూడిన వినతి పత్రం అందజేసినట్టు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్బంగా వారు మీడియాతో మాట్లాడుతూ... ఇన్-సర్వీస్ పీజీ కోటాను పునరుద్ధరించాలని,టైమ్-బౌండ్ ప్రమోషన్లు అమలు చేయాలని డిమాండ్ చేసారు,అలాగే గిరిజన ప్రాంతాల్లో పనిచేసే వారికి బేసిక్ పే 50% ట్రైబల్ అలవెన్స్ మంజూరుతో పాటు నోషనల్ ఇన్‌క్రిమెంట్స్, చంద్రన్న సంచార చికిత్స ప్రోగ్రామ్ కింద వైద్యులకు 5వేలు అలవెన్స్ ఇవ్వాలన్నారు,నేటివిటీ,అర్బన్ ఎలిజిబిలిటీ సమస్యల పరిష్కారం చేయాలనీ, అదనంగా, తక్షణమే పరిష్కరించాల్సిన పీహెచ్సి వైద్యులకు ఖచ్చితమైన పని గంటలు, స్థిరమైన వారాంతపు సెలవు ఇవ్వాలన్నారు, వైద్యుల జాబ్ చార్ట్,విషపూరితమైన (టాక్సిక్ ) పని వాతావరణాలు తగ్గించేలా చర్యలు తీసుకోవాలని కోరారు,అనధికారిక వ్యక్తులు (నాన్ మెడికల్,శాఖకు సంబంధం లేనివారు) పీహెచ్సి లను విచ్చలవిడిగా ఇన్స్పెక్ట్ చేయకుండా స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వాలన్నారు. అలాగే తగినంత స్టాఫ్ నర్సులు లేకపోయినా పీహెచ్సిలను నడిపిస్తున్న కఠిన పరిస్థితులను ప్రభుత్వం గమనించాలని కోరారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న డిమాండ్లు ఎన్నిసార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినా ఇంతవరకు పరిష్కారం కాలేదని వారు ఆవేదనను వ్యక్తం చేసారు. దీంతో నిరసనకు దిగక తప్పని పరిస్థితి ఏర్పడింది అని వారు తెలిపారు. ప్రజలందరూ మా నిరసన ప్రజలపై కాదని ప్రభుత్వ నిర్లక్ష్యం పై మాత్రమే అని గమనించాలని విజ్ఞప్తి చేసారు,కరోనా వంటి అత్యవసర పరిస్థితుల్లో కూడా ప్రజాసేవలో మేము వెనుకడుగు వేయలేదని తెలిపారు,అయినప్పటికీ, మా న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం మరుగునపరుస్తూనే ఉందని ఆరోపించారు, అందువల్ల,ఇక మాకు మిగిలింది సమ్మె ద్వారానే మా గళం వినిపించడం కోసం తక్షణమే చర్యలు తీసుకుని సమస్యలను పరిష్కరించకపోతే, ఈ గురువారం సమ్మె కార్యాచరణ ప్రకటించి నిరవధిక సమ్మె కు దిగుతామని తెలిపారు. వైద్య సేవల్లో అంతరాయం కలగడంపై పూర్తి బాధ్యత ప్రభుత్వానిదే అవుతుందని వారు తెలిపారు.

# చిన్నపిల్లల మారాం చేస్తున్న జగన్ రెడ్డి, అసెంబ్లీకి రానంటే రాను

**మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగిని జగదీష్**

**అనకాపల్లి, జయ జయహే**



ఆరు నూరైనా నూరు ఆరు అయినా అసెంబ్లీకి రానని మొండికేస్తున్న జగన్ రెడ్డిని చూస్తూ ఉంటే తక్కువ మార్కులు వచ్చాయని స్కూల్లో అందరూ ఏడిపిస్తున్నారని నేను బడికి పోను అంటూ మారని చేసే చిన్నపిల్లాడిలా గుర్తొస్తుందని మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీష్ పేర్కొన్నారు ప్రజలు నవ్వుకుంటున్నారని జగన్ రెడ్డి తీరును ఆయన ఎండగట్టారు ప్రతిపక్ష నేత హోదా ఇవ్వలేదు కాబట్టి అసెంబ్లీకి పోవడం లేదని ప్రజా సమస్యలు మీడియా ముందు మాట్లాడుతున్నానని జగన్ రెడ్డి అఖిలభారత ఆషాడభూతుల సంఘం అధ్యక్షుడు అయ్యే అర్హత తనకు మాత్రమే ఉందని మళ్లీ మళ్లీ నిరూపించుకున్నారని నాకు జగదీష్ ఎద్దేవా చేశారు అబద్దాలు ఆడటం లో దేశంలో నేతల కంటే ఆరు ఆకులు ఎక్కువ చదివిన జగన్ రెడ్డి నోటి వెంట ఏనాడు నిజాలు మాట్లాడలేదని ఎన్నోసార్లు బటన్ నొక్కిన ప్రజలకు డబ్బులు వచ్చాయని అబద్ధం పలికిన అతనికి 11 సీట్లే ఎందుకిచ్చారు అని ఒక్కసారి కూడా సమీక్షి చేసుకోలేదని అధికారం ఉందని దురంకారంతో అరాచకత్వం ప్రజలను సాధిస్తూ వేధిస్తూ ఏడుస్తూ చేసిన విషయాలను ప్రజలు ఇంకా భరించలేము అనుకుని ఆయనకు ప్రతిపక్ష హోదా కూడా పనికిరాని ప్రజలు పట్టం కట్టారు. ప్రజలు సరైన తీర్పునే ఇచ్చారు. ప్రజల ఇవ్వని హోదాను ప్రభుత్వం ఇవ్వాలని ముంకుపట్టు పట్టడం ఒక తప్పైతే స్పీకరు సభకు రండి మాట్లాడేందుకు సమయం ఇస్తామని మీ నియోజకవర్గ సమస్యలు మాట్లాడేందుకు అవకాశం ఉంటుందని చెప్పినప్పటికీ జగన్ రెడ్డి వితండవాదం చేస్తున్నారని నాగ జగదీష్ మండిపడ్డారు జగన్ రెడ్డి ఐదు సంవత్సరాలు సభ సాంప్రదాయాలను సర్వనాశనం చేసి తన దురంకారాన్ని ప్రదర్శించిన జగన్ రెడ్డిని ప్రజలు విసిరికొట్టిన ఎప్పటికీ అతనిలో పరివర్తన రాలేదని నిత్యం తిరుమల తిరుపతి దేవస్థానం పై అసత్య ప్రచారం చేసి కలియుగ ఆరాధ్య దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారిచే జగన్ రెడ్డి అవినీతి అక్రమాలను ప్రతిరోజు వెలుగులోకి వస్తున్నాయని వాటినుండి తప్పించు పోవడానికి లేనిపోని సమస్యలను సోషల్ మీడియాలో ప్రజలకు గందరగోళం సృష్టించి ఏదో చేయాలని తాపత్రయపడుతున్నాడని అధికారులకు వస్తే అభివృద్ధి చేస్తామని పాలన ఇక్కడ నుండే చేస్తానని ప్రజలను నమ్మించే ప్రయత్నం సజ్జల మాటల ద్వారా తెలియపరుస్తూ దెయ్యాలు వేదాలు వల్లించిన చందంగా ఉందని ఇప్పటికైనా ప్రజలు వారి మాటలు తిప్పి కొట్టాలని నాగ జగదీష్ పేర్కొన్నారు.

# హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణం వెంటనే రద్దు చేయాలి

**-సిపిఎం సర్పంచ్ పాంగి సునీత డిమాండ్**

**దుంబ్రిగూడ, జయజయహే**



గిరిజన ప్రాంతంలో హైడ్రోపవర్ ప్రాజెక్టు నిర్మాణం కోసం ఇచ్చిన జిఓ నెంబర్ 51వెంటనే రద్దు చేయాలి. దుంబ్రిగూడ మండలం గసభ పంచాయితీ సిపిఎం సర్పంచ్ పాంగి సునీత డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం నవయుగ,అదానీ బడా కార్పొరేట్ కంపెనీలకు అల్లూరి సీతారామరాజు జిల్లాలో 30కేంద్రాలలో హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణం కోసం ఒప్పందాలు చేసుకోవడం దుర్మార్గం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన 51జిఓ వెంటనే రద్దు చేయాలనీ డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం గిరిజన చట్టాలు, హక్కులను కాల రాస్తుందనీ దుయ్యబట్టారు. గత వైసీపీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తుందనీ చెప్పారు. వైసీపీ ప్రభుత్వానికి, రాష్ట్ర కూటమి ప్రభుత్వానికి ఏమాత్రం తేడా లేదని విమర్శించారు. గిరిజన ప్రాంతంలో ఉన్న భూములు, వనరులు, సంపదను దోచుకొని పోతుంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు. పీసా చట్టం, గ్రామ సభల అధికారాలను తుంగలో త్రొక్కి ఏకపక్షంగా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహారిస్తుందనీ మండిపడ్డారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన అనుమతులు వెంటనే రద్దు చేయకపోతే తీవ్రంగా ప్రతిఘటిస్తామనీ చెప్పారు. ఈ కార్యక్రమంలో గసబ గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ పాంగి సురేష్ కుమార్, వార్డ్ మెంబర్ పాంగి సత్యనారాయణ, పాంగి రాజ్ కుమార్, పాంగి గోపాల్, వంతల రాములమ్మ. గెమ్మిలి మోహన్ దాస్. తదితరులు పాల్గొన్నారు.

# గాయత్రీ దేవి అవతారంలో పోలమాంబ దర్శనం

**పోలమాంబకు పసుపు కొమ్ములతో అలంకరణ**

**సాయంత్రం గణపతి హెూమం , తోమాల సేవ**


**మక్కువ , జయజయహే**







ఉత్తరాంధ్రల ఇలవేల్పు , గిరిజనుల ఆరాధ్య దైవం పార్వతీపురం మన్యం జిల్లా, మక్కువ మండలం, శంబర గ్రామంలో వేంచేసిన శ్రీ పోలమాంబ అమ్మవారి ఆలయంలో నిర్వహిస్తున్న శరన్నవరాత్రి వేడుకలు ఘనంగా రెండవ రోజైనా విదియ మంగళవారం శ్రీ పోలమాంబ అమ్మవారు గాయత్రీ దేవి అవతారంలో భక్తులకు దర్శనమిచ్చారు. మంగళవారం ఉదయం తొమ్మిది గంటలకు శ్రీ పోలమాంబ అమ్మవారిని పసుపు కుంభలతో అలంకరించారు. అత్యంత వైభవంగా శాస్త్రోక్తంగా దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు పోలమాంబ అమ్మవారి చదరు గుడిలో జరుగుతున్నాయి. సాయంత్రం ఐదు గంటల నుండి గణపతి హెూమం (గరికితో) , తోమాల సేవ శ్రీ పోలమాంబ అమ్మవారికి నిర్వహించారు. ప్రముఖ ఋత్విక్యులు బ్రహ్మశ్రీ కె శ్రీనివాస్ శర్మ విజయనగరం వారిచే పూజా కార్యక్రమాలు అంగరంగ వైభవంగా రంగా నిర్వహిస్తున్నారు. తదుపరి గణపతి పూజ, పరివార దేవతల అందరకు హెూమం, శ్రీ గాయత్రీ హెూమం, మండప పునః పూజ, గరిక హెూమం శ్రీ గణపతికి విశేష హెూమ కార్యక్రమంలు అత్యంత వైభవోపేతంగా శాస్త్రోక్తంగా నిర్వహించారు. తదుపరి విశేష హెూమములు అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేయడమైనది. సాయంత్రం విశేష హెూమములు ఘనంగా నిర్వహించారు. ఈ విశేష కార్యక్రమంలలో అనేక మంది భక్తులు పాల్గొన్నారు. ఆలయ కార్య నిర్వాహ అధికారి బి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో పాల్గొనే భక్తులకు ఏ విధమైన ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది మార్కొండ మురళీ నాయుడు తదితరులు పాల్గొన్నారు.




# క్యాచ్ హిమ్..!

**- మోస్ట్ వాంటెడ్ క్రిమినల్ బత్తుల ప్రభాకర్**

**- ఎలాగైనా సరే పట్టుకోవాల్సిందే**

**- రిమాండ్ కు తరలిస్తుండగా తప్పించుకోవడంపై ఆగ్రహం**

**- విజయవాడ కమిషనర్ రాజశేఖర్ బాబు సీరియస్**

**- ఇద్దరు హెడ్ కానిస్టేబుళ్ల సస్పెన్షన్**

**ప్రత్యేకప్రతినిధి, జయజయహే**

పోలీస్ కస్టడీ నుంచి మోస్ట్‌వాంటెడ్ క్రిమినల్ బత్తుల ప్రభాకర్ తప్పించుకున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పోలీసులకు నగర పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజశేఖర బాబు కీలక ఆదేశాలు జారీ చేశారు. ముద్దాయి ఆచూకీ కోసం మూడు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎస్కార్ట్ విధులు నిర్వహించడంలో నిర్లక్ష్యం వహించారని మండిపడ్డారు. రిమాండ్ ముద్దాయి తప్పించుకోవడానికి కారణం అయిన ఇద్దరు హెడ్ కానిస్టేబుళ్లను సస్పెండ్ చేసినట్లు పేర్కొన్నారు. బత్తుల ప్రభాకర్‌ను పట్టుకోవడానికి ఏ.ఆర్.ఏ.డి.సి.పి. కుంబా కోటేశ్వర రావు నేతృత్వంలో బృందాలను ఏర్పాటు చేసినట్లు కమిషనర్ రాజశేఖర బాబు తెలిపారు. ముద్దాయి కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక బృందాలు చుట్టుపక్కల జిల్లాలు అయిన కృష్ణా, తూర్పు గోదావరి, ఏలూరు, పశ్చిమ గోదావరి పోలీసులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఎట్టి పరిస్థితులలో ముద్దాయిని పట్టుకోవాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు. విజయవాడ కోర్టు నుంచి రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలిస్తుండగా దుద్దుకూరు దగ్గర బత్తుల ప్రభాకర్ పరారయ్యాడు. దుద్దుకూరు దాబా దగ్గర భోజనం కోసం ఆగిన సమయంలో పోలీసుల కళ్లు కప్పి ప్రభాకర్ తప్పించుకున్నాడు.



# కామాక్షి దేవి ఆలయంలో ఘనంగా జరుగుతున్న దేవీ నవరాత్రులు

**అనకాపల్లి, జయ జయహే**

గవరపాలెం నిదానదొడ్డి లో వేంచేసి ఉన్న శ్రీ కామాక్షి దేవి దసరా నవరాత్రుల మహెూత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్న రు. అమ్మవారి ఉత్సవ విగ్రహానికి ప్రత్యేక పూజలు దాడి రత్నాకర్ చేయడం జరిగింది అమ్మవారు ఉత్సవ విగ్రహం ఊరేగింపు పట్టణంలో పలు వీధుల గుండా కోలాటాలు సన్నాయి మేళం తో భక్తి గీతాలతో భక్తులను ఆహ్లాదపరుస్తూ పట్టణమంతా అమ్మవారి రథం కలయ తిరిగింది వేల్పుల వీధి విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో అన్న సమారాధన నిర్వహించారు ఈ కార్యక్రమంలో పట్టణ సంఘ అధ్యక్షుడు పొన్నాడ వెంకట సత్యనారాయణ ఆచారి పెదబాబు ప్రధాన కార్యదర్శి ఎండపల్లి మోహన్ బ్రహ్మాజీ ,కిల్లాడ శ్రీనివాసు పట్టణ స్వర్ణకారుల సంఘం అధ్యక్షుడు వెదురుపాటి సుందరయ్య కార్పెంట్ సంగం అధ్యక్షుడు కోరుకొండ వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

# 27న నవయుగ హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణానికి వ్యతిరేకంగా ప్రజలందరూ పాల్గొనాలి

**అరకు ఎమ్మెల్యే: మత్స్యలింగం**

**అరకులోయ:, జయజయహే**



నవయుగ హైడ్రోపార్ ప్రాజెక్ట్ నిర్మాణానికి వ్యతిరేకంగా వైయస్సార్సీపి ఆధ్వర్యంలో అరకు వేలి మండల సరిహద్దు పరిసర ప్రాంతం లో. హుకుంపేట మండలం బూర్జ పంచాయితీ మజ్జివలస గ్రామంలో. ఈనెల 27న భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు. అరకు నియోజకవర్గ ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం తెలిపారు. హైడ్రోపవర్ ప్రాజెక్టు నిర్మాణం కోసం ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 51 వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నిర్వహించనున్న ర్యాలీలో హైడ్రో పవర్ ప్రాజెక్ట్ ప్రభావిత ప్రాంతాల ప్రజలతోపాటు అరకు నియోజకవర్గ పరిధిలోని ప్రజలందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు.



# విజయవాడ ఇంద్రకీలాద్రిపై శరన్నవరాత్రులు

### గాయత్రీదేవిగా దర్శనమిచ్చిన కనకదుర్గమ్మ

### భారీగా తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్న భక్తులు

శరన్నవరాత్రి మహోత్సవాల్లో రెండో రోజున విజయవాడలో ఇంద్రకీలాద్రిపై వెలసిన కనకదుర్గమ్మ వారు గాయత్రీ దేవిగా దర్శనమిచ్చారు. సమస్త దేవతా మంత్రాలకు గాయత్రీ మంత్రంలో అనుబంధం ఉంది. అందుకే ఆయా దేవతల మూల మంత్రాలతో గాయత్రిని చేర్చి 'రుద్రగాయత్రి', 'లక్ష్మీగాయత్రి', 'విష్ణుగాయత్రి' అని గాయత్రీ మంత్రంతో సంప్రోక్షణ చేసిన తర్వాతే ఆయా దేవతలకు నివేదన చేస్తారు. సకల మంత్రాలకి మూలమైన శక్తిగా, వేదమాతగా ప్రసిద్ధి పొందిన గాయత్రీదేవి ముక్తా, విద్రుమ, హేమ, నీల, ధవళ వర్ణాలతో ప్రకాశిస్తూ, పంచముఖాలతో దర్శనమిచ్చే సంధ్యావందన అధిష్టానదేవత. ఆ తల్లి అధిష్టాన దేవత సూర్యభగవానుడు. కాబట్టి గాయత్రీ అమ్మవారిని దర్శించుకోవడం వల్ల సూర్యుడు అనుగ్రహంతో ఆరోగ్యం లభిస్తుందని నమ్మిక. ప్రాతఃకాలంలో గాయత్రి గాను, మధ్యాహ్న కాలంలో సావిత్రి గాను, సాయంసంధ్యలో సరస్వతి గాను ఆమె భక్తుల పూజలు అందుకుంటుంది. గాయత్రీ ఉపాసనతో బుద్ధి తేజోవంతం అవుతుందనీ, గాయత్రీ మంత్ర జపం చతుర్వేద పారాయణ ఫలితాన్ని ఇస్తుందనీ పురాణాలు చెబుతున్నాయి. వరదాభయహస్తాలతో సకల వేద స్వరూపమైన గాయత్రీదేవిని ఆదిశంకరులు అనంతశక్తి స్వరూపంగా అర్చించారు. గాయత్రీ మంత్రాన్ని జపిస్తూ దుర్గమ్మను ధ్యానిస్తే సకల మంత్ర సిద్ధి, బ్రహ్మజ్ఞానం కలుగుతాయని, పూజించిన వారికి సద్బుద్ధులు కలుగుతాయని,. పాపాలు నశిస్తాయని, అజ్ఞానం తొలగిపోతుందని పురాణాలు చెబుతున్నాయి. ఈ క్రమంలో మంగళవారం రోజున ఇంద్రకీలాద్రిపై కొలువైన కనక దుర్గమ్మ శ్రీ గాయత్రీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనం ఇస్తోంది.

దేవీ నవరాత్రులలో రెండవ రోజు ఆశ్వయుజ శుక్ల తదియ నాడు కదంబవనవాసిని అయిన ఆ పరమేశ్వరి శ్రీ గాయత్రీ దేవి అలంకారంలో భక్తులతో పూజలను అందుకుంటుంది. విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువైన అమ్మలగన్న అమ్మ ముగ్గురమ్మల మూలపుటమ్మ కనక దుర్గమ్మ నవరాత్రులలో రెండో రోజున చతుర్వేద స్వరూపమైన శ్రీ గాయత్రీ దేవి అలంకారంలో కాషాయం రంగు లేదా కనకాంబరం చీర ధరించి అత్యంత సుందరంగా భక్తులకు దర్శనం ఇస్తుంది. ఇంద్రకీలాద్రిపై గాయత్రి దేవిగా దర్శనం ఇస్తున్న దుర్గమ్మ దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు. తెల్లవారు జామున 3 గంటల నుంచే దర్శనాలు ప్రారంభం అయ్యాయి. కాగా దసరా నవరాత్రులలో మొదటి రోజు భక్తజనం విశేషం గా తరలివచ్చారు. 60 వేల మందికి పైగా భక్తులు బాల త్రిపురసుందరి దేవి అలంకారంలో ఉన్న అమ్మవారిని దర్శించుకున్నారు. తొలిరోజు పలు రకాల సేవల, దర్శన టికెట్ల రూపేణా రూ. 22 లక్షల 72 వేల 214 రూపాయల ఆదాయం లభించినట్లు ఆలయ సిబ్బంది చెప్పారు.

# నవరాత్రి మూడవ రోజు-చంద్రఘంటా దేవి

(సి.హెచ్.ప్రతాప్)



నవరాత్రి పర్వదినాలు శక్తి ఆరాధనకు మాత్రమే కాకుండా, జీవితాన్ని సద్గుణాలతో నింపుకోవడానికి కూడా మార్గదర్శకాలు. తొమ్మిది రోజులలో ప్రతి అవతారం ఒక ప్రత్యేకతను సూచిస్తుంది. మూడవ రోజు ఆరాధించబడే దేవి రూపం చంద్రఘంటా. ఈమె రూపం యుద్ధశౌర్యానికి, శక్తికి ప్రతీక. భక్తునికి అపారమైన ధైర్యం, ఆత్మవిశ్వాసం ప్రసాదించే అవతారమిదే.

చంద్రఘంటా దేవి తన నుదుటి మధ్యలో అర్ధచంద్రాకార ఘంటను ధరించి వెలుగుతారు. అందువల్ల ఆమెకు చంద్రఘంటా అనే పేరు వచ్చింది. ఆమె స్వరూపం పది చేతులతో, సింహవాహనంపై కూర్చుని, కఠోరమైన శౌర్యం ప్రదర్శించేది. ఒక చేతిలో త్రిశూలం, మరొకదానిలో ఖడ్గం, గద, బాణం, కేతకం, కమండలువు, కమలము, జపమాల మొదలైన ఆయుధాలు ధరించి ఉంటారు. ఈ రూపం ద్వారా అమ్మవారు భక్తులకు తెలియజేయదలచిన సత్యం %-% ధర్మం కోసం ధైర్యంగా నిలబడమని.

పురాణ గాథల ప్రకారం, మహిషాసురుడి దురహంకారాన్ని దణ్ణం పెట్టడానికి అమ్మవారు వివిధ రూపాలలో అవతరించారు. అందులో చంద్రఘంటా రూపం భీకరమైన యుద్ధ రూపం. ఈ అవతారం మహిషాసురుని సైన్యాన్ని సంహరించింది. శత్రువులకు భయం కలిగించగలిగినంత భీకర రూపంలోనూ, భక్తులకు శాంతి, కరుణ ప్రసాదించే తల్లిగా చంద్రఘంటా నిలిచింది.

మూడవ రోజు ఆరాధనలో భక్తులు ఉపవాసం పాటిస్తూ, పసుపు, ఎరుపు రంగు పూలతో అమ్మవారిని పూజిస్తారు. సింహవాహనంపై దర్శనమిచ్చే అమ్మవారిని ధ్యానిస్తూ, ధైర్యం, విజయాన్ని కోరుకుంటారు. ముఖ్యంగా యుద్ధరంగంలో పోరాడే వీరులు, ఆత్మవిశ్వాసం లేమితో బాధపడుతున్న వారు చంద్రఘంటా దేవిని ఆరాధించడం వల్ల శక్తి, ఉత్సాహం పొందుతారని విశ్వాసం ఉంది.

ఆమె ఆరాధనలో పఠించబడే రెండు శ్లోకాలు భక్తికి మహత్తరమైన స్ఫూర్తిని ఇస్తాయి.

శ్లోకం 1

పిండజప్రవరారూఢా చండకోపాస్త్రకర్యుతా□

ప్రసాదం తన్యమే నిత్యం చంద్రఘంటా నమామ్యహం□

అర్థం:

పిండజప్రవేశ రూపంలో ఆరాధింపబడే, భీకర శక్తితో ఆయుధాలను ధరించిన చంద్రఘంటా దేవిని నేను ఎల్లప్పుడూ నమస్కరిస్తున్నాను. ఆమె కృపతో భక్తులకు అపారమైన శక్తి ప్రసాదమవుతుంది.

శ్లోకం 2

ఓం దేవీ చంద్రఘంటాయై నమః□

అర్థం:

ఓ చంద్రఘంటా దేవి! నీకు నా వందనాలు. నీ కృపచేత భక్తునికి శౌర్యం, సాహసం, ఆత్మవిశ్వాసం కలుగును.

చంద్రఘంటా ఆరాధన ద్వారా మనిషి భయాలను జయించి ధైర్యంగా ముందుకు సాగగలడు. ఈ పూజతో మానసిక శక్తి పెరిగి, ఆత్మవిశ్వాసం బలపడుతుంది. భక్తుడు తన జీవితంలో ఎన్ని విఘ్నాలు వచ్చినా వాటిని అధిగమించే సామర్థ్యాన్ని పొందుతాడు.

నవరాత్రి పర్వదినాల్లో మూడవ రోజు చంద్రఘంటా దేవి ఆరాధన మనకు నేర్పేది %-% శాంతి, ధైర్యం, ధర్మరక్షణ అనే మూడు సూత్రాలు. శక్తిని కేవలం భయపెట్టడానికే కాదు, రక్షణకూ, సమతాకూ వినియోగించుకోవాలి అని ఈ రూపం సూచిస్తుంది.

మొత్తం గా, చంద్రఘంటా దేవి పూజ భక్తులలో అపారమైన ఉత్సాహం, ధైర్యం, ధర్మపరిరక్షణ భావనలను నింపుతుంది. కాబట్టి నవరాత్రి మూడవ రోజు పర్వదినం కేవలం పూజా విధులు కాకుండా, జీవితాన్ని ధైర్యం, న్యాయం, శక్తి అనే విలువలతో గడపడానికి ప్రేరణ.

పురాణ కథల ప్రకారం, హిమవంతుడు మహర్షి వంశంలో జన్మించిన పార్వతి దేవి, శివుడిని భర్తగా పొందడం కోసం కఠోర తపస్సు చేసింది. దివ్యసంపదలను, ఆహారాన్ని, సుఖాలను త్యజించి అరణ్యంలో దీర్ఘకాలం వ్రతాలు ఆచరించింది. ఆకలితోనూ, దాహంతోనూ, కష్టసాధ్యమైన వాతావరణంలోనూ తపస్సు కొనసాగించింది. ఆ తపస్సే ఆమెకు బ్రహ్మచారిణి రూపాన్ని ప్రసాదించింది. ఈ తపస్సుతోనే చివరికి శివుని అనుగ్రహాన్ని పొందింది. ఈ కథ ద్వారా మనిషి తన సంకల్పాన్ని నిలబెట్టుకోవడం ఎంత అవసరమో స్పష్టమవుతుంది.

రెండవ రోజున అమ్మవారి ఆరాధనలో ముఖ్యంగా ఉపవాసం, దీపారాధన, పూలతో పూజ, జపాలు, హోమాలు నిర్వహిస్తారు. భక్తులు తులసి, జాస్మిన్, మల్లెపువ్వులు సమర్పించి ఆరాధిస్తారు. ఆ రోజున పసుపు, ఎరుపు రంగులను ప్రధానంగా ఉపయోగించడం శుభప్రదం. "ఓం దుమ్ దుర్గాయై నమః" మంత్రాన్ని జపించడం ద్వారా ఆత్మశాంతి, దృఢచిత్తం లభిస్తాయని నమ్మకం.

బ్రహ్మచారిణి ఆరాధనతో భక్తునికి జ్ఞానం, వివేకం, తపస్సు, సహనం లభిస్తాయి. ఆమె కృపతో వ్యక్తి తన జీవితంలోని ఆటంకాలను సులభంగా అధిగమించి ఆధ్యాత్మిక పథంలో ముందుకు సాగుతాడు. సాధన మార్గంలో వచ్చే కష్టాలను సహనంతో భరించే శక్తి ఆమె ప్రసాదం.

శ్లోకం 1

దధానా కరపద్మాభ్యాం జపమాలాకమండలూ□

శ్వేతవస్త్రధరా దేవీ బ్రహ్మచారిణ్యనుత్తమా□

అర్థం:

జపమాల, కమండలువును రెండు చేతులలో ధరించిన, శ్వేత వస్త్రాలను ధరించిన, తపోమూర్తిగా వెలిగే బ్రహ్మచారిణి దేవిని నమస్కరిస్తున్నాను. ఆమె భక్తులకు శాంతి, సహనం, జ్ఞానం ప్రసాదిస్తుంది.

శ్లోకం 2

తపశ్చారిణి శాంతా చ బ్రహ్మచారిణి వ్రతా□

మమాభీష్టం హి మే దేవి ప్రసీద పరమేశ్వరి□

అర్థం:

తపస్సు చేయుచూ శాంతముగా, వ్రతములో నిమగ్నముగా ఉన్న బ్రహ్మచారిణి దేవి! ఓ పరమేశ్వరి! నా అభీష్టాలను నెరవేర్చుము. నీ కృపతో నేను ధైర్యం, భక్తి, సాధనలో విజయం పొందాలని ప్రార్థిస్తున్నాను.

నవరాత్రి ఉత్సవాలు కేవలం ఆరాధనకే పరిమితం కావు, అవి సంస్కృతిని కాపాడుకోవడంలోనూ, కుటుంబ సమైక్యతలోనూ కీలక పాత్ర పోషిస్తాయి. ప్రతి రోజూ భిన్న రూపాల ఆరాధనలో ఒక లోతైన సందేశం దాగి ఉంటుంది. రెండవ రోజు బ్రహ్మచారిణి దేవి పూజ ద్వారా మనిషి తపస్సు, ఆత్మనిగ్రహం, భక్తి అనే విలువలను జీవితంలో ఆచరించాలి అని స్ఫూర్తి పొందుతాడు.

ఇలా నవరాత్రి రెండవ రోజు బ్రహ్మచారిణి ఆరాధనలో సత్యం, త్యాగం, సహనం అనే మూడు సూత్రాలు ప్రతిధ్వనిస్తాయి. ఈ పర్వదినం ద్వారా ప్రతి ఒక్కరూ తమ జీవితాలను ఆత్మబలంతో నింపుకొని, సద్గుణాలను పెంపొందించుకోవాలి. అప్పుడు మాత్రమే నవరాత్రి ఉత్సవాలు నిజమైన అర్థం పొందుతాయి.

# మావోయిస్ట్ పార్టీలో గందరగోళం

### మల్లోజుల లేఖపై పార్టీలో అసహనం

### పార్టీకి సంబంధం లేదని వెల్లడి

### వేణుగోపాల్‌ను ఉద్యమద్రోహిగా ప్రకటన

### ఆయుధాలు సరెండర్ చేయాలని ఆదేశం



మావోయిస్ట్ పార్టీలో గందరగోళం నెలకొంది. అగ్రేతలు ఒక్కొక్కరే నేలకు ఒరుగుతున్నారు. పటిష్ట నాయకత్వం లేకుండా పోయింది. దీనికితోడు కోవర్ట్ ఆపరేషన్లు పార్టీ ఉనికినే దెబ్బతీస్తున్నాయి. మరోవైపు వరుస ఎన్÷-కౌంటర్లు పార్టీని తుడిచి పెట్టేలా చేస్తోంది. ఆపరేషన్ కగార్‌తో నేతలను మట్టుబెడుతున్నారు. రిక్రూట్‌మెంట్ కూడా పూర్తిగా ఆగిపోయింది. ఈ క్రమంలో సాయుధ పోరాటానికి తాత్కాలిక విరమణ ప్రకటించాలని తమ పార్టీ నిర్ణయించుకుంటున్నదని మావోయిస్టు సీనియర్

నేత మల్లోజుల వేణుగోపాల్ అలియాస్ భూపతి రాసిన లేఖ కలకలం సృష్టిస్తోంది. దీంతో తేరుకున్న మావోయిస్టులు అది పార్టీ విధానం కాదని ప్రకటించింది. ఆయనను ఉద్యమద్రోహిగా ప్రకటించింది. మల్లోజులపై మావోయిస్టు కేంద్ర కమిటీ చర్యలు తీసుకుంది. అతడిని ద్రోహిగా ప్రకటించడంతోపాటు-, ఆయన వద్ద ఉన్న ఆయుధాలను వెంటనే పార్టీకి అప్పగించాలని ఆదేశించింది. లేనట్లయితే వాటిని పీపుల్స్ గొరిల్లా ఆర్మీ స్వాధీనం చేసుకుంటు-ందని హెచ్చరించింది. ఆయుధాలు వదిలేసేందుకు సిద్ధంగా ఉన్నామంటూ కేంద్ర కమిటీ అధికార ప్రతినిధి హోదాలో అభయ్ పేరుతో మల్లోజుల వేణుగోపాల్ ఇటీవల లేఖ విడుదల చేసిన క్రమంలో పార్టీలో గందరగోళం ఉందని అర్థం చేసుకోవచ్చు. ఆ ప్రకటనను తప్పుబట్టిన కేంద్ర కమిటీ, పార్టీపై మల్లోజుల వేణుగోపాల్ తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించింది. కాల్పుల విరమణ, శాంతి చర్చలపై అతడి ప్రకటనను ఖండించింది. లొంగిపోయేందుకే ఇలాంటి ప్రకటనలు చేస్తున్నారని పేర్కొంది. మావోయిస్టు నేత మల్లోజుల కోటేశ్వరరావు అలియాస్ కిషన్‌జీకి వేణుగోపాలరావు తమ్ముడు అవుతారు. మారిన ప్రపంచ, దేశ పరిస్థితుల దృష్ట్యా.. ఆయుధాలను విడిచిపెట్టి ప్రధాన స్రవంతి లో చేరాలని ప్రధాని, కేంద్ర హోం శాఖ మంత్రి, సీనియర్ పోలీస్ అధికారులు నిరంతరం చేసిన అభ్యర్థనల దృష్ట్యా తమ పార్టీ ఆయుధాలను వదులు కోవాలని నిర్ణయించుకుంటు-న్నదని ఆ పార్టీ నేత అభయ్ పేరుతో ఈ నెల 16న ఒక లేఖ విడుదలైన విషయం తెలిసిందే. సాయుధ పోరాటానికి తాత్కాలిక విరమణ ప్రకటించాలని తమ పార్టీ నిర్ణయించుకుంటున్నదని అందులో పేర్కొన్నారు. భవిష్యత్తులో ప్రజా సమస్యల పై అన్ని రాజకీయ పార్టీలు, పోరాడుతున్న సంస్థలతో వీలైనంత వరకు కలిసి పోరాడుతామని వివరించారు. ఈ అంశంపై కేంద్ర హోంశాఖ మంత్రితో లేదా ఆయన నియమించిన వ్యక్తులతో లేదా ప్రతినిధులతో చర్చలు జరిపేందుకు సిద్ధంగా ఉన్నట్టు- తెలిపారు. మారిన తమ పార్టీ అభిప్రాయం గురించి పార్టీకి తెలియజేయడం తమ బాధ్యత అని, పార్టీలో ఈ అంశాన్ని అంగీకరించేవారు లేదా వ్యతిరేకించేవారు చర్చల్లో అంగీకరించి పాల్గొనే సహచరుల నుంచి ఒక ప్రతినిధి బృందాన్ని ఏర్పాటు చేయనున్నట్టు వివరించారు. ప్రస్తుతం తమతో అందుబాటులో ఉన్న పరిమిత క్యాడర్, కొంతమంది నాయకత్వ సహచరులు ఈ కొత్త విధానాన్ని పూర్తిగా ఏకీభవిస్తున్నట్టు- తెలిపారు. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల్లో పనిచేస్తున్న సహచరులతో, జైల్లో ఉన్న సభ్యులతో సంప్రదించేందుకు నెలరోజుల గడువు ఇస్తూ 'సీజ్ ఫైర్' చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ విషయంపై ప్రభుత్వంతో వీడియోకాల్ ద్వారా తమ అభిప్రాయాలను పంచుకునేందుకు కూడా తమ పార్టీ సిద్ధంగా ఉన్నట్టు- తెలిపారు. అయితే, మావోయిస్టు పార్టీలో మారిన ఈ విధానం సంచలం సృష్టిస్తున్నది. మావోయిస్టు పార్టీ సుప్రీం లీడర్ బసవరాజు మృతి తరువాత ఇటీవల కొత్త నాయకత్వంలో భాగంగా ఆయన స్థానంలో తిప్పిరి తిరుపతిని ప్రధాన కార్యదర్శిగా ఎంచుకున్న నేపథ్యం లో ఈ లేఖ విడుదల అవ్వడం మరింత సంచలనం కలిగిస్తున్నది. అంతేకాకుండా, ఎన్నడూ లేని విధంగా మావోయిస్టు నేత ఫొటోతో ఆ పార్టీ లేఖను విడుదల చేయడం దేశంలోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో చర్చానీయాంశంగా మారింది. మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ- ప్రతినిధి అభయ్ పేరుతో వచ్చిన ఈ లేఖ సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొట్టింది.ప్రధాని, కేంద్ర హోంశాఖ మంత్రి, మావోయిస్టు ఉద్యమ ప్రభావిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, హోంశాఖ మంత్రులు శాంతిచర్చల పట్ల అనుకూలమైన వైఖరిని అవలంబించిన పాలక, ప్రతిపక్ష పార్టీల నాయకులు, శాంతి కమిటీ సభ్యులు, జర్నలిస్టులు, ప్రజల ముందు మావోయిస్టు పార్టీ తన మారిన వైఖరిని స్పష్టంచేస్తున్నట్టు ఆ లేఖలో పేర్కొన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలతో శాంతిచర్చలకు తమ పార్టీ సిద్ధంగా ఉన్నదని ఈ ఏడాది మార్చి చివరి వారం నుంచి విజ్ఞప్తి చేస్తున్నట్టు-

మావోయిస్టు పార్టీ తెలిపింది. ఇదే ప్రతిపాదనపై మే 10న మావోయిస్టు పార్టీ ప్రతినిధి అభయ్ పేరుతో పత్రికా ప్రకటన విడుదల చేసినట్టు- తాజా లేఖలోనూ మావోయిస్టులు తెలిపారు. అందులో తమ పార్టీ ఆయుధాలను వదులుకుంటు-న్నట్టు- ప్రస్తావించారని పేర్కొన్నారు. అదే విధంగా ప్రభుత్వానికి కాల్పుల విరమణ సైతం ప్రతిపాదించినట్టు- వివరించారు. ఈ ముఖ్యమైన అంశంపై తమ పార్టీ నాయకత్వ, సహచరు లతో సంప్రదించడానికి ఒక నెల రోజుల సమయం కావాలని కోరుతున్నట్టు- పేర్కొన్నారు. కానీ, కేంద్ర ప్రభుత్వం ఈ విషయంలో స్పందించకపోగా.. గత ఏడాది జనవరి నుంచి వేలాది సంఖ్యలో జరుపుతున్న సైనిక దాడిని తీవ్రతరం చేసింది. వేలాదిమంది సాయుధ పోలీస్ బలగాలను మోహరించి చుట్టుముట్టి నిర్మూలన దాడి జరిపింది. ఇందులో భాగంగానే ఈ ఏడాది మే 21న మాడ్ ఏరియాలోని గుండెకోట్ సమీపంలో జరిగిన భీకరదాడిలో ధైర్యంగా ప్రతిఘటించిన తమ పార్టీ ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు అలియాస్ బసవరాజుతోపాటు- 28 మంది కేంద్ర కమిటీ- సభ్యులు, సహచరులు, వారి భద్రతా సిబ్బంది అమరులైనట్టు- పేర్కొన్నారు. గతంలో జరిగిన శాంతిచర్చల పక్రియను సగంలో వదిలి వేయకుండా అభయ్ ఆలోచనలకు అనుగుణంగా శాంతి చర్చలను ముందుకు తీసుకువెళ్లాలని ఈ నిర్ణయం తీసుకుంటున్నట్టు-, ఇందుకోసమే ఈ పత్రికా ప్రకటన విడుదల చేస్తున్నట్టు- వెల్లడించారు. తమ పార్టీ ప్రధాన కార్యదర్శి చొరవతో ప్రారంభమైన శాంతి చర్చల పక్రియను ముందుకు తీసుకెళ్తున్నట్టు- పేర్కొన్నారు. మొత్తంగా ఇప్పుడు మల్లోజుల వ్యవహారంతో మావోయిస్టుల్లో భేదాభిప్రాయాలు బట్టబయలు అయ్యాయి.

# గజల్ శ్రీనివాస్‌కు మాతృ వియోగం

పాలకొల్లు, జయ జయహే



ప్రసిద్ధ గజల్ గాయకుడు, అంతర్జాతీయ స్థాయిలో "గాన గాంధర్వుడు"గా గుర్తింపు పొందిన కేశిరాజు శ్రీనివాస్ అలియాస్ గజల్ శ్రీనివాస్ మాతృమూర్తి కేశిరాజు రత్నావళి (86) మంగళవారం సాయంత్రం 5 గంటలకు పాలకొల్లు లోని వారి స్వగృహంలో పరమపదించారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఉన్నప్పటికీ ఆత్మబలం కోల్పోకుండా కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని చెప్పేవారు. సాధారణ గృహిణి గానే

For a pure tomorrow.. జయహో

కాకుండా మాతృత్వ మాధుర్యం, సానుకూల దృక్పథం కలిగిన రత్నావళి కుటుంబంలోనే కాదు, బంధుమిత్రుల మధ్యనూ గౌరవనీయురాలిగా నిలిచారు. తన సంతానం సమాజంలో స్థిరపడేలా, పేరు ప్రతిష్టలు సంపాదించేలా పునాది వేసిన ఆదర్శ తల్లి అని ఆమెను పలువురు స్మరించుకుంటున్నారు. గజల్ శ్రీనివాస్, తన గాన ప్రస్థానం ద్వారా తెలుగు గజల్ కళకు ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చారు. భారతదేశం అంతటా, అలాగే అమెరికా, యూరప్, గల్ఫ్, ఆస్ట్రేలియా వంటి అనేక దేశాలలో ఆయన గజల్ గానం ప్రతిభను ప్రదర్శించి, తెలుగు గాన సాహిత్యానికి కొత్త వెలుగులు నింపారు. అలాంటి గాన గాంధర్వుడి వెనుక ఎల్లప్పుడూ ఒక శక్తి, ఆశీర్వాదంగా నిలిచింది ఆయన మాతృమూర్తి రత్నావళి. ఆమె త్యాగమే గజల్ శ్రీనివాస్ కు ఆధారం, ఆమె మౌనానుభూతి ఆయనకు ఆధ్యాత్మిక బలమని ఆయన అనేక సందర్భాలలో పేర్కొన్నారు. రత్నావళి మృతి గజల్ శ్రీనివాస్ కుటుంబానికి మాత్రమే కాదు, అభిమాన వర్గాలకు కూడా లోటుగా చెప్పవచ్చు.. కళా ప్రియులు, సాహితీ వర్గాలు, స్థానిక ప్రజలు ఈ వార్త విని తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నేడు ఉదయం 9 గంటలకు పాలకొల్లు లోని వారి స్వగృహం నుండి అంతిమ యాత్ర ప్రారంభం కానుంది. అంతిమ దర్శనార్థం బంధుమిత్రులు, అభిమానులు, గజల్ శ్రీనివాస్ అభిమానులు హాజరు కావచ్చని కుటుంబ సభ్యులు తెలిపారు.

# సచివాలయ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

## రాజమండ్రిలో ఆందోళన

**రాజమహేంద్రవరం, జయజయహే:**

సచివాలయ ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యల్ని ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని రాష్ట్ర సచివాలయ ఉద్యోగుల ఐక్య వేదిక ప్రతినిధి డి.జగ్గారావు డిమాండ్ చేశారు. మంగళవారం తమ సమస్యల్ని పరిష్కరించాలని రాజమండ్రి ఆనం కళా కేంద్రం ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు ప్రతీసారి ఇంటింటికి తిరిగి విధులు నిర్వహించడః క్షేత్రస్థాయిలో తీవ్ర అవమానాలకు గురి అవుతున్నామన్నారు. ఉద్యోగుల ఆత్మగౌరవానికి భంగం కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. మా విద్యార్హతల ఆధారంగా రాష్ట్ర అభివృద్ధి, ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా విధులు అప్పగించేలా అవకాశం కల్పించాలని కోరారు. ఇంటింటికి తిరిగి నిర్వహించే సర్వేలు, ఇతర పనుల నుండి విముక్తి కల్పించాలన్నారు. గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులను మాతృశాఖలకు అప్పగించాలని, సమయపాలనలేని ఒత్తిడితో కూడిన విధుల నుండి విముక్తి కల్పించాలని కోరారు . లికార్యాలయ పనివేళలు పాటించకుండా వీడియో కాన్ఫరెన్స్ లు నిర్వహించడం, సెలవులు, పండుగలు, ఆదివారాలలో బలవంతపు విధులు నిర్వహించాలని ఆదేశించడం తగదన్నారు. గ్రామ వార్డు సచివాలయ




నోషనల్ ఇంక్రిమెంట్లు మంజూరు చేయాలని, ఆరు సంవత్సరాల పాటు ఒకే క్యాడర్లో సర్వీస్ చేసిన వారికి ఏఏఎస్ ప్రకారం స్పెషల్ ఇంక్రిమెంట్ మంజూరు చేయాలని, గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులకు ప్రస్తుతం అమలు అవుతున్న రికార్డు అసిస్టెంట్ క్యాడర్ ను జూనియర్ అసిస్టెంట్ క్యాడర్ కు మార్పు చేయాలని, అన్నీ విభాగాల వారీగా ప్రమోషన్ ఛానల్స్ ఏర్పాటు చేసి జిల్లాల వారీగా సీనియారిటీ జాబితా విడుదల చేయాలని కోరారు. అలాగే గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులకు స్టేషన్ సీనియారిటీ ఆధారంగా పారదర్శక బదిలీలు జరిగే ప్రత్యేక విధానాలు ఖరారు చేస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు విడుదల చేయాలని, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 1.25 లక్షలమంది గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు పై సమస్యల పై తీవ్ర మనోవేద గురవుతూ ఆందోళన చెందున్న నేపథ్యంలో ఉద్యోగుల మనోకాంక్షలకు అనుగుణంగా 15రోజుల్లోగా పరిష్కారం చూపగలరని డిమాండ్ చేశారు. సమస్యలకు పరిష్కారం లభించని పక్షంలో ఆంధ్రప్రదేశ్ గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల ఐక్యవేదిక తరపున ఉద్యోగుల నియమ నిబంధనలకు కట్టుబడి రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాజమండ్రి మున్సిపల్ పరిధిలోని సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.



# 'కుల గణన సామాజిక న్యాయం' పుస్తకావిష్కరణ

**అమరావతి, జయజయహే**

బీసీల అభ్యున్నతికి టీడీపీ ఆవిర్భావం నుంచి కృషి చేస్తోందని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలో 'కుల గణన సామాజిక న్యాయం' పుస్తకాన్ని ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సమాజానికి బీసీలు వెన్నుముక వంటివారన్నారు. వారి అభ్యున్నతి కోసమే ఆనాడు అన్న ఎన్టీఆర్ టీడీపీని స్థాపించారన్నారు. ఆనాటి నుంచి బీసీలను అన్ని రంగాల్లో ముందంజలో నిలిపేలా పార్టీ కృషి చేస్తోందన్నారు. ముఖ్యంగా సీఎం చంద్రబాబునాయుడు బలహీన వర్గాలను రాజ్యాధికారంలోనూ, పాలనలోనూ భాగస్వామ్యం కల్పించేలా చర్యలు తీసుకుంటున్నారన్నారు. బీసీ కుల గణనకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. కుల గణనతో బీసీలకు ఎంతో మేలు కలుగుతుందని మంత్రి సవిత అభిప్రాయపడ్డారు. జనాభాలో అధిక సంఖ్యలో ఉన్నబీసీలకు ఏవిధంగా న్యాయం జరగాలో 'కుల గణన సామాజిక న్యాయం' పుస్తకంలో విపులంగా వివరించారన్నారు. ఈ పుస్తకావిష్కరణలో రచయిత నెల్లూరు నర్సింహారావు, ప్రచురణ కర్త కోయ చంద్రమోహన్, తోట నర్సింహలు తదితరులు పాల్గొన్నారు.



# జీవనది ఫౌండేషన్ నూతన కార్యవర్గ సభ్యుల నియామకం

**హైదరాబాద్, జయ జయహే**

పది మందికి సేవ చేయాలని ప్రతీ ఒక్కరికి వుంటుంది కానీ అది కొందరికే సాధ్యం అవుతుంది. అలా సమాజానికి ఎంతో కొంత సేవ చేయాలనే ఉద్దేశ్యంతో ఇంటి లక్ష్మీ దుర్గ జీవనది ఫౌండేషన్ అనే ఒక సంస్థను ప్రారంభించారు. సంస్థ ద్వారా పర్యావరణాన్ని పరిరక్షించడం కోసం నదుల వద్ద ప్లాస్టిక్ నివారణ కార్యక్రమాలు చేపట్టి, నదుల వద్ద ఉన్న చెత్తను శుభ్రం చేయడం, ఉచితంగా మొక్కలు నాటడం, పర్యావరణ రహిత చేతి సంచులను పంపిణీ చేయడం, మట్టి వినాయక ప్రతిమలను పంపిణీ చేయడం ఇలా పలు సేవా కార్యక్రమాలు ఈ సంస్థ ద్వారా చేస్తున్నారు. అందులో భాగంగా జీవనది ఫౌండేషన్ రెండు సంవత్సరాల కార్యవర్గ సభ్యులను నియమించారు. ఈ సందర్భంగా జీవనది ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు ఇంటి లక్ష్మీ దుర్గ మాట్లాడుతూ సమాజ సేవ చేయాలనే అలోచన ఉన్న వ్యక్తులను తమ సంస్థలోకి ఆహ్వానించడం జరిగిందన్నారు. సేవ చేసిన వారికి తమ సంస్థలో కార్యవర్గ సభ్యులుగా నియమించడం జరిగిందని, రాష్ట్ర అధ్యక్షులుగా జి.కృష్ణకుమారి, డా వి.బి.వి.రాయులు, సెంట్రల్ అధ్యక్షులుగా వి.శ్రీదేవిగౌడ్, పి.శివ, జనరల్ సెక్రెటరీగా హరి రఘుప్రియ, ముఖ్యసలహదారులుగా పి.ధనలక్ష్మి, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా డి.సత్యనారాయణ, కె.సరిత, ఎం.స్వరూపారాణి, సెంట్రల్ ఉపాధ్యక్షులుగా ఎస్.రమాదేవి, కె.భార్గవీ, వై.ప్రగతి, ఎర్ర భాను, జాయింట్ సెక్రటరీలుగా ఎం.భాగ్యలక్ష్మి, డి.శారద, డి.తారభవాని, నేషనల్ మీడియా కో-ఆర్డినేటర్ డాక్టర్ సునీల్ కుమార్ యాంద్రను నియమించడం జరిగిందన్నారు. వీరందరికి జీవనది ఫౌండేషన్ కార్యాలయంలో జీవనది ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు ఇంటి లక్ష్మీ దుర్గ నియామక పత్రాలు అందజేశారు.



# త్రిసభ్య కమిటీ విచారణలో నిజనిర్ధారణ

## ఎర్రయ్య కుటుంబానికి భరోసా

**అచ్యుతాపురం, జయజయహే**

కొన్ని నెలల క్రితం వేటకి వెళ్లి సముద్రంలో గల్లంతయిన పూడిమడక గ్రామానికి చెందిన చోడపల్లి ఎర్రయ్య మిస్సింగ్ కేసు పై మంగళవారం త్రిసభ్య కమిటీ విచారణ జరిగింది తాసిల్దార్ జి సత్యనారాయణ సిఐ నమ్మ గణేష్ ఆధ్వర్యంలో సచివాలయంలో విచారణ నిర్వహించారు ఈ సందర్భంగా గ్రామస్తులు ఎర్రయ్య మరణించినట్టు స్పష్టంగా తెలిపారు కమిటీ గ్రామస్తులు వాగ్మాలను రికార్డు చేసి ఎర్రయ్య చనిపోయినట్లు నిర్ధర్నించారు. ఈ సందర్భంగా మత్స్యశాఖ అధికారి విజయ్ మాట్లాడుతూ డెత్ సర్టిఫికెట్ అందరి వెంటనే ప్రభుత్వం తరఫున అవసరమైన పరిహారం ఎర్రయ్య కుటుంబానికి అందిస్తామని తెలిపారు ఆ కుటుంబానికి అన్ని విధాలుగా ఆదుకుంటాం అని స్పష్టం చేశారు ఈ విచారణలో పంచాయతీ కార్యదర్శి సరస్వతి విఆర్ఓ అప్పలరాజు ఎర్రయ్య తల్లి మాయావతి గ్రామం మత్స్యకార నాయకులు మెరుగు ప్రవీణ్ కుమార్ యజ్జాల శ్రీరామ్ వాసుపల్లి అప్పారావు ధోని ఎర్రయ్య మెరుగు మూలరాజు మెరుగు నూకరాజు ఇర్రిపల్లి కోదండ తదితరులు పాల్గొన్నారు.

# బహిరంగ చర్చకు రండి చూసుకుందాం

## పవన్ కళ్యాణ్ ఎంత అభివృద్ధి చేశారో చూపిస్తాం

## జనసేన నాయకుడు డాక్టర్ బి.ఎన్.రాజు

**పిఠాపురం, జయజయహే**



నియోజవర్గంలోని జనసేన నాయకుడు డాక్టర్ బి.ఎన్.రాజు మాట్లాడుతూ తమ అధినేత పవన్ కళ్యాణ్ కు మహిళల పట్ల ఎనలేని గౌరవం ఉందని, మహిళలందరూ పవన్ కళ్యాణ్ను సొంత అన్నగా, ఆపద్బాంధవుడిగా చూస్తారన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అడుగుజాడల్లో నడుస్తున్న జన సైనికులమైన తామంతా ఎదుటివారిని గౌరవించి మాట్లాడతాం అని, బొజ్జా ఐశ్వర్య ఒక మహిళ అయి ఉండి తమ పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ను, కాకినాడ ఎంపి తంగెళ్ళ ఉదయ శ్రీనివాస్ లను ఏక వచనంతో సంబోధిస్తూ, కించపరిచే విధంగా సోషల్ మీడియా వేదికగా మాట్లాడడం సరైన పద్ధతి కాదన్నారు. తమ నాయకులను మీరు కించపరిచే విధంగా మాట్లాడడం జనసైనికులను ఆవేదనకు గురిచేసిందన్నారు. అందుకే బొజ్జా ఐశ్వర్య పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు వారిని కోరడం జరిగిందని, అదే సందర్భంలో పిఠాపురం నియోజవర్గ అభివృద్ధిని చూసి మాట్లాడాలని మీడియా ముఖంగా మర్యాదపూర్వకంగా కోరుతున్నామన్నారు. కానీ మీరు ఆ గౌరవాన్ని నిలబెట్టుకోకుండా మరొక వీడియోను విడుదల చేస్తూ తమ నాయకులను ఏక వచనంతో సంబోధిస్తూ మరొకసారి నోరు పారేసుకోవడం సమంజసంకాదన్నారు. బొజ్జా ఐశ్వర్య విడుదల చేసిన వీడియో గురించి తమకు తెలియనిది కాదని, పాత వీడియోలన్నీ తీసుకొచ్చి మార్ఫింగ్ చేసి బురద జల్లే ప్రయత్నం చేసినట్లు ఆ వీడియోలో స్పష్టంగా అర్థం అవుతుందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన 13 నెలల కాలంలోనే పిఠాపురం ఎమ్మెల్యే, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పిఠాపురం నియోజకవర్గంలో సుమారు రూ.308 కోట్ల రూపాయల పైచిలుకు నిధులతో నియోజకవర్గంలో ఉన్న ఎన్నో సమస్యలను పరిష్కరించి, నియోజకవర్గాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తున్నారన్నారు. ఇలా వీడియోలు విడుదల చేస్తూ బురదజల్లే ప్రయత్నం చేసి మొరిగినంత మాత్రాన తమ నాయకుల విలువ ఏమీ తగ్గిపోదు అని గుర్తించుకోవాలని హితవు పలికారు. ఎక్కడో ఉండి వీడియోలు విడుదల చేయడం కాదని, సవాల్ విసురుతున్నాం నియోజకవర్గ అభివృద్ధిపై చర్చకి రావాలని ఆహ్వానిస్తున్నామన్నారు. నోటి మాటతో మీరు బురద జల్లడం కాదు మీరు బహిరంగ చర్చకు వస్తే ఆధారాలతో సహా చూపిస్తామని, తమ నాయకులు పవన్ కళ్యాణ్ జనసైనికులందరికీ గౌరవించడం నేర్పారు కాబట్టే మీకు ఇంత గౌరవించి మాట్లాడుతున్నామని గుర్తుంచుకోవాలన్నారు.




# బరిస్టా కాఫీ తయారీపై గిరిజన యువతకు శిక్షణ

**పాడేరు/ అరకు, జయజయహే**

అరకు ప్రాంతంలోని గిరిజన యువతకు బరిస్టా కాఫీ తయారీపై శిక్షణ కార్యక్రమం జిల్ల నైపుణ్యాభివృద్ధి అధికారి డా. పి. రోహిణి 23 నుంచి 27 వరకు అరకు వైటీసీలో ఈ శిక్షణ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు కాఫీ బోర్డు ఆఫ్ ఇండియాతో సంప్రదింపులు జరిపి శిక్షణ కార్యక్రమం ఆంధ్ర ప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి కార్పొరేషన్ ఏర్పాటు చేసింది అని తెలియచేసారు. ముఖ్యమంత్రి వంజంగి గ్రామ పర్యటన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ స్టేట్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వ్యవస్థాపక మార్గాలు, నిరుద్యోగ యువతకు స్థిరమైన ఉపాధి అవకాశాలను సృష్టించడానికి కాఫీపై నైపుణ్య శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. ముఖ్యమంత్రి సూచనల మేరకు , కాఫీ బోర్డు సహకారంతో 5 రోజుల శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ శిక్షణతో గిరిజన యువతను పరిశ్రమ సంబంధిత నైపుణ్యాలతో శక్తి వంతం చేయొచ్చన్నారు. కాఫీ రంగంలో భవిష్యత్తును నిర్మించుకునే అవకాశం లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో యతిష్ గౌడ, ట్రైనర్, కాఫీ బోర్డు, వై ఉమా శంకర్, ప్రిన్సిపాల్, గవర్నమెంట్ ర్.ఐ.టి ఐ కాలేజీ, అరకు, గోపాల్ రావు, సబ్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్ అరకు, నైపుణ్యాభివృద్ధి సిబంది నవీన్, మధు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు




# అచ్యుతాపురం ఎస్ ఈ జడ్, బ్రాండ్ఎక్స్, ఫార్మా పరిశ్రమల కార్మికులకు 20 శాతం బోనస్ చెల్లించాలి

## సీఐటీయూ

**అచ్చుతాపురం, జయజయహే**

దసరా, దీపావళి పండుగలు వస్తున్నాయి ఈ పండుగలలో కార్మికులందరికీ 20 శాతం బోనస్సు అక్టోబర్ నెల జీతంతో కలిపి ఇవ్వాలని సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్ రాము, మండల కన్వీనర్ కే సోమనాయుడుకోరారు బోనస్ అనేది కార్మికులకు బకాయి పడ్డ వేతనమని యాజమాన్యాల ఇష్ట ఇష్టాలను బట్టి చెల్లించేది కాదని యాజమాన్యాలు బోనస్ ఇవ్వని చోట గతంలో అనేక పోరాటాలు చేసి బోనస్ సాధించుకున్నారని పోరాడితే, అడిగితే తప్ప ఎస్ ఈ జెడ్ , బ్రాండ్ఎక్స్ ,ఫార్మా పరిశ్రమల్లో బోనస్ చెల్లించడం లేదు లేబర్ అధికారులు జోక్యం చేసుకొని చట్ట ప్రకారం బోనస్ అమలయ్యే విధంగా చూడాలి. బోనస్సు బిక్ష కాదు మన హక్కు పేమెంట్ ఆఫ్ బోనస్ యాక్ట్ 1965 లో వచ్చింది మేనేజ్మెంట్ కార్మికులు జీతంతో పాటు అదనంగా ఇచ్చే నగదు చెల్లించే బోనస్సు అన్ని పరిశ్రమల్లో ఎస్ ఈ జెడ్, బ్రాండిక్స్ ,ఫార్మా పరిశ్రమల్లో 20% బోనస్సు కచ్చితంగా చెల్లించాలి ,అధిష్టాన్ విశాఖ ఆపేరల్స్ లో అరగంట సమయం పెంచి మహిళా కార్మికుల శ్రమను దోచుకుంటున్నారు పెంచిన అరగంట సమయం వెంటనే రద్దు చేయాలని సిఐటియూ డిమాండ్ చేస్తున్నది.




# పీ-ఫోర్ సర్వేపై సచివాలయ సిబ్బందికి శిక్షణ

**దేవరాపల్లి, జయజయహే**

స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం పీ -ఫోర్ సర్వే పై ఎంపీడీవో ఎం. వి. సువర్ణరాజు ఆధ్వర్యంలో మండలంలోని సచివాలయ సిబ్బందికి శిక్షణ ఇచ్చారు. ఈ నెలాఖరులోగా సర్వే పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశాలను తెలియజేశారు. బంగారు తల్లి కుటుంబాల అర్హులు వివరాలను యాప్ లో ఎలా అప్లోడ్ చేయాలో శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల పరిపాలన అధికారి జి. లక్ష్మీనారాయణ, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ మానవ హక్కుల మండలిలో ప్రాంతీయ వాసులకు అధికార పదవులు

**చోడవరం, జయజయహే:**

:జాతీయ మానవ హక్కుల మండలి లో వివిధ హోదాలలో ముగ్గురు మహిళలకు, నలుగురు యువకులకు జాతీయ మానవ హక్కుల మండలి జాతీయ అధ్యక్షులు, డాక్టర్ పి. సంపత్ కుమార్ నియామకం చేశారు.దీనిలో భాగంగా చోడవరం మండలానికి చెందిన నర్సయ్యపేట గ్రామానికి చెందిన గుమ్మడి శ్రీనివాస్ కళ్యాణ్ కుమార్ కు ఉత్తరాంధ్ర జిల్లాలకు సంబంధించి డివిజనల్ వైస్ చైర్మన్ గా నియామకం చేశారు. చోడవరం పట్టణ ప్రాంతానికి చెందిన అనిల్ కు డివిజనల్ జాయింట్ సెక్రెటరీ గాఉత్తరాంధ్ర






జిల్లాలకు వ్యవహరిస్తారు. చోడవరం కు చెందిన దేవరపల్లి ఫణి కు అనకాపల్లి జిల్లా చైర్మన్( ఉమెన్ పార్ట్) గా నియామకం చేశారు.చోడవరం కు చెందిన పినపల్లి ఆశాజ్యోతి ఉత్తరాంధ్ర జిల్లాలకు సంబంధించి డివిజనల్ చైర్మన్ (ఉమెన్ పార్ట్) నియమించారు.డాక్టర్ ప్రత్తి అబ్రహం ఉత్తరాంధ్ర జిల్లాలో సంబంధించి డివిజనల్ సెక్రెటరీగా (పబ్లిక్ రైట్స్) నియామకం చేశారు. చోడవరం టౌన్ పరిధిలో ఉన్న అన్నవరం వెంకయ్య గారి పేట, ఆపరేషన్ కాలనీకి చెందిన కెల్లి జ్యోతి అనకాపల్లి జిల్లా వైస్ చైర్మన్(ఉమెన్ పార్ట్) గా నియామకం చేశారు.అదేవిధంగా చోడవరం కు చెందిన మళ్లనగేష్ ను చోడవరం,మాడుగుల నియోజవర్గాల పరిధికి కన్వీనర్ గా నియామకం జాతీయ అధ్యక్షులు డాక్టర్ సంపత్ కుమార్ చేపట్టారు. ఈ నియామకం అనంతరం నూతనంగా పదవులు పొందిన వారిని ఉద్దేశించి మాట్లాడుతూ సేవా దృక్పథంతో బాధ్యతగా ప్రజలకు సేవలు అధించాలని సూచించారు.ప్రజలకు ఇటు ప్రభుత్వ సంస్థలు కు వారధిగా పని చేయాలన్నారు. ఎన్ హెచ్ ఆర్ సి నూతన సభ్యులు మా అందరి నమ్మకం ఉంచి జాతీయ మానవ హక్కుల మండలిలో గౌరవ ప్రధమైన పదవులు ఇవ్వడం పట్ల జాతీయ చైర్మన్ వారికి కృతజ్ఞతలు తెలిపారు. నూతనంగా నియామకం అయిన సభ్యులకు అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మైచర్ల శ్రీనివాసరావు అభినందించారు. ప్రాంతీయ ఛైర్మన్ దేవరపల్లి నవకుమార్ కార్యదర్శి జోగ తరుణ్ వైస్ ఛైర్మన్ నాగేశ్వరావు అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు కొత్త సభ్యులు వారందరూ కూడా వారికి ఇచ్చిన పదవులన్నిటికీ తగిన న్యాయం చేసి సంస్థకు కి మంచి పేరు తీసుకొస్తామని తెలియజేశారు.



# 2017 యాక్ట్ మరియు 1097 హెల్ప్ లైన్ నెంబర్‌పై అవగాహన

**అచ్చుతాపురం, జయజయహే**

కార్యక్రమంఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ మరియు జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీమ్ ఆధ్వర్యంలో" "మీకు తెలుసా" అనే కార్యక్రమాన్ని తేది 12ఆగష్టు 2025 నుండి 12 అక్టోబర్ 2025 వరుకు నిర్వహించడం జరుగుచున్నది దానిలో భాగంగా ఈరోజు23-09-2025 తేదీన అచుతాపురం మండలం ఖాజిపలెం గ్రామంలో వైద్య సిబ్బంది మరియు గ్రామస్తులతో మీటింగ్ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో లింక్ వర్కర్ కె జ్యోతి మాట్లాడుతూ హెచ్ ఐ వి, ఎయిడ్స్, టి బి, సుఖ వ్యాధులు,2017 యాక్ట్ మరియు 1097 హెల్ప్ లైన్ నెంబర్ పై అవగాహన కార్యక్రమం,ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ షకీన మేడం మాట్లాడుతూ హెచ్ ఐ వి /ఎయిడ్స్ పై అందరూ అవగాహన కలిగి ఉండాలి, అలాగే అపోహలు తొలగించుకోవాలి అని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది హెచ్ వి రామలక్ష్మి ,ఎం ఏల్ హెచ్ పి జోష్న,రమ్యా,గాయత్రీ,శశికళ,ఎఎన్ యం సుజాత,ఆదిలక్ష్మి,జ్యోతి,గుణలక్ష్మి, మంగ, ఆశలు పార్వతి ,గీత మణి,మంగమ్మ, అంగన్వాడీ సిబ్బంది , యూత్ మెంబర్స్ గ్రామ ప్రజలు, మొదలగు వారు పాల్గొన్నారు.

# ప్రజా ఆరోగ్యకేంద్రంలో ఉచిత వైద్యశిబిరం

**జంగారెడ్డిగూడెం, జయజయహే**

పట్టణంలోని పేరంపేట రోడ్డులో గల ప్రజా ఆరోగ్య కేంద్రం లో మంగళవారం స్వస్థ్ నారీ-సశక్తి అభియాన్ - ప్రత్యేక వైద్య శిబిరాన్ని పట్టణతెదేపా అధ్యక్షులు కొండ్రెడ్డి కిషోర్ రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు.రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ నంబూరి రామచంద్రరాజు,మున్సిపల్ కౌన్సిలర్ లు తెలగారపు జ్యోతి, వలవల తాతాజీ,బి.జే.పి నాయకుడు కొప్పాక శ్రీనివాసరావు కలిసి మహిళ లకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పౌష్టిక ఆహార ఫుడ్ స్టాల్స్ ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కొండ్రెడ్డి కిషోర్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో, స్త్రీ లను స్వశక్తి బలోపేతం చేయడమే ప్రభుత్వ లక్ష్యంఅన్నారు. ఈ పథకాన్ని మహిళల కోసం ముఖ్యంగా పేదవారి కోసం తీసుకొచ్చారనిపేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో, కౌన్సిలర్లు ప్రజలతో పాటు హెల్త్ చెకప్ చేయించుకున్నారు. మహిళలు ఆరోగ్యవం తంగా ఉండే విధంగా అవగాహన పెంచుతూ,ఆసుపత్రులకు వచ్చేలా ప్రోత్సహిం చటమే అన్నారు. ఈ మెడికల్ క్యాంపులో సాధారణ ఆరోగ్య పరీక్షలతోపాటు, గైనకాలజికల్ చెకప్ లు, గర్భశయ క్యాన్సర్, స్క్రీనింగ్ పరీక్షలు, కంటి పరీక్షలు, గుండె జబ్బు పరీక్షలు,మధుమేహం,నోటి క్యాన్సర్, మానసిక వైద్య సేవలు తదితర ఆరోగ్యపరీక్షలను నిర్వహిస్తున్నారు. ఈ అవకాశాన్ని జంగారెడ్డిగూడెం పట్టణ మండల ప్రజలు వినియోగించుకో వలసినదిగా విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ కెవి రమణ,తెదేపా సీనియర్ నాయకుడు గుమ్మడి ప్రసాద్, కరణం రాంబాబు,తెలగారపు ఆనంద్, గెడా సుబ్రహ్మణ్యం,మద్దిపాటి ఉదయ్,గద్దె జస్వంత్, సత్తిబాబు, కూటమి నాయకులు, కార్యకర్తలు, అంగన్వాడీ వర్కర్లు పి హెచ్ సి సిబ్బంది ఉద్యోగులు పాల్గొన్నారు.



# మాడుగుల హల్వాకు అంతర్జాతీయ గుర్తింపుకు కృషి చేయండి

**డిఆర్డిఏ పిడి సచీదేవి**

**మాడుగుల, జయజయహే**

ప్రసిద్ధి చెందిన ఎంత రుచికరమైన మాడుగుల హల్వా కు జాతీయ అంతర్జాతీయ స్థాయిలో మరింత పేరు ప్రేక్షకులు తెచ్చేందుకు మార్కెటింగ్ తెచ్చేందుకు స్థానిక వ్యాపారులు సహకరించాలని డిఆర్డిఏ పిడి కే సచిదేవి విజ్ఞప్తి చేశారు. మంగళవారం మాడుగుల వెలుగు కార్యాలయంలో హవా వ్యాపారులతో నిర్వహించిన సమావేశంలో ఆమె జిల్లా పరిశ్రమల అధికారి ప్రసాద్ తో కలసి మాట్లాడారు. దేశంలోనే ఎక్కడ లేని విధంగా మాడుగుల హల్వాకు మంచి పేరు ఉందని అలాంటి హల్వాకు మరింత ప్రాచర్యం కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఎం ఎస్ ఎం ఈ ద్వారా ప్రోత్సహిస్తుందని చెప్పారు. హల్వా వ్యాపారులందరూ ఒక గ్రూపుగా ఏర్పడి సొసైటీ రిజిస్ట్రేషన్ చేసుకోవాలని తద్వారా ప్రభుత్వం 50 లక్షల వరకు రుణ సౌకర్యం కల్పిస్తాదని, కొంత సబ్సిడీ కూడా అందిస్తాదని తెలిపారు. ఇందుకు 11 మందితో ఒక కమిటీ కూడా ఏర్పాటు అవుతుందని మాడుగుల కేంద్రంగానే హల్వా తయారీ ప్యాకింగ్ సప్లై అంత జరుగుతాదన్నారు. అవ్వ కూడా నిల్వ ఉండే విధంగా మరిన్ని చర్యలు చేపట్టవచ్చని చెప్పారు. స్థానికంగా కొందరికి ఉపాధి అవకాశాలు కూడా లభిస్తాయన్నారు. కాబట్టి ఈ దిస గా ఆలోచన చేయాలని సూచించారు. ఎందుకు ఎటువంటి డిపాజిట్లు చెల్లించనవసరం లేదని చెప్పారు. లాభాలు కూడా సంఘానికి ఉంటాయన్నారు. వచ్చే నెల 10వ తేదీలోగా ఆసక్తి ఉన్నవారు వివరాలు తెలపాలన్నారు.ఇప్పటికే స్టాల్స్ ద్వారా మాడుగుల హల్వాను ప్రమోట్ చేస్తున్నామని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల మేనేజర్ పీకేపీ ప్రసాద్ , మార్కెట్ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు ఏపీఎం రమణి కుమారి,సి సి కొండయ్య ,హల్వా వ్యాపారులు పాల్గొన్నారు.



# జీఎస్టీ స్లాబ్ తగ్గించడం చారిత్రాత్మక నిర్ణయం

**చోడవరం, జయజయహే**

పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక చేయూత అందించేందుకు, భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ జీఎస్టి స్లాబ్‌లను తగ్గిస్తూ చారిత్రక నిర్ణయం తీసుకున్నారనీ కూటమి నాయకుల పేర్కొన్నారు. మంగళవారం కొత్త జీఎస్టీ స్లాబ్‌లు అమలులోకి వచ్చిన సందర్భంగా, చోడవరంలో ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి వారు పాలాభిషేకం నిర్వహించి ధన్యవాదాలు తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రమణమూర్తి, గవర కార్పొరేషన్ డైరెక్టర్ బి గంగాధర్, గూనూరు మల్లు నాయుడు , గవర్నమెంట్ హాస్పిటల్ చైర్మన్ దేవరపల్లి వెంకట అప్పారావు, గూనూరు పెదబాబు,టౌన్ పార్టీ అధ్యక్షులు చిన్నా , వార్డ్ మెంబర్ దివ్య,మంగ , నేమాల హరి, ఎంపీటీసీ రూపదేవి, హాస్పిటల్ డైరెక్టర్ పప్పు శ్రీను జనసేన పార్టీ మూల నాయుడు, జోగి నాయుడు , సకురు కోటిస్థానిక ప్రజలు, చిరు వ్యాపారాలు పాల్గొన్నారు.

# గోవాడ సుగర్స్‌కు పూర్వ వైభవం తెండి

**చోడవరం, జయజయహే**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సహకార రంగంలో నడుస్తున్న గోవాడ చక్కెర కర్మాగారంను ఆర్థిక ఇక్కట్లు నుండి గట్టెక్కించి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా చెరకు సాగు గిట్టుబాటు అయ్యేవిధంగా వ్యవసాయ విధానాలను రూపొందించి, ఈ కర్మాగారానికి పూర్వ వైభవం తీసుకురావాలని జనసేన చోడవరం నియోజవర్గం ఇంచార్జ్ పివిఎస్ సన్ రాజు కోరారు. చెరకు బకాయిలను సత్వరమే చెల్లించి వేలాది రైతు కుటుంబాలను ఆదుకోవాలన్నారు. ఈ విషయాన్ని శాసన సభలో ప్రస్తావించి ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లిన జనసేన పార్టీ అనకాపల్లి శాసన సభ్యులు కొణతాల రామకృష్ణకి చోడవరం రైతులు,ప్రజలు,కర్మాగారం కార్మికులు, చోడవరం జనసేన పార్టీ శ్రేణులు తరపున ధన్యవాదాలు తెలిపారు.



# రాజమహేంద్రవరంలో డిజిటల్ మ్యూజిక్ లైబ్రరీ

**రాజమహేంద్రవరం, జయజయహే:**

గోదావరి గట్టున ఉన్న శ్రీ త్యాగరాజ నారాయణ దాస సేవా సమితిలో 30 వేల ఆడియో క్యాసెట్ల డిజిటలైజేషన్‌కు మంగళవారం అంకురార్పణ జరిగింది. 1960 నుంచి జరిగిన సంగీత, సాంస్కృతిక కార్యక్రమాలకు సంబంధించిన ఈ అపురూపమైన రికార్డింగ్స్ ఆధునిక టెక్నాలజీ ద్వారా మ్యూజిక్ లైబ్రరీగా రూపుదిద్దుకోనున్నాయి. ఈ లైబ్రరీని ప్రముఖ గాయకుడు, వయోలినిస్టు, త్యాగరాజ నారాయణ దాస సేవా సమితి ప్రిన్సిపల్ సెక్రటరీ మద్దూరి శివానందకుమార్ పేరుతో ఏర్పాటు చేస్తున్నారు. ఆడియో క్యాసెట్లను సాగి శ్రీరామ చంద్రమూర్తి చేతులమీదుగా డిజిటలైజేషన్ కోసం అధికారికంగా అప్పగించారు. కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది మద్దూరి శివ సుబ్బారావు, ఆడిటర్ విశ్వనాథం భాస్కరరామం, వక్కలంక రామం, విఎస్ఎస్ కృష్ణకుమార్, మద్దూరి శివరామ శశిభూషణ్, వక్కలంక అనిల్ తదితరులు పాల్గొన్నారు. మద్దూరి శివ సుబ్బారావు మాట్లాడుతూ, శివానందకుమార్ సంకల్పాన్ని ముందుకు తీసుకెళ్లడం తనకు సంతోషకరమని, సంగీత విద్యార్థులు తరతరాల కర్ణాటక సంగీత విద్వాంసుల కచేరీలను విని సాధన చేసేందుకు ఈ లైబ్రరీ ఉపయోగపడుతుందని తెలిపారు. అపురూపమైన రికార్డింగ్స్‌ను కాపాడిన సాగి రామం కృషికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సాగి రామానికి పారితోషికం చెక్కు కూడా అందజేశారు. కృష్ణకుమార్ మాట్లాడుతూ, మద్దూరి కుటుంబ సభ్యుల కల అయిన మ్యూజిక్ ఆడియో లైబ్రరీ త్వరలోనే నెరవేరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

# బైకు అదుపు తప్పి యువకుడు మృతి

**కొయ్యూరు, జయజయహే**



కోయ్యూరు మండలం పిట్టచలం కాకరపాడు గ్రామాల మధ్యలో ఉన్న జాతీయ రహదారిపై మంగళవారం సాయంత్రం ప్రమాదం జరిగింది. యువకుడు అదుపుతప్పి బోల్తా పడటంతో ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు తెలిపారు ఘటనలో యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడు పాంగి అఖిల్ అని అతని తండ్రి మంప పోలీస్ స్టేషన్‌లో హోంగార్డుగా పనిచేస్తున్నారని తెలిపారు. ఈ ప్రమాదానికి సంబంధించిన మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.

# రాజవొమ్మంగిలో ఆగని అక్రమ కట్టడాలు

**చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం**

**అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి**

**ఆదివాసి సంక్షేమ పరిషత్ డిమాండ్**

**రాజవొమ్మంగి, జయజయహే**

అల్లూరి సీతారామరాజు జిల్లా,రాజవొమ్మంగి మండల కేంద్రంలో నాన్ ట్రైబల్స్ నిర్మిస్తున్న అక్రమ కట్టడాలు రోజురోజుకూ విస్తరిస్తు న్నాయని, వీటిని ఆపాల్సిన బాధ్యత గల అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ శ్రీను ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,గతంలో పత్రికల్లో వచ్చిన కథనాలపై మండల ఎమ్మార్వో అక్రమ కట్టడాలకు ఎటువంటి అవకాశం ఇవ్వడం లేదని చెప్పిన న్నప్పటికీ, వాస్తవంగా మాత్రం బహుళ అంతస్తుల భవనాలు నిరభ్యంతరంగా నిర్మాణం జరుపుతున్నాయని మండిపడ్డారు. తాసిల్దారు మౌనమే దీనికి నిదర్శనమని, ఇది ఆదివాసీలను, ఆదివాసి సంఘాలను మభ్యపెట్టే చర్య అని ఆయన ఆరోపించారు. కుంజ శ్రీను స్పష్టం చేస్తూ నాన్ ట్రైబల్స్ 1/70 చట్టాన్ని, భూస్వామ్య



నిషేధిత చట్టాలను బహిరంగంగా ఉల్లంఘిస్తూ కట్టడాలు కొనసాగిస్తున్నరని, అధికారులు మాత్రం వీరితో కుమ్మక్కై, అక్రమాలకు సహకరిస్తున్నరని ఆరోపించారు,చట్టాలను అమలు చేయాల్సిన స్థానంలో వారు నేరుగా ప్రోత్సహిస్తున్న పరిస్థితి బాధాకరం అని ఆయన డిమాండ్ చేస్తూ, నాన్ ట్రైబల్స్ అక్రమ కట్టడాలకు ఎన్.ఓ.సీ.లు జారీ చేసిన రెవెన్యూ, పంచాయతీ అధికారులు అలాగే విద్యుత్ మీటర్లు మంజూరు చేస్తున్న విద్యుత్ శాఖ అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఏజెన్సీ



చట్టాలను గౌరవించని అధికారుల వలన ఆదివాసుల ఉనికే ప్రశ్నార్థకమవుతోందన్నారు, చట్టాలను పటిష్టంగా అమలు చేయకపోతే హక్కులు కేవలం కాగితాలపైనేమిగిలిపోతాయి. మైదాన ప్రాంతాల నుంచి విచ్చలవిడిగా వలసలు రావడంతో నాన్ ట్రైబల్స్ పెత్తనాలు చలాయిస్తున్నారని తీవ్రంగా విమర్శించారు. చివరగా రాజవొమ్మంగిలో ప్రస్తుతం కొనసాగుతున్న అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించాలని, చట్టాలను పటిష్టంగా అమలు చేసి ఆదివాసుల హక్కులను కాపాడాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# మైనారిటీలకు, బీసీలకు
# బడ్జెట్ లేకుండా చేసింది ఎవరు!

**బడ్జెట్ ను నాశనం చేసింది మీరే..!!**

**ఐదేళ్లలో మైనారిటీలకు ఒక్క రూపాయి కూడా రుణాలు ఇవ్వనివారు ప్రశ్నించడమా..!**

**శాసనమండలిలో వైసిపి ఎమ్మెల్సీలకు చురకలంటించిన మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్**

**మైనారిటీ సంక్షేమ పథకాలకు ఆద్యులు ఎన్టీఆర్,చంద్రబాబు**

**ఇమాములు, మౌజన్ లకు గౌరవ వేతనాలు ప్రవేశ పెట్టిన ఘనత చంద్రబాబుదే**

**శాసనమండలి సమావేశంలో మంత్రి ఫరూక్ స్పష్టీకరణ**

**అమరావతి, జయజయహే**

"మైనారిటీలకు, బీసీ లకు బడ్జెట్ లేకుండా చేసిందెవరు.. బడ్జెట్ లేకుండా సంక్షేమ కార్యక్రమాల్లో కలిపేసింది మీరు..బడ్జెట్ ను నాశనం చేసింది మీరు" అంటూ రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ శాసనమండలిలో వైసిపి ఎమ్మెల్సీలకు తనదైన శైలిలో చురకలంటించారు. మంగళవారం జరిగిన శాసనమండలి సమావేశంలో వైసిపి ఎమ్మెల్సీ ఇసాక్ బాషా



మైనారిటీల కు సంబంధించి కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్, వక్ఫ్ బోర్డు,ఉర్దూ అకాడమీ తదితర అంశాలకు సంబంధించి ప్రశ్నలు లేవనెత్తారు.వైసిపి సభ్యులు అడిగిన ప్రశ్నలకు మైనారిటీ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఘాటుగా సమాధానం ఇస్తూ, ఐదేళ్ల వైసిపి ప్రభుత్వం లో మైనారిటీలకు జరిగిన అన్యాయాన్ని వివరిస్తూ చురకలంటించారు. మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఏర్పాటు చేసింది తెలుగుదేశం పార్టీ ప్రభుత్వమని, ఎన్టీఆర్, చంద్రబాబుల తోనే మైనారిటీల సంక్షేమానికి పునాదులు పడ్డాయని మంత్రి ఫరూక్ అన్నారు. అప్పటి వరకు మైనారిటీలకు ఒక్క రూపాయి ఏమైనా ఉన్నదా..? బడ్జెట్ ఏమైనా కేటాయించారా..? ఇమాములు, మౌజన్లకు గౌరవ వేతనాలు ప్రవేశపెట్టిందే చంద్రబాబు..! మీరేమైనా పెట్టారా..? రూపాయి ఇచ్చారా..? అంటూ వైసిపి ఎమ్మెల్సీ లపై మంత్రి ఫరూక్ విరుచుకుపడ్డారు. మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా 2014-19 లో 86,332 మంది కి రుణ సాయం అందించడం జరిగిందని, 2019-2024 మధ్య ఐదేళ్లలో మైనారిటీ లబ్ధిదారులకు రూపాయి కూడా ఇవ్వలేదని.. ఇది రికార్డెడ్.. కావాలంటే మీకు పంపిస్తా.. చూడండి అంటూ వైసీపీ సభ్యులకు అధికారిక లెక్కల పత్రాలను చూపిస్తూ మంత్రి ఫరూక్ చురకలాంటించారు.వక్ఫ్ బోర్డును వేయడం జరిగిందని, సెంట్రల్ యాక్ట్ వచ్చినా వక్ఫ్ బోర్డును చంద్రబాబు ధైర్యంగా వేశారని, దేశంలో ఎవరూ వెయ్యలేదని, వక్ఫ్ బోర్డును స్ట్రీమ్ లైన్ చేసిందే మేము.. ఇమాములు,మౌజనులు, పాస్టర్లకు గౌరవ వేతనాలు ఇచ్చాం.. ఇవన్నీ మేమే చేశాం.. మీరేమైనా చేశారా..?? వాస్తవాలను గుర్తించాలని వైసిపి ఎమ్మెల్సీలను ఉద్దేశించి మైనారిటీ మంత్రి ఫరూక్ ఘాటుగా హితవు పలికారు.ప్రస్తుత ఏడాదిలో 86,000 కు పైగా దరఖాస్తులు రుణాల కోసం వచ్చాయని,19,790 మంది లబ్ధిదారులను అర్హులుగా గుర్తించడం జరిగిందని, ఆర్థిక ఇబ్బందులను అధిగమించి అందరికీ రుణాలు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి ఫరూక్ స్పష్టం చేశారు



## కొత్త స్మార్ట్ రేషన్ ఈపాస్ మిషన్ పంపిణీ

**-రేషన్ పంపిణీ సజావుగా జరగాలి**

**- సి.ఎస్.డి.టి ప్రశాంత్ కుమార్**

**డుంబ్రిగూడ, జయజయహే**

ప్రభుత్వం రేషన్ పంపిణీలో నూతన ఒరవడి కొరకు అమలు చేసిన కార్యక్రమను ఉద్దేశించి కొత్త రేషన్ ఈ పాస్ మెషిన్లు అల్లూరి జిల్లా కలెక్టర్ ఆఫీసు నందు జిల్లా పౌరసరఫరాల శాఖ డిప్యూటీ తహశీల్దార్ ప్రశాంత్ కుమార్ చేతుల మీదుగా పంపిణీ నిర్వహించారు. డుంబ్రిగూడ మండలంతో పాటుగా మిగిలిన మండలలో గల రేషన్ దుకాణాలకు అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఆఫీస్ నందు కొత్త రేషన్ ఈ పాస్ మిషిన్లు పంపిణీ చేశారు. ఈ రేషన్ ఈ పాస్ మిషన్ యొక్క ముఖ్య ఉద్దేశాన్ని గూర్చి ప్రముఖ పౌరసరఫరాల శాఖ డిప్యూటీ తాసిల్దార్ ప్రశాంత్ మాట్లాడుతూ..రేషన్ పంపిణీ సజావుగా ఎటువంటి ఆలస్యం జరగకుండా లబ్ధిదారులకు సాంకేతికంగా అక్రమాలు జరక్కుండా పంపిణీ చేయవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా డిప్యూటీ తహశీల్దార్ ప్రశాంత్ తో పాటు ఉమ్మడి జిల్లా విశాఖపట్నం విజన్ టేక్ టెక్నీషియన్ సోమేశ్ కుమార్, అల్లూరి జిల్లా టెక్నీషియన్ మహేశ్వరరావు, డుంబ్రిగూడ మండల సేల్స్ మెన్లు,డీలర్లు,ఎస్.హెచ్.జీ లు పాల్గొన్నారు.

## తాచేరు కాజ్వే వద్ద విద్యార్థి గల్లంతు

**బుచ్చయ్యపేట, జయ జయహే**



విజయరామరాజుపేట తాచేరు కాజ్వే వద్ద 8వ తరగతి విద్యార్థి గల్లంతయ్యాడు.ఇదే గ్రామానికి చెందిన ఆడారి రోహిత్ సరదాగా కాజ్వే వద్దకు వెళ్ళాడు.కాలి చెప్పు జారిపోవడంతో నదిలోకి దిగి గల్లంతయ్యాడు.విద్యార్థి కోసం పోలీసులు,ఫైర్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని గాలిస్తున్నారు. గాలింపు చర్యలకు వర్షం అంతరాయం కలిగించింది. 40 రోజుల క్రితమే భారీ వర్షాలకు ఈ కాజ్వే కొట్టుకుపోయింది. రానున్న కాలంలో ఈ నది ప్రవాహంలో ఎన్ని ప్రాణాలు బలి అవుతాయోనాని స్థానిక భయభ్రాంతులకు గురియవుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు వంతిన నిర్మాణం చేపట్టి ప్రజలు ప్రాణాలు కాపాడాలని కోరుకుంటున్నారు.



## 42 కేజీలు గంజాయి పట్టివేత

**బుచ్చయ్య పేట, జయజయహే**

బుచ్చయ్యపేట గ్రామ చెరుకు కాటా వద్ద పాడేరు ఏజెన్సీ నుండి కేరళకు గంజాయిని తరలిస్తున్న ఇద్దరు వ్యక్తులును బుచ్చయ్యపేట పోలీసులు పట్టుకున్నారు, ఈ సందర్భంగా బుచ్చయ్య పేట యస్ ఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ ముందుస్తు సమాచారం తో మాటు వేసి పాడేరు నుండి ఆటో లో వస్తున్న వారి వద్ద నుండి సుమారు 42 కేజీల గంజాయి, రెండు మొబైల్స్ ఫోన్స్, ఒక ఆటోను సిజ్ చేసి, వారిపై గంజాయి కేసు కట్టి, రిమాండ్ నిమిత్తం చోడవరం కోర్టు కు హాజరు పరచటం జరిగిదని ఆయన తెలిపారు. గంజాయి అక్రమణ చేసిన వారిపై కఠినంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరిచారు.



## ఎఎన్ఎంపై దాడి చేసిన నిందితులను తక్షణమే అరెస్టు చేయాలి

**మానవహక్కుల వేదిక డిమాండ్**

**పడమటిపాలెం, జయజయహే**

పిహెచ్సిలో విధులు నిర్వహిస్తున్న ఎ ఎన్ ఎం కందికట్ల రత్నకుమారిపై జరిగిన దాడి విషయమై ఐదుగురు సభ్యుల మానవ హక్కుల వేదిక బృందం గ్రామంలో నిజ నిర్ధారణ చేపట్టింది. దాడికి పాల్పడిన నిందితులు రేకపల్లి దొరబాబు, అడబాల వెంకట నాగ సత్యవతిలను అరెస్టు చేయడంలో పోలీసులు తాత్సారం చేస్తున్నారని,నిందితులకు స్థానిక జనసేన రాజకీయ నాయకుల అండదండలుండడమే దీనికి కారణమని వేదిక ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు మహమ్మద్ ఇక్బాల్ అన్నారు. పదిహేడేళ్ల సర్వీసున్న ఎ ఎన్ ఎం విధి నిర్వహణ లో భాగంగానే దీపిక చంటి బిడ్డకి వయసుకి తగినట్లుగా వేయాల్సిన వాక్సిన్లు వేశారు. అయితే దానిలో ఒక వాక్సిన్ తాము ముందే వేయించుకున్నామని, ఇప్పుడు మళ్లీ ఎందుకు వేశారు అని వాగ్వివాదానికి దిగి గొడవ పెట్టుకున్నారు, తదుపరి దాడి చేసి కులం పేరుతో దూషించడమే కాకుండా చాలా అవమానకరంగా ప్రవర్తించారు. అక్కడే ఉన్న ఆశా కార్యకర్తలు, వేరే పిల్లల తల్లిదండ్రులు వారిని ఆపడానికి ప్రయత్నించారు. అయితే నిందితులు వారిపై కూడా దాడికి పాల్పడ్డారు. స్థానిక సర్పంచ్ కు, తన పై అధికారులకు విషయం తెలియచేసిన తదుపరి రోజు మలికిపురం పోలీసు స్టేషన్ లో బాధితురాలు ఫిర్యాదు చేసారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. అయితే ఇంతవరకు నిందితులను అరెస్టు చేయలేదు. ఈ లోపు జనసేన నాయకులు, కార్యకర్తలు బాధితురాలే విధి నిర్వహణ లో నిర్లక్ష్యంగా వ్యవహరించారని దానితో చంటిబిడ్డ అస్వస్థతకు గురైందని తప్పుడు ప్రచారం చేస్తున్నారు అని ఆయన ఆరోపించారు.వీరిపై కూడా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వై రాజేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎ రవి, జిల్లా అధ్యక్షులు ఎం ఇక్బాల్, జిల్లా కార్యవర్గ సభ్యులు ముత్యాల శ్రీనివాసరావు, పెయ్యల సత్యనారాయణ పాల్గొన్నారు.



## పేదలకు దుప్పట్లు పంపిణీ

**చోడవరం, జయజయహే**

విసిఐ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఇంటర్నేషనల్ ప్రెసెంట్ ఆదేశాల మేరకు మంగళవారం చోడవరం వాసవి కన్యకా పరమేశ్వరి గుడిలో 50 మంది పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఐఇసి అధికారి కలగర్ల శేషు , వైస్ గవర్నర్ పసుమర్తి మల్లికి, పూసర్ల రమణమూర్తి , ఆర్ఎస్ పసుమర్తి అశోక్ , జెడ్ సి సీమ కుర్తి ఉషశ్రీ, ఆర్ఎస్ సీమకుర్తి ప్రభాకర్ , వాసవి క్లబ్ ప్రెసిడెంట్ పసుమర్తి లక్ష్మణ్ , సెక్రటరీ వరద కామరాజు , ట్రెజరర్ కొల్లు శ్రీనివాసరావు , వనితా క్లబ్ ప్రెసిడెంట్ పసుమర్తి తులసి , సెక్రటరీ పసుమర్తి జానకి , ట్రెజరర్ కొల్లూరు కనకమహాలక్ష్మి క్లబ్ సభ్యులు ,వనిత క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



## ఘనంగా దుర్గమ్మ ఘటాలు, సారె ఊరేగింపు

**అచ్యుతాపురం, జయజయహే**

మండలంలో ఎం జగన్నాధపురం గ్రామంలో ఏనుగు కొండపై కొలువున్న దుర్గమ్మ అమ్మవారి ఘటాలు, సారె ఊరేగింపు కార్యక్రమం ఘనంగా జరిగింది. గరగలు పసుపు, కుంకుమ, గాజులు, చీరలు, స్వీట్లు మొదలైనవి మహిళలు తలపై పెట్టుకొని దుర్గాదేవి భక్తి గీతాలు ఆలపిస్తూ మంగళ వాయిద్యాలు కోలాట ప్రదర్శనలతో గ్రామంలో ఊరేగింపు నిర్వహించి అమ్మవారికి సమర్పించారు. అనంతరం మధ్యాహ్నం భారీ అన్న సమారాధన ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భవానీ భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి





**ప్రభుత్వ హాస్పిటల్ లో మెరుగైన వైద్యం**

**సర్పంచ్ కిల్లో మోస్య**

**అనంతగిరి, జయ జయహే:**

స్వస్త్ నారి శ్వాసక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం టోకూరు గ్రామ సచివాలయంలో ఘనంగా డాక్టర్ జాహ్నవి, స్థానిక సర్పంచ్ కిల్లో మోష్య ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ప్రతి ఇంటిలో స్త్రీ ఆరోగ్యాంగా ఉంటే ఆ కుటుంబం బలంగా ఉంటుందని కేంద్ర ప్రభుత్వం వారి ఆదేశాలతో మన రాష్ట్రంలో మొత్తంగా ఈ ఆరోగ్య శిభిరం జరుగుచున్నాయి. ముఖ్యంగా క్యాంపులో గర్భిణీ స్త్రీ ను ఎర్లీ నమోదుతో పాటు హెమోగ్లోబి, బ్రెస్ట్ క్యాన్సర్, టీబీ, డైబెటీస్, ఓరల్ కాన్సల్, సికెల్ సెల్ అనేమియా, బ్లడ్ డొనేట్, పిల్లకు టీకాలు, హైపరటెన్షన్,కేట్రాక్ట్, గర్భిణీ స్త్రీ చెకప్,పిఎంజెఏవై ( ప్రధానమంత్రి జనని ఆరోగ్య యోజన )క్రింద నమోదు మొదలైన కార్యక్రమాలు నిర్వహించారు, అందుబాటులో అన్ని రకాల పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని, ప్రభుత్వ ఆసుపత్రిలో మంచి వైద్యం అందుబాటులో ఉందని, తన తండ్రికి గవర్నమెంట్ ఆసుపత్రి వైద్యంతో ఉపశమనం అయ్యిందని స్థానిక సర్పంచ్ కిల్లో మోసియా వివరించారు. న్యూట్రిషన్ అయిన మంచి ఆహారం పోషకాలతో కూడిన మంచి ఆహారం తీసుకోవాలని డాక్టర్. జాహ్నవి పజలకు వివరించారు. మహిళలు తీసుకోవలసిన జాగ్రత్తలు కుటుంబంను బలంగా ఉండెలా చెయ్యాలని ఈ కార్యక్రమం ఉద్దేశ్యం మొండిబారిన కేసులను పై పెద్దాసుపత్రికి తరలించటం జరుగుతుందని తెలిపారు, మొత్తం ఔట్ పేషెంట్ 93 నమోదు కాగా సున్నా వయస్సు నుండి స్త్రీ పురుషులకు ప్రతేకంగా ప్రాథమిక స్క్రీనింగ్ జరిగింది. ఈ కార్యక్రమంలో వైద్యురాలు జాహ్నవి, సర్పంచ్ ఎస్. మోసియా, ఎంపీహెచ్ఓ సింహాచలం, టీబీ సూపెర్వైసర్, ఎంఎల్ హెచ్పి హారిక, ఏఎన్ఎం సంధ్య రాణి, ఎం ఎల్ హెచ్ పి రజని, హెచ్.ఏ మేల్ రాము, సింహాచలం, ఆశావర్కర్స్ అంగన్వాడి కార్యకర్తలు, సిబ్బంది,సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## మహిళ ఆరోగ్య వైద్య శిబిరానికి విశేష స్పందన

**151 మందికి వైద్య పరీక్షలు**

**దేవరాపల్లి, జయజయహే**

మండలంలోని నాగయ్యపేట గ్రామంలో మహిళా ఆరోగ్య వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. స్వస్తి నారి స్వసక్తి అభియాన్ మెడికల్ ప్రోగ్రాం ను మండలంలోని నాగయ్యపేట దేవరాపల్లి పిహెచ్సి వైద్యాధికారి వనజ, ఆయుష్ వైద్యాధికారి గ్రీష్మ 151 మంది రోగులకు వైద్య పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఇందులో గర్భిణీలకు, కిషోర్ బాలికలకు ఆరోగ్యాన్ని పరిశీలించారు. గుండె జబ్బులు, నోటి క్యాన్సర్, మధుమేహం, గర్భాశయం క్యాన్సర్ వంటి సమస్యలకు తగిన వైద్య సలహాలు చికిత్సలు అందించారు. రక్తహీనత, సికిల్ సెల్ అనీమియా, హిమోగ్లోబిన్ పరీక్షలు చేశారు. అదేవిధంగా పోషకాహారం పై అవగాహన, ఆయుర్వేద వైద్య సేవలను అందించారు. ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ ఎం. ఆనంద్, సూపర్వైజర్ జి. కె పుష్పరాజు, అంగన్వాడి, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మానవ అక్రమ రవాణా నిర్మూలనపై ప్రత్యేక దృష్టి

**-మహిళ లైంగిక వేధింపులపై మహిళ వెల్ఫేర్ సొసైటీ ప్రత్యేక దృష్టి**

**-మహిళా వెల్ఫేర్ సొసైటీ సెక్రటరీ ఏ పద్మ వెల్లడి**

**-గిరిజన గ్రామాలకు మౌలిక సదుపాయాలు కల్పించడమే ధ్యేయం**

**మక్కువ, జయజయహే**



మానవ అక్రమ రవాణా నిర్మూలనే లక్ష్యంగా మహిళ వెల్ఫేర్ సొసైటీ నిరంతరం పనిచేస్తుందని మహిళ వెల్ఫేర్ సొసైటీ సీతానగరం, పార్వతీపురం సెక్రటరీ ఏ పద్మ తెలిపారు. మంగళవారం నాడు పార్వతీపురం మన్యం జిల్లా , మక్కువ మండలం , దెబ్బ గడ్డ గ్రామపంచాయతీ విజయరాంపురం గిరిజన గ్రామంలో గిరిజన అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మానవ అక్రమ రవాణా పై తమ సంస్థ ఆధ్వర్యంలో ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్టు ఆమె స్పష్టం చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన విశ్రాంతి ఇరిగేషన్ ఉద్యోగి చుక్క చినబాబు మాట్లాడుతూ.. గిరిశిఖర గ్రామాల ప్రజలకు మౌలిక సౌకర్యాలు కల్పన , ఆర్థికపురోభివృద్ధి లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. పార్వతీపురం మన్యం జిల్లా మక్కువ మండలంలోని దబ్బగెడ్డ పంచాయతీలోని పరిధిలోగల విజయరాంపురం గిరిజన గ్రామంలో మహిళా వెల్ఫేర్ సొసైటీ సెక్రటరీ ఏ పద్మ ఆధ్వర్యంలో మన్యం జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ, టాటా కంపెనీ వారి సౌజన్యంతో గిరిజనులతో అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథులు మాట్లాడారు.. ఈ మధ్య కాలంలో మహిళలుపై జరుగుతున్న అరాచకాలు, అక్రమ రవాణాలు, బాల్య వివాహాలు నిర్మూలన, బడి ఈడు పిల్లలను గుర్తించి వారిని, పనులకు పంపించకుండా చదివించేలా తమ సంస్థ ద్వారా అవగాహన విక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. గిరిజన గ్రామాల్లో సీజనల్ వ్యాధులుపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై తగ సూచనలు సహాయం అందించారు. గిరిజనులు ఆహారపు అలవాట్లులో పోషక ఆహారంపై శ్రద్ధ కనబరచాలని సూచించారు. గిరిజన గ్రామాల్లో అధిక శాతం మంది త్రాగుడుకి బానిసలుగా మారుతున్నారు. అలాంటి వారిని సక్రమమైన మార్గంలో నడిపించేందుకు మనమందరం కృషి చేయాలన్నారు. సేంద్రియ వ్యవసాయం పద్ధతిలో పంటలు పండిస్తూ పోషకాహారంతో కూడిన వంటకాలు భుజించాలని వారు సూచించారు. ప్రతి ఒక్కరూ శుభ్రత పరిశుభ్రత తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఆహారపు అలవాట్లలో భాగంగా తప్పకుండా మరిగించిన నీటిని సేవించాలని సూచించారు. అనంతరం రెడ్ క్రాస్ సోసైటీ చైర్మన్ మంచిపల్లి శ్రీరామ్ సోజన్యంతో దోమ తెరలు, కార్పటర్ల్ గిరిజనులకు పంపిణీ చేసారు. మహిళా వెల్ఫేర్ సొసైటీ గుంజి ఫౌండేషన్ వారి సహకారంతో ఈ నెల 530 గిరిజన కుటుంబాలకు బట్టలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో గిరిజనులు గిరిజన నాయకులు పాల్గొన్నారు.



## వేములవాడ రాజన్న ఆలయంలో ఈవో కార్యాలయం భీమేశ్వర సదన్‌కు తాత్కాలిక మార్పు

**వేములవాడ టౌన్, జయజయహే**

శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం ప్రధాన ఆలయ విస్తరణ పనుల్లో భాగంగా అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్న నేపథ్యంలో, ఆలయంలోని కార్యాలయాలను తాత్కాలికంగా భీమేశ్వర సదన్‌కు మార్చారు. ఈ రోజు ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (ఈవో) కార్యాలయం కూడా భీమేశ్వర సదన్‌కు మార్చబడింది. ఈవో కార్యాలయంతో సహా ఇంజనీరింగ్, గణాంక, పరిపాలన, లీజుల విభాగాలు మరియు ఇతర విభాగాలు భీమేశ్వర సదన్‌కు తాత్కాలికంగా మార్చబడ్డాయి. నూతనంగా ఏర్పాటు చేసిన ఈవో కార్యాలయంలో అర్చకులు పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ మార్పు ఆలయ విస్తరణ పనులు పూర్తయ్యే వరకు కొనసాగనుంది, తద్వారా ఆలయ పరిపాలన సజావుగా కొనసాగుతుందని అధికారులు తెలిపారు.





## రాజన్న ఆలయంలో అయ్యవార్ల చేతివాటం

**అరటిపండుకు ఓ లెక్క ఆపిల్ పండుకు ఓ లెక్క..**

**మాకుంది దక్షిణాల తిక్క..**

**వేములవాడ టౌన్, జయజయహే**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో అక్రమ అర్జనకు అలవాటు పడిన అయ్యవారు భక్తులను కించపరుస్తున్న వైనం.. 1500 రూపాయలు పెట్టి కళ్యాణం టికెట్ కొనుక్కొని అలాగే వెయ్యి రూపాయలు పెట్టి అన్న పూజ టికెట్టు కొనుక్కొని వస్తున్న భక్తులకు అయ్యగార్ల తీరు చూసి మండిపడుతున్నారు. మనీ ఉంటే మారాజు లేకుంటే పోరాదు అన్న చందంగా అయ్యవారు ప్రవర్తించడం చూసి భక్తుల ముక్కున వేలేసుకుంటున్నారు. భక్తులు రాజ రాజేశ్వర స్వామికి అరటి పండ్లు సేపును సమర్పించుకుంటూ ఉంటారు. అట్టి పండ్లను లింగంపై నుండి తీసి ఇవ్వడానికి భక్తునుండి డబ్బులు దండుకుంటున్న అయ్యవార్లు అరటిపండుకు ముడుపులే..ఆపిల్ పండుకు ముడుపులే..అంటూ లెక్క కట్టి మరీ దోచు కుంటున్నారు. ఒక భక్తునికి అరటిపండు పెట్టగా చూసి వెనక ఉన్న భక్తుడు అయ్యవారు నాకు కూడా పెట్టండి అంటే పండుకో లెక్కుంది నాకు పైసలు తిక్కుంది. అన్నట్టు అయ్య వారు బహటం గానేచెప్పడంతో కంగుతున్న భక్తుడు రాజన్న ఆలయంలో ప్రధాన పూజారులుగా చేసే పంతుల్లకి వేలకు వేలు జీతాలు ఇస్తూ ఉంటారు. వేళల్లో జీతాలు ఇస్తున్న ఈ అక్రమ సంపాదన ఏమిటి అయ్యగారు అని భక్తులు వాపోతున్నారు. రాజన్న వరం ఇచ్చిన పూజారి కరుణించడం లేదు అంటే ఇదేనేమో దండిగా దక్షిణ ఇస్తే దండిగా మర్యాద లేకుంటే లేదు. అన్నట్టుగా పూజారులు వివరించడం పై సర్వత్ర విమర్శలు వెలువెత్తు తున్నాయి. వేదాలు చదివిన పండితులే భక్తుల పట్ల ఇలా ప్రవర్తించడం ఏంటని భక్తులు ముక్కున వేలేసుకుంటున్నారు. అయ్యా పంతులు మేము కూడా 1500 రూపాయల టికెట్ చెల్లించి వచ్చినం కదా మీకు దక్షిణ ఇస్తే ఒక లెక్క ఇవ్వకుంటే ఒక లెక్క చూడడం ఏంటని ప్రశ్నిస్తున్నారు. అయ్యా పంతులు మీరు వేలల్లో జీతం తీసుకునేది కూడా ఆ భక్తులే సొమ్మేనని మరిచారా ఇకనైనా అక్రమ డబ్బులకు ఆశపడకుండా భక్తులను ఇబ్బందులకు గురి చేయకుండా అందర్నీ సమానంగా చూడాలని రాజన్న భక్తులు కోరుతున్నారు. ఈ వ్యవహారంపై ఇకనైనా ఆలయ అధికారులు దృష్టి సారించి ఈ దక్షిణ విషయంలో భక్తులను ఇబ్బంది పెట్టకుండా చూడాలని భక్తులు కోరుతున్నారు.

# పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత





**బిజెపి మండల అధ్యక్షులు సంపరి శివకుమార్**

**కొయ్యూరు, జయజయహే**

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని బిజెపి మండల అధ్యక్షుడు సంపరి శివకుమార్ తెలిపారు. సేవ పక్షోత్సవాల్లో భాగంగా మండలంలోని అంతాడ పంచాయతీ తాటిమానుపాలెం, బంగారంపేట పంచాయతీ గుమ్మళ్ళపాలెం గ్రామాల్లో పార్టీ మండల అధ్యక్షుడు శివకుమార్, ప్రధాన కార్యదర్శి సెగ్గే సన్యాసిరావు ల ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత అని పేర్కొన్నారు. మన ఇళ్ల పరిసరాలతో పాటు, పాఠశాలలో దేవాలయాల చుట్టూ పరిశుభ్రత పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమాల్లో బిజెపి కార్యకర్తలు ఆర్ఎస్ఎస్ సంఘ సభ్యులు మహిళలు యువత పాల్గొన్నారు.



## మహిళల ఆరోగ్యమే ప్రభుత్వ ధ్యేయం: సర్పంచ్ శ్రీనివాస్

**అచ్యుతాపురం, జయజయహే**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల సంపూర్ణ ఆరోగ్యమే ధ్యేయంగా పని చేస్తున్నాయని వెదురువాడ సర్పంచ్ కొయ్య శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం స్వస్థ్ నారీసశక్త్ పరివార్ అభియాస్ అనే కార్యక్రమం నిర్వహించారు. గర్భిణులు, వృద్ధులకు వివిధ పరీక్షల నిర్వహించి అవసరమైన మందులు ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్టూరు సర్పంచ్ రమేష్ బాబు, పూడి ఆర్ఆర్ కాలనీ సర్పంచ్ వాసు, గొర్లె ధర్మవరం సర్పంచ్ అశ్విని నూకరాజు, వెదురువాడ ఉప సర్పంచ్ రాజేష్ వర్మ, టిడిపి సీనియర్ నాయకులు కొయ్య మహాలక్ష్మి నాయుడు, వైద్య అధికారులు శ్రావ్య ఆశా వర్కర్లు అంగన్వాడీ టీచర్స్, తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రిని కలిసిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

**వేములవాడ,జయజయహే**

రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి కూడా ఆయనతో కలిసి ఉన్నారు. విప్ ఆది శ్రీనివాస్ శృంగేరి పర్యటన విషయాలు, జిల్లాలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన అభివృద్ధి పనులు తదితర అంశాలను ముఖ్యమంత్రికి వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపిస్తానని విప్ కి హామీ ఇచ్చినట్లు సమాచారం.



## హత్యకేసు చేదించిన పోలీసులు, ఇద్దరు అరెస్ట్, ఒకరు పరారీ

**భూమి వివాదమే రమేష్ హత్యకు దారితీసింది**

**వేములవాడ టౌన్, జయజయహే**

ఇటీవల వేములవాడలో చోటుచేసుకున్న దారుణ హత్యకేసును పోలీసులు చేదించారు. భూమి వివాదం నేపథ్యంగా సిరిగిరి రమేష్‌ను పథకం ప్రకారం హత్య చేసినట్లు దర్యాప్తులో బయటపడింది. పోలీసుల వివరాల ప్రకారం..చందుర్తిలో గల భూమిని ఎస్సీ కార్పొరేషన్ లోన్ పై పెట్రోల్ బంక్ కోసం సిరిగిరి రమేష్ పేరుతో భూమి రిజిస్ట్రేషన్ చేసిన చిర్రం రవి, తరువాత భూమి తిరిగి ఇవ్వకపోవడంతో వివాదం తలెత్తింది. ఈ నేపథ్యంలో భూమి తనకు దక్కాలనే ఉద్దేశంతో చిర్రం రవి, ఎద్దండి వెంకటేష్ మరియు అలా వంశీలకు సూపరి ఇచ్చి రమేష్‌ను హత్య చేయాలని పథకం వేశారు. సెప్టెంబర్ 19న రాత్రి 8 గంటల సమయంలో పెద్దూరు సబ్ స్టేషన్ సమీపంలో కారు ఆపి, అందులో నిద్రిస్తున్న రమేష్‌ను అలా వంశీ కాళ్లు పట్టుకోగా, చిర్రం రవి వెనుక సీట్లో కూర్చొని గట్టిగా పట్టుకున్నాడు. డ్రైవర్ సీటులో కూర్చున్న ఎద్దండి వెంకటేష్ కత్తితో రమేష్ గొంతు, ఛాతిపై పలు సార్లు పొడిచి అక్కడికక్కడే హత్య చేశాడు. అనంతరం శవాన్ని వేములవాడ నంది కమాన్ సమీపంలోని నందీశ్వర టౌన్‌షిప్ వెంచర్‌లో వదిలిపెట్టారు. పోలీసులు వెంటాడుతారనే భయంతో పరారవుతుండగా, వేములవాడ పట్టణంలోని సాయిరక్ష దాబా సమీపంలో ఎద్దండి వెంకటేష్, అలా వంశీలను పోలీసులు పట్టుకొని, వారి వద్ద నుండి ఇన్నోవా కారు, ఒక మొబైల్ ఫోన్, హత్యకు ఉపయోగించిన కత్తిని స్వాధీనం చేసుకున్నారు. నిందితులను రిమాండ్‌కు తరలించారు. ప్రస్తుతం మాస్టర్ మైండ్ ఉపయోగించిన చిర్రం రవి పరారీగా ఉండగా, ఆయన కోసం పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారని అదనపు పోలీస్ సూపరింటెండెంట్ శేషాద్రిని రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

# డా.వంపూరు గంగులయ్య ప్రమాణ స్వీకారోత్సవం






**విజయవాడ, జయజయహే**

ఆంధ్రప్రదేశ్ జానపద కళలు, సృజనాత్మకత అకాడమీ చైర్మన్ గా డాక్టర్ వంపూరు గంగులయ్య ప్రమాణ స్వీకారోత్సవం విజయవాడలోని పున్నమిఘాట్ వద్ద ఉన్న బెరంపార్క్ ఏపీ టూరిజం కన్వెన్షన్ హాల్ లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ పర్యాటక, సినిమాటోగ్రఫీ సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఆయన సమక్షంలోనే గంగులయ్య ప్రమాణ స్వీకారోత్సవం వేడుకగా జరిగింది. ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ విశాఖ రూరల్ జిల్లా అధ్యక్షులు, పెందుర్తి శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు రంపచోడవరం శాసనసభ్యులు మిరియాల శిరీష జనసేన పార్టీ పాడేరు, అరకు, రంపచోడవరం, శ్రీకాకుళం, మన్యం పార్వతిపురం జిల్లాల నుంచి అత్యధిక సంఖ్యలో కార్యకర్తలు నాయకులు హాజరయ్యారు. ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ....

### రాజమండ్రిలో డ్రామా స్కూల్ ఏర్పాటు చేస్తాం

ఆంధ్రప్రదేశ్ లో కళలకు పునర్జీవం తీసుకొస్తామని ఆ బాధ్యతను కూటమి ప్రభుత్వం తీసుకుంటుందని మంత్రి కందుల దుర్గేష్ పేర్కొన్నారు. రాజమండ్రి వేదికగా డ్రామా స్కూలు స్థాపిస్తామని దానికి సంబంధించిన చర్చలు ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వంతో జరుగుతున్నాయన్నారు. ఇది మాత్రమే కాకుండా కళాకారులకు ప్రత్యేకమైన పెన్షన్ ఇచ్చే కార్యక్రమం ప్రభుత్వం ప్రస్తుతం ఆలోచన చేస్తుందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తో ఈ విషయం



చర్చించినట్లు సభ వేదికగా ఆయన వెల్లడించారు. గత ప్రభుత్వంలో కళారంగాన్ని పూర్తిగా విస్మరించిందని అందుకే ఈ రంగంలో ఉన్నవారిని ఉత్సాహానికి గురయ్యారన్నారు. అనేకమంది నిపుణులు ఈ రంగంలో ఉన్న వారికి ప్రోత్సాహం లేకపోవడంతో జీవించే వాళ్ళ బతుకుతున్నారన్నారు. వారందరికీ అవకాశాలు కల్పించేలా ప్రభుత్వం కార్యాచరణ చేస్తుందని తెలిపారు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కళా రంగం నుంచి వచ్చారని ఆ రంగానికి పూర్వ వైభవం తీసుకొచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు.

### అరకులో అందరూ మెచ్చేలా

### జానపద కళల ప్రదర్శన చేపట్టాలి

జానపద కళలలో పురోభివృద్ధి కోసం మంత్రి కందుల దుర్గేష్ అడుగుజాడల్లో తాను నడుస్తానని అరకు వేదికగా జానపద కళలకు సంబంధించిన అతి పెద్ద ప్రదర్శన చేపట్టాలని ఆయన కోరారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ని ఒప్పించే బాధ్యతను మంత్రి తీసుకోవాలన్నారు. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అడుగుజాడల్లో నడిచినందుకు తన జీవితంలో ఈ ఎన్నడూ లభించని గౌరవం ఈరోజు దక్కిందన్నారు. ఈ సందర్భంగా తనకి గౌరవం ఇచ్చిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి తన ప్రతిపాదన ఇచ్చిన వెంటనే ఆమోదించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ఈ సందర్భంగా ఆయన ధన్యవాదాలు తెలిపారు. మంత్రి దుర్గేష్ సినిమా ఆటోగ్రాఫీ సాంస్కృతిక శాఖ కావడం మన అందరి అదృష్టమని అందుకే ఈరోజు కొందరైనా కళాకారులు ముందుకు వచ్చి తమ కలలను ప్రదర్శించి వీటికి జీవం పోయాలని ఆలోచన చేస్తున్నారన్నారు. కళాకారుల ఆలోచనకు తగ్గట్టు రాష్ట్రంలో జానపద కళలు అభివృద్ధి చేసుకుంటూ వారి సమస్యలను పరిష్కరించుకుంటూ రాష్ట్రంలో సినిమా రంగాన్ని మరింత అభివృద్ధి పరిచే విధంగా చర్యలు తీసుకుంటామని ఇది మంత్రివర్యులు సహకారంతో ముందుకు నడుస్తామని అన్నారు. తనకిచ్చిన ఈ గౌరవం యావత్ ఆదివాసి జాతికించిన గౌరవంగా భావిస్తున్నామని ఆయన తెలిపారు. గిరిజనలంటే పవన్ కళ్యాణ్‌కి అత్యంత అభిమానమని అందుకే గిరిజన ప్రాంత అభివృద్ధి కోసం ఒకేసారి 1000 కోట్ల అభివృద్ధికి నిధులు కేటాయించారన్నారు. గిరిజన సాంప్రదాయాలన్నా కట్టుబాట్లు అన్న పవన్ కళ్యాణ్ కి అమితమైన గౌరవం అని అందుకే ఎవరికి గుర్తు లేకపోయినా ఇటీవల మాడగడ గ్రామంలో నిర్వహించే పోరబ్ పండగకు కూడా ఆయన విచ్చేయాలని ఆలోచన చేశారన్నారు. గిరిజనులు అంటే ఎంత ఇష్టమో తెలిపేందుకు ఇది ఒకటే సాక్ష్యం అన్నారు.

# కైకలూరులో బాధితులనే పోలీసులు, రాజకీయ నాయకులు వేధింపులకు గురిచేయడం అన్యాయం!

**మానవహక్కుల వేదిక జిల్లా అధ్యక్షుడు - ఇక్బాల్!**

**కైకలూరు, జయజయహే**

కైకలూరు దాన గూడెం లో దాడికి గురైన దళితుల్ని మానవ హక్కుల వేదిక బృందం కలిసి నిజనిర్ధారణ చేసింది. 5-9-25న వినాయక నిమజ్జన ఊరేగింపు అనంతరం స్థానిక కాపు యువకులు డాన్స్ చేస్తున్న సమయంలో రేషన్ షాప్ కి వెళుతున్న దళిత యువకుడు పైఎద్దు అజయ్ (19) తను నడుపుతున్న వాహనం హారన్ మ్రోగించాడని, కుల దరహంకారంతో ఒకేసారి అతని పై దాడిచేసి చాకుతో డొక్కలో పొడిచారు. వెంటనే అతనిని రక్షించుకోడానికి ప్రయత్నం చేసిన అతని తల్లి, అక్కలను జుట్టు పట్టుకొని వంగదీసి కొడుతూ అసభ్య పదాలతో, తీవ్రంగా దుర్భాషలాడారు. అక్కడే ఉన్న పోలీసుల లాఠీలను లాక్కుని వారిని చితకబాదారు. స్థానిక దళితులపై కూడా విరుచుకుపడ్డారు. ఈ దాడి స్థానిక జనసేన నాయకుడు కొల్లి వరప్రసాద్ (బాబి) నాయకత్వంలో జరిగింది. పోలీసులు అక్కడే ఉండి కూడా అడ్డుకోలేకపోయారు. దాడి చేసిన వారిలో తులసి శివ, తులసి స్వర్ణ, పోతునూరి బాలు, మెకానిక్ శివ, తోట కార్తీక్, పిచికల రాజేష్, కొల్లి బాబి ఉ



న్నారు. గాయపడిన అజయ్ ని ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్చారు. ఇప్పుడిప్పుడే కోలుకుంటున్నాడు. ఈ సంఘటనలో స్థానిక ఎం. ఎల్. ఎ, దాడికి పాల్పడ్డ వాళ్లకి అండగా ఉండి, ఈ కేసును ప్రక్క దారి పట్టించడానికి ప్రయత్నం చేస్తున్నాడు అని ఇక్బాల్ ఆరోపించారు. అజయ్ సోదరుడు భరత్ కుమార్ పై అతని స్నేహితురాలైన మండవిల్లికి చెందిన యువతిని బెదిరించి ఫిర్యాదు వ్రాయించి, రేప్ చేయడానికి ప్రయత్నం చేసాడని కేసు నమోదుచేసి అరెస్ట్ చేయించారనీ దాడి కేసు ఉపసంహరించుకుంటే ఆ కేసు తొలగిస్తామని కుట్ర పూరితంగా వ్యూహం రచించారనీ స్థానిక ఎం. ఎల్. ఏ, దీనికి మద్దతుగా ఉండడంతో దాడి కేసును బలహీన పరిచే ప్రయత్నాలు జరుగుతున్నాయనీ ఆయన ఆరోపించారు. ఈ ఘటనపై రాష్ట్ర వ్యాప్తంగా దళితులు ఆందోళన చేస్తున్నా, ప్రభుత్వం ఇంతవరకు ఏమీ మాట్లాడకపోవడం దుర్మార్గమని ,ఇటీవల దళితులపై దాడులు తీవ్రంగా జరుగుతున్నా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం, దళితుల పట్ల వివక్ష చూపడమేనని ఆయన అభిప్రాయ పడ్డారు. ఈ ఘటనలో బాధిత దళితులకు న్యాయం చేయాలనీ, వారికి వెంటనే ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని, నిందితులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ఈ కేసు విచారణ జిల్లా కలెక్టర్ పర్యవేక్షణలో జరగాలని వారు డిమాండ్ చేసారు. దళిత యువకులపై రౌడీషీట్ ఓపెన్ చేస్తామని బెదిరిస్తున్న అధికారులపై విచారణ చేయాలనీ బెదిరింపులకు గురిచేసే వారిపై ఎస్. సి. ఎస్. టి చట్టం ప్రకారం కేసు నమోదు చేయాలని దళితులకు రేషన్, త్రాగు నీరు ఏర్పాటు చేయాలనీ వేదిక డిమాండ్ చేస్తోంది. ఈ బృందం లో మానవహక్కుల వేదిక ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షులు మహమ్మద్ ఇక్బాల్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఎ. రవి, రాష్ట్ర ముత్యాల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# స్వర్గీయ కిడారి సర్వేశ్వరరావుకు ఘన నివాళి





**-రక్తదాన శిబిరం ఏర్పాటు**

**-కిడారి ఆశయ సాధనకు కృషి చేస్తాం**

**-రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్**

**పాడేరు, జయజయహే:**

అల్లూరి సీతారామరాజు జిల్లా కేంద్రం పాడేరు కిడారి ఘట్ వద్ద రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో 7వ వర్ధంతి జరిగింది ఈ సందర్భంగా రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ ఘన నివాళి అర్పించిన అనంతరం ఉచిత రక్తదాన శిభిరం ఏర్పాటు చేయడం జరిగింది తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు కుటుంబ సభ్యులు నివాళి అర్పించిన అనంతరం రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో ఎనలేని సేవలు అందించిన గొప్ప నాయకుడని అరకు నియోజకవర్గం పరిధిలో ఆయన చేసిన అభివృద్ధి మరువలేనిదని మారుమూల గ్రామంలో రోడ్డు, డ్రైనేజీ సీసీ రోడ్డు మంచినీటి సదుపాయాలు కల్పించిన ఘనత కిడారి సర్వేశ్వర్రావుదని అభివృద్ధి పథంలో నడిపించడానికి ఎనలేని కృషి చేసిన గొప్ప నాయకుడని కిడారి సర్వేశ్వర్రావు ఆశయాలను అమలు పరచడానికి తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని రాష్ట్ర జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు ఈ కార్యక్రమంలో పాడేరు మాజీ ఎమ్మెల్యే గిడ్డి ఈశ్వరి,బీజేపీ సీనియర్ నాయకుడు పాంగి రాజారావు,బాకూరు సర్పంచ్ బాకూరు వెంకటరమణ రాజు, మాజీ జడ్పీటీసీ సాగర సుబ్బారావు,మండల అధ్యక్షలు కిల్లో ఆనంద్, శతక బొంజుబాబు, సర్పంచులు పాంగి పాండురంగ స్వామి,పేటెలి దాసుబాబు,తామర్ల సత్యనారాయణ, వనుము లక్ష్మణ్, శివశంకర్, బొంజన్న దొర, కృష్ణారావు,లకే పార్వతమ్మ, ఉషారాణి,అంబిడి జ్ఞాన ప్రకాష్,ఎంపీటీసీ కొమ్మ రమ,మాజీ మండల అధ్యక్షులు తుడుము సుబ్బారావు,శెట్టి బాబురావు, అంటిపర్తి బుజ్జిబాబు, కిల్లో బలరాం,టీడీపీ సీనియర్ నాయకుడు గడ్డంగి రాంమూర్తి, మండల ప్రధాన కార్యదర్శిలు సిర్గం సూర్యకాంతం, తేడాబారికి ఆనంద్,కొంతేరి జగన్త్రాయ్,బొడ్డ శ్యామ్,మాజీ ఎంపీపీ బొర్రా విజయరాణీ,పి ఎ సి ఎస్ చైర్మన్లు నరంజి ప్రసాద్, సామల బాబూజీ, పాంగి సుబ్బారావు మాజీ ఎంపీటీసీ అంబిడి రాంబాబు టీడీపీ నాయకులు మండ్యాగురు స్వామి, పెల్లమల రామలింగం త్రినాధ్,మజ్జి చిన్ని, రామారావు, రవి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



# వెదురు పెంపకం ద్వారా ఉపాధి హామీ శ్రామికులకు లబ్ధి

**ఏపిడి శ్రీనివాస విశ్వనాధ్**

**మారేడుమిల్లి జయజయహే**

ఏజెన్సీ గిరిజన ప్రాంతంలో ఉపాధి హామీ పథకం సహకారంతో వెదురు మొక్కల పెంపకానికి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రాధాన్యత కల్పిస్తున్నాయని భూమి ఉండి ఉపాధి హామీ జాబ్ కార్డు ఉన్నవారు తప్పక ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని రంపచోడవరం, డ్వామా అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ తూతిక శ్రీనివాస విశ్వనాధ్ అన్నారు. మంగళవారం స్థానిక అడిషనల్ ప్రోగ్రాం అధికారి కార్యాలయంలో ఉపాధి, వెలుగు సిబ్బందితో సమీక్షా నిర్వహించి అధికారులు సమాన్వయంతో పనిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా శ్రీనివాస విశ్వనాధ్ మాట్లాడుతూ మారేడుమిల్లి మండలంలో సుమారు 300 ఎకరాలలో 1000 మంది లబ్ధిదారులకు ఉపయోగపడేలా వెదురు మొక్కల పెంపకం చేపట్టడం జరుగుతుందని, ఇప్పటికే కలెక్టర్ దినేష్ కుమార్ ఈ విషయంలో ఆదేశాలు జారిచేసి లబ్ధిదరులను గుర్తించమన్నారని ఏపీడీ శ్రీనివాస విశ్వనాధ్ అన్నారు. సమావేశంలో ఏపీఓ మాణికుమారి, ఏపీఎం డిఆర్డిఏ దుర్గాప్రసాద్, ఉపాధిహామీ, వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# బొడ్డగొందిలో పోషకాహార వారోత్సవాలు

**ముంచంగిపుట్టు, జయజయహే:**

మండలంలో గల జర్రెల పంచాయితీ బొడ్డగొంది. అంగన్వాడీ కేంద్రంలో పోషకాహార వారోత్సవాలను మంగళవారం అంగన్వాడీ టీచర్లు,ఆయాలు నిర్వహించారు. గర్భిణీలకు సీమంతలు నిర్వహించారు.గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు తీసుకోవాల్సిన పోషకారంపై పోషకార సరుకులు, వంటకాలతో డెమోను నిర్వహించారు.అవగాహన కల్పించారు. గర్భిణీలు ప్రసవాలు ఆసుపత్రిలోనే చేసుకోవాలని,ఆరోగ్యసూత్రలు పాటించాలని,ముఖ్యంగా అంగన్వాడీ కేంద్రాలు ద్వారా మంచి పోషక విలువలు ఉన్న ఆహరం తీసుకోవాలని అంగన్వాడీలు కోరారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీలు దేవకి, మల్లీశ్వరి, సరోజిని, శ్రీదేవి, శాంతి, భానుప్రియ, అచ్చమ్మ, లక్ష్మి, మహిళ పోలీసు లావణ్యలు పాల్గొన్నారు.



# పశు సంరక్షణపై రైతులు ప్రత్యేక దృష్టి సారించాలి

**జిల్లా పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ జయరాజ్**

**ముంచంగిపుట్టు, జయజయహే**

పశు సంరక్షణపై రైతులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ (డిడి) డాక్టర్ జయరాజ్ అన్నారు. మండలంలో గల కులబీరు. కుంబిరిపడ,అంటబోంగు, రావిడిపుట్టు తదితర గ్రామాల్లో మంగళవారం పశు సంవర్ధకశాఖ సిబ్బంది గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా పశు సంవర్ధకశాఖ అధికారి డాక్టర్ జయరాజ్ వ్యాక్సినేషన్ ను పరిశీలించారు. గిరిజన రైతులతో మాట్లాడి పశు వులు, మేకలు, గొర్రెలు సంరక్షణ తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 15వ తేది నుంచి వచ్చే నెల 15వ తేది వరకు గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం జరుగుతుందని, టీకాలు వేయడం వలన పాడి పశువుల్లో వ్యాధిని నిరోధించి, పాల ఉత్పత్తిని తగ్గకుండా క్రమబద్ధీకరించవచ్చునని. మగ పశువుల్లో పని సామర్థ్యం తగ్గకుండా. కాపాడవచ్చునని, దూడల్లో మరణాలను నివారించి, ఆరోగ్యంగా ఎదగటానికి ఉపయోగపడుతుందని అన్నారు. ప్రతి రైతు పశు వైద్య సిబ్బందికి సహకారించి, గాలికుంటు వ్యాధి నిరోధక టీకాలు వేయించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కిలగాడ పశువైద్యాధికారి మోక్షరెడ్డి, పశు వైద్య సిబ్బంది వరలక్ష్మి,బుద్ధు, అప్పాలరాజు, వాసుదేవయ్య, పరుశురాం, రాంనాయుడులు పాల్గొన్నారు.

# త్వరలో స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాటు

**రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**

**బీసీ యువతకు ఏటా ఉచిత డీఎస్సీ శిక్షణ**

**ప్రభుత్వ పథకాలపై విస్తృత ప్రచారం చేయండి...**

**స్కోచ్ అవార్డుతో మరింత పెరిగిన బాధ్యత**

**జగన్ బీసీల ద్రోహి : మంత్రి సవిత మండిపాటు**

**మంత్రి సవితను ఘనంగా సత్కరించిన కార్పొరేషన్ చైర్మన్లు**

**అమరావతి, జయజయహే**



జనాభా దామాషా పద్ధతిలో బీసీలకు స్వయం ఉపాధి యూనిట్లు మంజూరు చేయనున్నట్లు రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ప్రతి ఏటా డీఎస్సీ నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందని, దీనికనుగుణంగా బీసీ యువతకు కూడా ఉచిత డీఎస్సీ శిక్షణ ఇవ్వనున్నామని వెల్లడించారు. బీసీ సంక్షేమ శాఖకు ప్రతిష్టాత్మక స్కోచ్ అవార్డు వరించిన నేపథ్యంలో తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో మంత్రి సవితను వివిధ బీసీ సంక్షేమ సంఘాల కార్పొరేషన్ చైర్మన్లు మంగళవారం ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, అన్ని రంగాల్లో వెనుబడి ఉన్న బడుగు, బలహీన వర్గాల ఉన్నతి కోసం అన్న ఎన్టీఆర్ టీడీపీ స్థాపించారన్నారు. ఆయన బాటలో నడుస్తున్న సీఎం చంద్రబాబు కూడా బీసీల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారన్నారు. దీనిలో భాగంగా 16,347 టీచర్ పోస్టుల భర్తీకి కూటమి ప్రభుత్వం నిర్వహించిన మెగా డీఎస్సీ పోటీ పరీక్షల నిమిత్తం బీసీ నిరుద్యోగ యువతకు బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఆన్ లైన్, ఆఫ్ లైన్ ద్వారా ఉచిత శిక్షణ అందజేశామన్నారు. సివిల్ సర్వీసెస్ పోటీ పరీక్షకు కూడా ఉచిత శిక్షణ అందజేశామన్నారు. బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత పోటీ పరీక్షల శిక్షణ సత్ఫలితాలిచ్చిందన్నారు. మెగా డీఎస్సీలో 246 మంది బీసీ బిడ్డలు ఉపాధ్యాయులుగా నియమితులయ్యారన్నారు. మరెంతో మంది ఇతర ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికయ్యారన్నారు. బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అందజేసిన ఉచిత శిక్షణకు గానూ ప్రతిష్టాత్మక స్కోచ్ అవార్డు లభించిందన్నారు.

త్వరలో యూనిట్ల ఏర్పాటు

జనాభా దామాషా పద్ధతి ప్రకారం వెనుకబడిన తరగతులకు స్వయం ఉపాధి యూనిట్లు కేటాయించనున్నట్లు మంత్రి సవిత వెల్లడించారు. ఇటీవల జరిగిన బీసీ మంత్రుల సమావేశంలో ఈ మేరకు నిర్ణయం తీసుకున్నామని, ఇదే విషయం సీఎం చంద్రబాబు దృష్టికి కూడా తీసుకెళ్లామని తెలిపారు.

ఏటా ఉచిత డీఎస్సీ కోచింగ్

ఏటా డీఎస్సీ నిర్వహించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. డీఎస్సీకి సిద్ధమయ్యే బీసీ అభ్యర్థులకు ఉచిత డీఎస్సీ కోచింగ్ అందజేయనున్నామన్నారు. ఇందుకోసం ప్రణాళికులు సైతం సిద్ధం చేశామన్నారు. అన్ని పోటీ పరీక్షలకు కూడా ఉచిత శిక్షణ అందజేయాలని నిర్ణయించామన్నారు. అమరావతిలో అయిదు ఎకరాల్లో బీసీ స్టడీ సర్కిల్ భవనం నిర్మించనున్నామన్నారు.

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళదాం...



సూపర్ సిక్స్ పథకాలతో పాటు ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని సీఎం చంద్రబాబునాయుడు నెరవేర్చుతున్నారని మంత్రి సవిత వెల్లడించారు. తల్లికి వందనం, పెన్షన్ల పెంపు, ఉచితంగా మూడు సిలిండర్లు, ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత ఇసుక అందజేస్తున్నామన్నారు. చేనేతలకు, నాయీ బ్రాహ్మణులకు ఉచిత విద్యుత్ అందజేస్తున్నామన్నారు. మత్స్యకారులకు వేట విరామ సమయంలో ఇచ్చే ఆర్థిక సాయం రూ.10 వేల నుంచి రూ.20 వేలకు పెంచామన్నారు. బీసీల అభ్యున్నతికి అందజేసే పథకాలపై ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు. ప్రభుత్వ పథకాలపై ప్రజల్లో చర్చ జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. బీసీలు ఐక్యంగా ఉంటేనే అభివృద్ధి సాధించగలమన్నారు.

బీసీ ద్రోహి జగన్

అయిదేళ్ల పాలనలో జగన్ అసమర్థ నిర్ణయాల కారణంగా ఎక్కువగా నష్టపోయింది బీసీలేనని మంత్రి సవిత వెల్లడించారు. బీసీలను జగన్ ఓటు బ్యాంకుగా మాత్రమే చూశాడన్నారు. బీసీల ద్రోహి జగన్ అని మంత్రి సవిత మండిపడ్డారు. బీసీల ఆత్మగౌరవం కోసం బీసీ రక్షణ యాక్ట్ రూపొందిస్తున్నామన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 34 శాతం మేర రిజర్వేషన్లు కల్పించడానికి చర్యలు తీసుకుంటున్నామన్నారు. బీసీలంటేనే టీడీపీ అని, టీడీపీ అంటేనే బీసీలని అన్నారు. అనంతరం స్కోచ్ అవార్డు అందుకున్న సందర్భంగా బీసీ సంక్షేమ సంఘ కార్పొరేషన్ చైర్మన్లు మంత్రి సవితను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పలువురు బీసీ సంక్షేమ సంఘాల చైర్మన్లు అబద్ధయ్య, వీరంకి గురుమూర్తి, రోణంకి కృష్ణమూర్తి, ఆకాశపు స్వామి, వెంకటరమణప్ప, వెంకటలక్ష్మి, నాదెండ్ల బ్రహ్మం చౌదరి, దూండీ రాకేశ్ సహా పలువురు డైరెక్టర్లు, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వీధి విక్రయదారుల మేలు దిశగా ఆపరేషన్ లంగ్స్ కార్యక్రమం

**-అర్హులైన వీధి విక్రయదారుల గుర్తింపుకు జీవీఎంసీ చర్యలు.**

**-అపోహలు, వదంతులు, అసత్య ప్రచారాలను నమ్మవద్దు.**

**యూ.సీ.డి ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.ఎం. సత్యవేణి**

**విశాఖపట్నం, జయజయహే**



మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ ఆపరేషన్ లంగ్స్ కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. పాదచార మార్గాలు, రహదారులు, ముఖ్య కూడళ్లలోని తాత్కాలిక ఆక్రమణలను తొలగించి ప్రజల రక్షణ, సౌకర్యాలను కల్పించడం ఒక వైపు జరుగుతుండగా, మరోవైపు వీధి విక్రయదారుల సంక్షేమం కోసం ప్రత్యామ్నాయ ఏర్పాట్లు కూడా చేపడుతోందని, జీవీఎంసీ అర్హులైన వీధి విక్రయదారులను గుర్తించి వారికి వ్యాపార అవకాశాలు, జీవనోపాధి ప్రయోజనాలు కల్పించే చర్యలు తీసుకుంటోందని ,ఈ కార్యక్రమంపై ఎటువంటి అపోహలు, వదంతులు, అసత్య ప్రచారం నమ్మవద్దని యూ.సీ.డి ప్రాజెక్ట్ డైరెక్టర్ పి.ఎం. సత్యవేణి వీధి విక్రయదారులు, ప్రజలకు మంగళవారం పత్రికా ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు. ఈ దిశగా కమిషనర్ ఆదేశాల మేరకు జోనల్ కమిషనర్లు ఇప్పటికే జోనల్ కార్యాలయాలలో వీధి విక్రయదారుల కమిటీ సభ్యులతో సమావేశాలు నిర్వహించారన్నారు. ఆపరేషన్ లంగ్స్ ముఖ్య ఉద్దేశ్యం నగర పరిశుభ్రత, రక్షణతో పాటు ప్రజలు, పాదచారులు, వాహనదారులకు సౌకర్యాలు కల్పించడం, అలాగే వీధి విక్రయదారుల వ్యాపార ప్రయోజనాలను కాపాడుతూ వారికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా స్వేచ్ఛగా వ్యాపారం చేసుకునే వెసులుబాటు కల్పిస్తామని ఆమె తెలిపారు. ఈ ప్రక్రియలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వీధి విక్రయదారుల చట్టం మరియు వీధి విక్రయ విధాన మార్గదర్శకాల్లో అర్హులుగా గుర్తింపు పొందిన వారికి ప్రత్యామ్నాయ సౌకర్యాలు కల్పిస్తామని ప్రాజెక్ట్ డైరెక్టర్ తెలిపారు. ఇప్పటికే నగరంలో 21 విక్రయ జోన్లను టౌన్ ప్లానింగ్ శాఖ గుర్తించి ప్రభుత్వానికి నివేదించిందని, అదనంగా మరిన్ని విక్రయ జోన్లను గుర్తించి ప్రభుత్వానికి ప్రతిపాదిస్తున్నామని ఆమె పేర్కొన్నారు. ఆపరేషన్ లంగ్స్‌లో భాగంగా ఆక్రమణల తొలగింపు విషయమై ఎటువంటి అపోహలు, వదంతులు, అసత్య ప్రచారం నమ్మవద్దని ప్రజలు, వీధి విక్రయదారులకు ప్రాజెక్ట్ డైరెక్టర్ విజ్ఞప్తి చేశారు.

## శ్రీ కనకా పరమేశ్వరి దసరా నవరాత్రిలో భాగంగా సరస్వతి దేవి అలంకారం

**అనకాపల్లి, జయజయహే**



అనకాపల్లి హెూల్ సేల్ కూరగాయల సమీపానగల శ్రీ శ్రీ శ్రీ వాసవికన్యకా పరమేశ్వరి దేవాలయంలో మంగళవారం శ్రీ కన్యక పరమేశ్వరి అమ్మవారు సరస్వతి దేవి అలంకరణ చేయడం జరిగింది ఈ పూజా కార్యక్రమానికి విద్యార్థిని విద్యార్థులు ఎక్కువమంది హాజరై అమ్మవారికి కుంకుమ పూజలు భక్తితో నిర్వహించుకున్నారు ఆలయ కమిటీ సభ్యులు ఉత్సవ కమిటీ చైర్మన్ కోరుకొండ బుచ్చిరాజు కో చైర్మన్ డాక్టర్ గ్రంధి సురేష్ కుమార్ ఆలయ అధ్యక్షుడు బిల్లపాటి కృష్ణ కుమార్ కార్యదర్శి కొరుపోలు జగదీశ్వరరావు, శ్రీధరాల సోమరాజు ఉప్పల శ్రీనివాసరావు ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు పుస్తకాలు పెన్నులు పెన్సిల్లు, స్కేలు, పరీక్ష అట్ట ఇవన్నీ పంపిణీ చేయడం జరిగింది.



## ప్రజలకు అందుబాటులో నూతన పన్నుల విధానం తెచ్చిన ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు తెలుపుతున్న దేశ ప్రజలు

**అనకాపల్లి, జయ జయహే**

దేశ చరిత్రలో కొత్త శకానికి నాంది పలుకుతూ ప్రతి వర్గానికి మేలు చేసేలా నూతన పన్నుల విధానం అమల్లోకి వస్తున్న సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వర ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోడీకి ,హార్థిక మంత్రి నిర్మల సీత రామన్ కి బిజెపి అభిమానులు ప్రజలు మోడీకి నిర్మలా సీతారామన్ కి పాలాభిషేకం నిర్వహించి కృతజ్ఞతలు తెలుపుతూ జయ జయ ధ్వనాలు పలికారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బొడ్డేడ నాగేశ్వరరావు, బి రతన్, భరత్ ,గొర్లి రామనాయుడు ఉపాధ్యక్షులు ఈశ్వర్ ప్రసాద్, కర్రి రామకృష్ణ ,పలక రవి కొణతాల అప్పలరాజు, సోషల్ మీడియా కన్వీనర్ బుడ్డోడు భాస్కరరావు శేషగిరిరావు ఐఏ నాయుడు భానుమతి ఓరుగంటి నాగమణి కనకమహాలక్ష్మి మండల అధ్యక్షులు నర్సింగ్ యాదవ్ కపీరి తాతారావు మల్ల కాళేశ్వరం జి సామ్రాట్ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## షటిల్ టోర్నమెంట్‌కు రండి

**రాజమహేంద్రవరం, జయజయహే:**



రాష్ట్ర ఐటి మరియు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌ను రాజమహేంద్రవరం సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మంగళవారం మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఈ నెల 25వ తేదీ నుంచి 28వ తేదీ వరకు రాజమహేంద్రవరం నారాయణపురంలోని ఇండోర్ షటిల్ కోర్టులో జరగనున్న జాతీయ స్థాయి షటిల్ టోర్నమెంట్ పోటీలకు హాజరుకావాలంటూ ఆయనకు ఆహ్వాన పత్రాన్ని అందజేశారు.



## దసరా శరన్నవరాత్రులు పురస్కరించుకొని నూకాంబిక అమ్మవారిని దర్శించుకున్న అనకాపల్లి జిల్లా కలెక్టర్ విజయకృష్ణ

**అనకాపల్లి,జయ జయహే**

ఉత్తరాంధ్ర ఇలవేల్పు అందరికీ ఆరాధ్య దైవమైన అందరికీ ఇష్ట దైవమైన అమ్మలగన్న అమ్మ అనకాపల్లి నూకాలమ్మను అనకా పల్లి జిల్లా కలెక్టర్ మంగళవారం దర్శించడం జరిగింది. దేవాలయ పాలక సభ్యులు ఆలయ చైర్మన్ గొల్ల బాబు కలెక్టర్ విజయకృష్ణ కు సాదరంగా వేద పండితులు వేద మంత్రోచ్చారణల మధ్య మేళతాళాలతో ఆమెకు స్వాగతం పలుకుతూ దేవాలయంలోకి తోడుకుని వెళ్ళారు ఆమె అమ్మవారి కుంకుమ పూజలు శ్రీ చక్ర అర్చన పంచామృత అభిషేకాలు అనంతరం అమ్మవారికి నక్షత్ర హారతి 11 పట్టు వస్త్రాలు సమర్పించడం జరిగింది. ఆలయ ముఖ మండపంలో జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణ ఆలయ చైర్మన్ గొల్ల బాబు ఆమెను ఘనంగా సత్కరించి అమ్మవారి సారే చిత్రపటాన్ని అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆలయ సహాయ కమిషనర్ టి సుధారాణి ఉత్సవ కమిటీ మాజీ చైర్మన్ పీల నాగ శ్రీను ధర్మకర్తలు తదితరులు పాల్గొన్నారు






## డాక్టర్ కొండవలస నరేష్ కుమార్‌కు "జాతీయ అవార్డ్"

**శ్రీకాకుళం, జయజయహే**

శ్రీకాకుళం నగరంలో ఇంటర్మీడియట్, డిగ్రీ, ఇంజనీర్ కళాశాలలో ఫిజిక్స్ లెక్చరర్ గా భౌతిక శాస్త్ర రంగంలో పలు పరిశోధనలు చేస్తున్న, డాక్టర్ కొండవలస నరేష్ కుమార్ కి, జాతీయస్థాయిలో కీర్తి చక్ర అవార్డును హైదరాబాద్ రవీంద్రభారతిలో జరిగిన సన్మాన సభలో ప్రధానం చేశారు. డాక్టర్ కొండవలస నరేష్ కుమార్ గతంలో ఫిజిక్స్ సబ్జెక్టులో సివి.రామన్ అవార్డు, సేవరత్న అవార్డు, బెస్ట్ టీచర్ అవార్డు, లఫ్లీ హుడ్ అవార్డు, అచీవ్మెంట్ అవార్డు అందుకున్న ఏకైక లెక్చరర్ గా పేరుగాంచారు. ఇలాంటి ఎన్నెన్నో అవార్డులు పొందిన డాక్టర్ కొండవలస నరేష్ కుమార్ శ్రీకాకుళం జిల్లా వాసి కావడం మన అదృష్టమని పలువురు ప్రముఖులు, వక్తలు, విద్యావేత్తలు హర్షవ్యక్తం చేశారు. కొండవలస నరేష్ కుమార్ మంగళవారం మాట్లాడుతూ శ్రీ గౌతమేశ్వర సాహితీ కళా సేవా సంస్థ, శ్రీ ఆర్యనీ సకల కళావేదిక ఆధ్వర్యంలో జాతీయస్థాయి 2025 సంవత్సరానికి గాను కీర్తి చక్ర పురస్కారము అందుకోవటం ఆనందంగా ఉందని, ఈ కార్యక్రమానికి శ్రీ గౌతమేశ్వర అండ్ ఆర్య నీ సంస్థల వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ శ్రీధర్, తెలంగాణ సాంస్కృతిక సారథి చైర్మన్ డాక్టర్ జి వెన్నెల గద్దర్, ప్రముఖ కవి విమర్శకులు శతాధికా పుస్తక ప్రచురణకర్తలు డాక్టర్ వైరాగ్యం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారని, ఈ జాతీయస్థాయి అవార్డును అందుకోవడానికి తన తల్లిదండ్రుల ఆశీర్వాదం, కుటుంబ సభ్యులు, సహోద్యోగులు ప్రోత్సాహం ముఖ్యంగా తన అర్ధాంగి, కుమార్తెల సహాయ సహకారాల వల్లనేనని తెలిపారు.

## కుంభమేలా చేసుకున్న పుణ్యమేంది

# మేడారం చేసుకున్న పాపమేంది

**ఆదివాసీ జాతరకు కేంద్రం నిధులు ఇవ్వాల్సిందే**

**కేంద్రానికి సిఎం రేవంత్ డిమాండ్**

**మేడారం సందర్శన..అభివృద్ధి పనులపై సమీక్ష**

**జాతర లోగా పనుల పూర్తికి ఆదేశాలు**

**గద్దెలను దర్శించుకుని ప్రత్యేక పూజలు**

**నిలువెత్తు బంగారం సమర్పించిన రేవంత్ రెడ్డి**



ములుగు, జయజయహే

ఆదివాసీల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం కృషి చేస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. కుంభమేళాకు రూ.వేల కోట్లు ఇస్తున్న కేంద్రం.. ఆదివాసుల కుంభమేళా 'మేడారం జాతర'కు మాత్రం ఎందుకు నిధులు ఇవ్వడంలేదని ప్రశ్నించారు. ఈ జాతరకు జాతీయ హోదా గుర్తింపు ఇవ్వాలని, ఈ మేరకు నిధులు మంజూరు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ములుగు జిల్లా మేడారం సమ్మక్క-సారలమ్మ అమ్మవార్ల గద్దెలను దర్శించుకున్న అనంతరం ఆలయ అభివృద్ధి పనులపై అధికారులతో సమీక్షించారు. అనంతరం ఏర్పాటు-చేసిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ఆలయ అభివృద్ధి బాధ్యతతో కూడిన భావోద్వేగమని పేర్కొన్నారు. ఈ పనులతో మంత్రి సీతక్కతోపాటు- తన జన్మ ధన్యమైనట్లేనన్నారు. సమ్మక్క- సారలమ్మ ఆశీస్సులతో 2023 ఫిబ్రవరి 6న ఇక్కడినుంచే పాదయాత్ర మొదలు పెట్టా. తెలంగాణకు పట్టిన చీడపీడలను వదిలించేందుకు ఈ గడ్డపై నుంచి అడుగులు వేశాం. ఆనాడు పాలకులు సమ్మక్క -సారలమ్మ ఆలయ అభివృద్ధిపై వివక్ష చూపారు. కానీ, మా ప్రభుత్వం ఎన్ని రూ.కోట్లయినా మంజూరు చేసేందుకు సిద్ధంగా ఉంది. ఆదివాసులను, పూజారులను, సంప్రదాయ కుటుంబాలను ఇందులో భాగస్వాములను చేస్తున్నాం అని అన్నారు. సమ్మక్క, సారలమ్మ ఆశీర్వాదంతోనే ప్రజా ప్రభుత్వం ఏర్పడింది. శాశ్వత ప్రాతిపదికన ఆలయాన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయించాం. స్థానికుల అభిప్రాయాలు తెలుసుకొనేందుకే ఇక్కడికి వచ్చానని వివరించారు. 100 రోజుల్లో పనులు పూర్తయ్యేలా అధికారులు చూడాలి. రాతి కట్టడాలతోనే నిర్మాణాలు ఉండేలా డిజైన్లు రూపొందించాం. ప్రకృతి వైపరీత్యాలను తట్టుకొనేలా నిర్మాణాల రూపకల్పన చేశాం. జంపన్నవాగులో నీరు నిల్వ ఉండేలా ప్రణాళికలు రూపొందించాలి. రాబోయే వంద రోజుల్లో నిష్ఠతో పనులు పూర్తి చేయాలి. రాతి కట్టడాలే నిర్మిస్తాం. మహా జాతర నాటికి పనులు పూర్తి చేస్తాం. స్థానికుల భాగస్వామ్యం, సహకారంతోనే ఇది సాధ్యం. మహా జాతరకు మళ్లీ వస్తా. ఈసారి జాతరను గొప్పగా చేసుకుందాం అని సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. అంతకుముందు మేడారం ఆలయ అభివృద్ధిపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో భాగంగా పూజారులు, ఆదివాసీ సంఘాల ప్రతినిధుల అభిప్రాయాలను సీఎం రేవంత్ తెలుసుకున్నారు. పోరాటానికి, పౌరుషానికి స్ఫూర్తి సమ్మక్క, సారలమ్మలు. ఆ అమ్మవార్ల ఆశీర్వాదంతో ప్రజాప్రభుత్వం ఏర్పడింది. నేను ఎమ్మెల్యేగా ఎన్నికైనప్పటి నుంచి వనదేవతలను సందర్శిస్తున్నా. ప్రకృతి వైపరీత్యాలనూ తట్టు-కునేలా శాశ్వత ప్రాతిపదికన ఆలయాన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయించాం. సంప్రదాయంలో వీసమెత్తు కూడా తేడా రాకుండా ఉండాలనేదే మా అభిమతం. ఆదివాసీ పోరాట చరిత్రను, స్ఫూర్తిని భవిష్యత్తు తరాలకు అందించేలా పనిచేయాలని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ సమావేశంలో ఆలయ పూజారులు, ఆదివాసీ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. అలయ అభివృద్ధి, విస్తరణకు సంబంధించిన ప్రణాళికలు, డిజైన్‌లను అధికారులు పూజారులకు, ఆదివాసీ సంఘాలకు వివరించారు. ఈ ప్రణాళికలపై ఆలయ పూజారులు, ఆదివాసీ సంఘాల ప్రతినిధుల అభిప్రాయాలు తెలుసుకున్న సీఎం, వారి ఏకాభిప్రాయం పొందిన తర్వాతనే పనులు ప్రారంభించాలని నిర్ణయించారు. ఈ సందర్భంగా ఆయన ఆదివాసీల సంస్కృతికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్లు- స్పష్టం చేశారు. ఆదివాసీలు దేశానికి మూలవాసులని, వారి సంప్రదాయాలు, విశ్వాసాలను పరిగణనలోకి తీసుకుని మాత్రమే ఆలయాన్ని అభివృద్ధి చేస్తామని.. వారి సంప్రదాయంలో ఏమాత్రం మార్పు రాకుండా చూస్తామని హామీ ఇచ్చారు. ఆలయ అభివృద్ధిని డబ్బులతో కాకుండా భక్తితో చూడాలని, ఈ నమ్మకాన్ని మరింత పెంచేలా పనులు జరగాలని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ పనులు వంద రోజుల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం నిధులు విడుదల చేయడానికి సిద్ధంగా ఉందని, పనులను పూర్తి చేసే బాధ్యత అధికారులదేనని పేర్కొన్నారు. జంపన్న వాగులో నీరు నిల్వ ఉండేలా చెక్‌డ్యామ్‌లు నిర్మించాలని సాగునీటి పారుదల శాఖ అధికారులను ఆదేశించారు. ఇంకా ఆలయ అభివృద్ధి కోసం ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు-చేయాలని కూడా సూచించారు. తన రాజకీయ ప్రస్థానం గురించి మాట్లాడుతూ.. తాను ఎమ్మెల్యేగా ఎన్ని-కై-నప్పటి నుంచి అమ్మవార్లను దర్శించుకుంటున్నానని అమ్మవార్ల ఆశీర్వాదంతోనే ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని పేర్కొన్నారు. ఆదివాసీల పోరాటానికి సమ్మక్క, సారలమ్మలు స్ఫూర్తి అని కొనియాడారు. ఆదివాసీలు దేశానికి మూలవాసులని పేర్కొంటూ, వారి సంక్షేమం కోసం ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఐటీడీఏ ప్రాంతాల్లో అదనంగా ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసినట్లు చెప్పారు. ఏ సంక్షేమ పథకం అయినా ఆదివాసీల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని అమలు చేస్తున్నామని అన్నారు. సమ్మక్క సారక్కల గద్దెల అభివృద్ధి, ప్రాంగణ పునర్నిర్మాణం మా జీవితంలో గొప్ప ఘట్టం. ఆలయ అభివృద్ధికి ఎన్ని కోట్లయినా ప్రభుత్వం మంజూరు చేసేందుకు సిద్ధం. ఈ కార్యక్రమంలో ఆదివాసీలు, పూజారులు, సంప్రదాయ కుటుంబాలందరినీ భాగస్వాములను చేస్తున్నాం అని స్పష్టం చేశారు. మహాజాతరకు ముందే పనులు పూర్తిచేసేలా అధికారులు పగలు, రాత్రి పనిచేయాలని ఆదేశించారు. భక్తితో, సమ్మక్క మాలధారణ చేసినట్లుగా విధులు నిర్వర్తించాలని సూచించారు. అదే సమయంలో, కేంద్రంపై విరుచుకుపడిన సీఎం రేవంత్ రెడ్డి, కుంభమేళాకు వేలకోట్లు- ఇస్తున్న కేంద్రం, ఆదివాసీ కుంభమేళా మేడారం జాతరకు నిధులు ఎందుకు ఇవ్వడంలేదు? జాతీయ స్థాయిలో మేడారం జాతరకు గుర్తింపు ఇవ్వాలని, నిధులు మంజూరు చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేస్తున్నాం' అని స్పష్టం చేశారు. మహాజాతర సమయంలో తిరిగి వచ్చి, ఈ జాతరను మరింత ఘనంగా నిర్వహిస్తామని భక్తులకు హామీ ఇచ్చారు. చివరగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలయ పూజారులను సత్కరించారు. అలాగే ఆయన నిలువెత్తు బంగారాన్ని అమ్మవారికి సమర్పించారు.



## జీయస్టీ - స్థానిక ఉత్పత్తి రంగానికి ఊతం

**రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు**

శ్రీకాళహస్తి, జయజయహే

వికసిత్ భారత్-2047 సాధనే లక్ష్యంగా ఆత్మనిర్భర్ భారత్ కు బాటలు వేస్తూ స్థానిక ఉత్పత్తి రంగానికి జీయస్టీ సంస్కరణలు ఊతమిస్తాయని తెలుగుదేశం పార్టీ, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు ఆశాభావం వ్యక్తం చేశారు. డబుల్ ఇంజిన్ సర్కార్ డబుల్ బెనిఫిట్ ఇస్తూ, జియస్టీ 4 శ్లాబుల నుంచి 2 శ్లాబులకు పరిమితం చేయబడిందని, దీని వలన రాష్ట్రం లోని ప్రతీ కుటుంబానికి సుమారు రూ. 15,000/- ఆదా అవుతుందని తెలుపుతూ హర్షం వ్యక్తం చేశారు. కులమతాలకు అతీతంగా ప్రతీ ఒక్క వర్గానికి జీఎస్టీ పండుగ వచ్చిందని, 375 రకాల వస్తువులపై ధరలు తగ్గింపుతో జీఎస్టీ పన్ను సంస్కరణలు అమలులోకి రావడం భారతదేశ ఆర్థిక వ్యవస్థ సాధించిన గొప్ప విజయం అని కొనియాడారు. పేద, మధ్య తరగతి కుటుంబాలకు ఊరట కలిగిస్తూ, రోజువారీ అవసరాల నుంచి గృహోపయోగ వస్తువులు వరకు ప్రతీదీ అతితక్కువ ధరలలో సామాన్య ప్రజలకు అందుబాటులోకి వచ్చిందని తెలిపారు. కార్లు,బైకులు మరియు ఎలక్ట్రానిక్ వస్తువుల ధరలలో భారీ తగ్గింపు రావడం పేద,మధ్యతరగతి కుటుంబాలకు కాస్త ఊరటనిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి డా.జి.దశరథాచారి, వన్నెకుల క్షత్రియ సంక్షేమం, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు తదితరులు పాల్గొన్నారు.



## విద్యుత్ సరఫరాలో సమస్యలు

# తలెత్తకుండా ప్రత్యేక చర్యలు

**విద్యుత్ శాఖ డిఈ వేణుగోపాల్**

ముంచంగిపుట్టు, జయజయహే:

విద్యుత్ సరఫరాలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని విద్యుత్ శాఖ డిఈ వేణుగోపాల్

అన్నారు.మండల కేంద్రంలోని స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్‌లో మాకవరం ఫీడర్‌కు చెందిన కొత్త బ్రేకర్లను మంగళవారం విద్యుత్ శాఖ అధికారులు ఏర్పాటు చేసారు. ఈ పనులను డిఈ వేణుగోపాల్ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాకవరం ఫీడర్లో బ్రెకర్లు ఏర్పాటు వలన విద్యుత్ సరఫరాలో నెలకొన్న సాంకేతిక సమస్యలు పరిష్కారం అవుతాయని,2007లో ఏర్పాటు చేసిన బ్రెకర్లు నేటికీ వినియోగించడం వలన విద్యుత్ సరఫరాలో సమస్యలు వస్తుండేవని, ప్రసుత్తం ఏర్పాటు చేసిన ఆధునిక బ్రెకర్లు వలన మెరుగైన విద్యుత్ సరఫరా ఎటువంటి సమస్యలు లేకుండా జరుగుతుందని, గిరిజన గ్రామాల్లో విద్యుత్ సమస్యలు లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏడి మురళీమోహన్, ఏఈ సురేష్, విద్యుత్ సిబ్బంది పాల్గోన్నారు.



## దసరా నవరాత్రుల ఉత్సవంలో

# అమ్మవారిని దర్శించుకున్న పద్మజా

విశాఖపట్నం జయ జయహే

పెదగదలి వంశీకృష్ణ యువసేన అధ్యక్షులు ధూళి రఘు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నవరాత్రి ఉత్సవాలలో దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ సతీమణి పద్మజా పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక కుంకుమ పూజ అనంతరం తీర్థ ప్రసాదములను అందజేశారు. అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించే అమ్మవారి నవరాత్రుల మహెూత్సవంలో పాల్గొనడం సంతోషంగా ఉందని పద్మజ తెలిపారు. కార్యక్రమంలో దూళి రఘు కుటుంబ సభ్యులు మరియు అభిమానులు, భక్తులు పాల్గొన్నారు.

## అంతరాష్ట్ర దొంగ ప్రభాకర్ కోసం

# పోలీసుల వేట

రాజమహేంద్రవరం, జయజయహే:



విజయవాడ కోర్టుకు హాజరుపరిచి రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలిస్తున్న క్రమంలో పోలీసుల కన్నుగప్పి తప్పించుకున్న మోస్ట్వాంటెడ్ క్రిమినల్ బత్తుల ప్రభాకర్ కోసం పోలీసులు ముమ్మరంగా గాలిస్తున్నారు. విజయవాడలో ఒక కేసులో హాజరుపరిచే నిమిత్తం ఇతడిని రాజమండ్రి సెంట్రల్ జైలు నుండి తీసుకెళ్లిన ఏఆర్ పోలీసులు కోర్టు విచారణ అనంతరం రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలిస్తున్న క్రమంలో దుద్దుకూరు వద్ద ఒక జాతీయ రహదారి చెంతనే ఉన్న ఒక హ్నోటల్ వద్ద పోలీసులు వాహనం నిలిపారు. ఆ క్రమంలో ప్రభాకర్ తనకు మూత్రం వస్తోందని సంకెళ్లు తీయాలని కోరగా పోలీసులు తన సంకెళ్లను తొలగించగానే ప్రభాకర్ క్షణంలో పొలాల్లోకి పారిపోయాడు. దీంతో ఏఆర్ పోలీసుల సమాచారంతో స్థానిక యువకుల సహకారం తీసుకుని దేవరపల్లి పోలీసులు డ్రోన్ల సహాయంలో ముమ్మరంగా గాలింపు చర్యలు చేపట్టారు. సంఘటనా స్థలాన్ని ఏలూరు రేంజ్ ఐజీ అశోక్కమార్, తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్, కొవ్వూరు డీఎస్పీ దేవకుమార్లు సందర్శించి గాలింపు చర్యలను పర్యవేక్షిస్తున్నారు. ముద్దాయి ప్రభాకర్ పై ఆంధ్రా, తెలంగాణ, కేరళ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల్లో దాదాపు 86 కేసులకు పైగా నమోదయ్యాయని తెలుస్తోంది. ఇటువంటి నేరస్తుణ్ణి తరలించే సమయంలో అప్రమత్తంగా ఉండాల్సిన పోలీసు యంత్రాంగం సాధారణంగా వ్యవహరించడంతో ఈ సంఘటన జరిగినట్టు చెబుతున్నారు. గత ఏడాది జూన్ 29వ తేదీన అర్ధరాత్రి సమయంలో విజయవాడ ఎనికేపాడులోని ఎస్ఆర్కే ఇంజనీరింగ్ కాలేజ్, కృష్ణాజిల్లా తేలప్రోలులో ఉషారామ ఇంజనీరింగ్ కాలేజీల్లో జరిగిన చోరీల్లో ప్రభాకర్పై కేసులు నమోదు కాగా ఈ ఏడాది ఫిబ్రవరిలో హైదరాబాద్ పోలీసులు అరెస్టు చేయగా పీటీ వారెంట్పై ప్రభాకర్ను విజయవాడ సీసీఎస్ పోలీసులు కోర్టులో హాజరుపరిచి రాజమండ్రి సెంట్రల్ జైలుకు రిమాండ్ నిమిత్తం తరలించారు. ఈ కేసు విచారణ నేపథ్యంలో సోమవారం ఉదయం అతనిని విజయవాడ కోర్టుకు తీసుకెళ్లి తిరిగి రాజమండ్రికి తీసుకువస్తుండగా ఈ సంఘటన జరిగింది. ఈ నేపథ్యంలో విజయవాడ నగర నగర పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు పోలీసులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. ముద్దాయి ఆచూకీ కోసం మూడు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎస్కార్ట్ విధులు నిర్వహించడంలో నిర్లక్ష్యం వహించారని మండిపడ్డారు. రిమాండ్ ముద్దాయి తప్పించుకోవడానికి కారణమైన ఇద్దరు హెడ్ కానిస్టేబుళ్లను సస్పెండ్ చేసినట్లు పేర్కొన్నారు. బత్తుల ప్రభాకర్ ను పట్టుకోవడానికి ఏ.ఆర్.ఏ.డి.సి.పి. కుంబా కోటేశ్వరరావు నేతృత్వంలో బృందాలను ఏర్పాటు చేసినట్లు కమిషనర్ రాజశేఖర బాబు తెలిపారు. ముద్దాయి కోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక బృందాలు చుట్టుపక్కల జిల్లాలు అయిన కృష్ణా, తూర్పు గోదావరి, ఏలూరు, పశ్చిమ గోదావరి పోలీసులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఎట్టి పరిస్థితులలో ముద్దాయిని పట్టుకోవాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు. పారిపోయిన సమయంలో ముద్దాయి బత్తుల ప్రభాకర్ చేతికి హేండ్ కప్స్ ఉన్నాయని, వైట్ కలర్ టీ షర్ట్, బ్లాక్ ట్రాక్ ఫ్యాంట్ ధరించి ఉన్నాడని పోలీసులు తెలిపారు. ముద్దాయి ఆచూకీ తెలిసిన వారు దేవరపల్లి సీఐ నెంబర్ 94407 96584కు, ఎస్ఐ నెంబర్ 94407 96624లకు సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారికి తగిన పారితోషికం ఇవ్వబడుతుందని తెలిపారు.



## ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపిన

# మైదాన ప్రాంత గిరిజనులు

దేవరాపల్లి, జయజయహే

మాడుగుల నియోజవర్గంలోని మైదాన ప్రాంతంలో ఉన్న గిరిజనులను నాన్ షెడ్యూల్ ఏరియాలో చేర్చి గిరిజనులకు న్యాయం చేయాలని మాడుగుల నియోజవర్గ ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఎమ్మెల్యే బండారు శాసనసభలో మాట్లాడుతూ మైదానం ప్రాంతం నాన్ షెడ్యూల్ ఏరియాలో లేకపోవడం వలన గిరిజనులకు ఐటీడీఏ, ప్రభుత్వం నుంచి ఏ పథకాలు ఏవి వర్తించడం లేదన్నారు. దీనిపై ప్రభుత్వం దృష్టి సారించి ఏజెన్సీ ప్రాంతంలో ఉన్నటువంటి గిరిజనులకు వర్తించే అన్ని పథకాలు నాన్ షెడ్యూల్ ఏరియాలో ఉన్న గిరిజనులకు కూడా వర్తింపజేయాలన్నారు. మైదాన ప్రాంత గిరిజన సమస్యలు అసెంబ్లీలో ప్రస్తావించడం పట్ల తామరబ్బ పంచాయితీ గిరిజనులు ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గిరిజన సమస్యలు కృషి చేసిన మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావుకి అభినందనలు తెలిపారు. ఈ మేరకు గిరిజనులు మంగళవారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో తామరబ్బ గిరిజన పంచాయతీ గ్రామ శాఖ అధ్యక్షులు శెట్టి మంగరాజు, గ్రామ కార్యదర్శి మొసలి తమ్మయ్య, బూత్ కన్వీనర్ శెట్టి అప్పలకొండ, దెబ్బరి రాజుబాబు బూత్ కో కన్వీనర్, గ్రామ కార్యదర్శి ఉబేటి రాజు, జుత్తాడ అప్పలకొండ, మొసలి గౌరీ, దురియ సత్యం, టిడిపి నాయకులు మొసలి పైడి రాజు, గిరిజన ప్రజలు మహిళలు పాల్గొన్నారు.



# బరువు తగ్గాలనుకుంటున్నారా?

## మీ కిచెన్‌లో ఈ మార్పులు చేయండి చాలు

తరచూ బయటి ఆహారం తినడం, మద్యపానం, ధూమపానం వంటి అలవాట్ల కారణంగా బరువు వేగంగా పెరగటానికి దారితీస్తుంది. బరువు పెరగడానికి అనారోగ్యకరమైన ఆహారం మాత్రమే కారణం కాదు.. క్రమరహిత జీవనశైలి కూడా ఓ కారణమే. దీంతో శరీరంలో కొవ్వు పేరుకుపోతుంది. అధిక బరువు వల్ల అధిక రక్తపోటు, కొలెస్ట్రాల్, మధుమేహం వంటి వ్యాధులు దాడిచేస్తాయి. కాబట్టి ఊబకాయం గురించి తెలియకుండా బరువును అదుపులో ఉంచుకోవడం అసాధ్యం. బరువు తగ్గాలనుకుంటే ఆహారాన్ని మార్చుకోవాలి. రోజువారీ వ్యాయామం కూడా చేయాలి. అయితే ఆహారంతో పాటు వంటగదిలో కూడా కొన్ని మార్పులు చేసుకోవడం ముఖ్యం. సరైన ఆహారాన్ని ఫ్రిజ్‌లో నిల్వ చేసుకోవాలి. ప్యాక్ చేసిన ఫుడ్ లేదా ఫాస్ట్ ఫుడ్ కొనకూడదు. ఫ్రిజ్‌లో పండ్లు, కూరగాయలను మాత్రమే ఉంచాలి. ఆకలితో ఫ్రిజ్‌ని తెరిచినప్పుడల్లా, ఆరోగ్యకరమైన ఆహారం మాత్రమే మీకు కనిపిస్తుంది. బరువు తగ్గాలంటే ఆహారంలో నూనెను తగ్గించాలి. ఇష్టం వచ్చినంత నూనె పోయకండి. ఒక చెంచా నూనె ఉపయోగించండి. నూనె, ఉప్పు, పంచదారను మితంగా ఉపయోగించడం వల్ల కూడా బరువు నివారించవచ్చు. అలాగేపప్పులు, చేపలు, మాంసాన్ని ఆహారంలో చేర్చుకోవచ్చు. వీటితో సలాడ్ చేసుకోవడం మర్చిపోవద్దు. విడిగా సలాడ్ తయారు చేయలేకపోయినా, దోసకాయ, టమోటా, ఉల్లిపాయ వంటి పండ్లు, కూరగాయలను కట్ చేసి తినడానికి ఉపయోగించాలి. భోజనం సమయంలో చిన్న ప్లేట్లు వాడాలి. అన్ని రకాల ఆహారాన్ని తీసుకోండి కానీ తక్కువ పరిమాణంలో తీసుకోండి. ప్లేట్ నిండా ఆహారం తీసుకుంటే కడుపుతోపాటు మనస్సు రెండింటినీ నింపుతుంది.

మైదా, శీతల పానీయాలు, పంచదార, ఐస్‌క్రీం, కుకీస్ వంటి ఆహారపదార్థాలు ఎంత తక్కువ తింటే అంత మంచిది. ఇంట్లో కేలరీల ఆహారాలు ఉంచుకోకూడదు. మీరు రుచికరమైన ఆహారం తినాలనుకుంటే, ఇంట్లో తయారు చేసుకోని తినవచ్చు.

# ఆన్‌లైన్ ఆఫర్ల జాతర

## అధికంగా ఆదా చేసుకోవాలంటే ఈ టిప్స్ పాటించండి

ఆన్‌లైన్ షాపింగ్ ప్లాట్ ఫాంలు మళ్లీ కళకళలాడుతున్నాయి. పంద్రాగస్టు వేడుకలు సమీపించడంతో అన్ని ప్రముఖ ఈ-కామర్స్ సైట్లు ఫెస్టివల్ సేల్స్ ను ప్రారంభించాయి. అమెజాన్, ఫ్లిప్ కార్ట్, మింత్రా, అజియో వంటి ప్లాట్ ఫారం సేల్స్ ప్రారంభించాయి. రానున్నది కూడా పండుగల సీజన్ కావడంతో ఇంకా సేల్స్ కొనసాగే అవకాశం ఉంది. వినాయక చవితి, దసరా, దీపావళి వరకూ సేల్స్ కొనసాగుతూనే ఉంటాయి. ఇక్కడ పెద్ద సంఖ్యలో ఆఫర్లు ఉంటాయి కాబట్టి కొనుగోలుదారులు కూడా వీటిపై ఆసక్తి చూపుతారు. అయితే ఇటువంటి సేల్స్ లో మీరు మరింత ఎక్కువగా ఆదా చేసుకునే అవకాశాలుంటాయి. అవగాహన లేకపోతే నష్టపోయే ప్రమాదం కూడా ఉంటుంది. అందుకే ఆన్ లైన్ ప్లాట్ ఫారంలలో షాపింగ్ చేసే వారికి ఇటువంటి బిగ్ సేల్స్ సమయంలో మోస పోకుండా.. ఎక్కువగా ఆదా చేసుకోవడానికి అవసరమయ్యే టిప్స్ మీకు అందిస్తున్నాం. ఇంకెందుకు ఆలస్యం చదివేయండి..



**అధికారిక వెబ్ సైట్లు..**
ప్లాట్ ఫాం ఏదైనా గానీ అది అసలుదా.. నకిలీదా అనేది తనిఖీ చేసుకోవాలి. డిజిటల్ మార్కెటింగ్ బాగా పెరిగాక.. ఆఫర్లు, డీల్స్ పేరిట సోషల్ మీడియా పోస్టులు పెరిగిపోతున్నాయి. వాటిపై క్లిక్ చేస్తే నకిలీ వెబ్ సైట్లలోకి మిమ్మల్ని తీసుకెళ్లి మోసం చేస్తాయి. అందుకే అధికారిక విక్రయ పేజీల్లో మాత్రమే షాపింగ్ చేయండి. అందులోనే ఆఫర్లు, తగ్గింపులు, క్యాష్ బ్యాక్ లను తనిఖీ చేసి, సద్వినియోగం చేసుకోండి.

**ప్లే గేమ్స్.. ఎర్న్ రివార్డ్స్..**
చాలా ఆన్‌లైన్ మార్కెట్‌ప్లేస్‌లు పండుగ విక్రయాల సమయంలో ఉత్సాహభరితమైన గేమ్‌లు, పోటీలను కలిగి ఉంటాయి. వీటిలో ఉచితంగా పాల్గొనొచ్చు. మీరు గెలిచినప్పుడు కాయిన్స్, వాలెట్ బ్యాలెన్స్, రివార్డు పాయింట్‌లు వస్తాయి. వాటిని రీడీమ్ చేసుకోవడం ద్వారా మీ బిల్లు తగ్గుతుంది. కొన్ని సందర్భాల్లో నగదు బహుమతులు కూడా వస్తాయి.



**సబ్ స్క్రిప్షన్..**
మెంబర్‌షిప్ లేదా సబ్‌స్క్రిప్షన్ (అమెజాన్ ప్రైమ్, ఫ్లిప్‌కార్ట్ ప్లస్/ప్రీమియం, మింత్రా ఇన్‌సైడర్ మొదలైనవి) కలిగి ఉండటం వలన ప్రత్యేకమైన ఆఫర్‌లు, మెరుగైన తగ్గింపులు, విక్రయానికి ముందస్తు యాక్సెస్ వంటి అద్భుతమైన ప్రయోజనాలు లభిస్తాయి. కంపెనీలు తరచుగా నిర్దిష్ట వినియోగదారులకు విక్రయానికి ముందు ఉచిత ట్రయల్ సభ్యత్వాన్ని అందిస్తాయి. ఈ సమయంలో వివిధ సబ్‌స్క్రిప్షన్ కూపన్‌లు, ఆఫర్‌లను కూడా కనుగొనవచ్చు. ఇది కూడా మీ బిల్లును తగ్గించేందుకు ఉపకరిస్తుంది.

**కూపన్ కోడ్‌లు**
ఆన్‌లైన్ మార్కెట్‌ప్లేస్‌లు వారి మార్కెటింగ్ అండ్ ప్రమోషనల్ స్ట్రాటజీల ప్రకారం పెద్ద పండుగ విక్రయాల సమయంలో చాలా కూపన్ కోడ్‌లతో వస్తాయి. ఈ కూపన్ కోడ్‌లు మీకు అదనపు డిస్కౌంట్‌లు లేదా క్యాష్‌బ్యాక్ లేదా ఇతర రివార్డ్‌లను అందిస్తాయి. వీటితో సేల్ డిస్కౌంట్‌ల కంటే ఎక్కువ లాభం పొందవచ్చు. మీరు ఉత్పత్తి పేజీలు, అధికారిక విక్రయ వెబ్‌పేజీలు, డీల్ సైట్‌లలో కూపన్ కోడ్‌లను చూడొచ్చు.

**యాప్ ప్రత్యేక ఆఫర్‌లు..**
ప్రయోజనాలను పొందడానికి యాప్‌లో మాత్రమే వర్తించే ఆఫర్‌లు ఉంటాయి. ఎందుకంటే ఎక్కువ మంది కొనుగోలుదారులను షాపింగ్ చేసేది మొబైల్లోనే. అందువల్ల, పండుగ సేల్ వ్యవధిలో ఎల్లప్పుడూ అధికారిక యాప్ లను తనిఖీ చేయండి. అక్కడ ఏమైనా ప్రత్యేకమైన ఆఫర్లు ఉండే అవకాశం ఉంది.

**క్యాష్‌బ్యాక్ సైట్‌లు**
మీకు క్యాష్‌బ్యాక్ అందించే వెబ్‌సైట్‌లు చాలా ఉన్నాయి. పండుగ విక్రయాల సమయంలో అవి అధిక క్యాష్‌బ్యాక్ రేట్లను కలిగి ఉంటాయి. ఇవి ఆన్ లైన్ వ్యాపారుల నుంచి కమీషన్ తీసుకుని మీ వాటాను మీకు క్యాష్ బ్యాక్ చేస్తాయి. అయితే ఇక్కడ నకీలలకు ఆస్కారం ఉంది. అప్రమత్తంగా ఉండాలి. లావాదేవీని ఎప్పటికప్పుడు ట్రాకింగ్ చేసుకోవాలి.

**బ్యాంక్, వాలెట్ ఆఫర్‌లు..**
ఇవి అదనపు పొదుపును అందిస్తాయి. ముఖ్యంగా పండుగ విక్రయాల సమయంలో వీటికి ఎక్కువ అవకాశం ఉంటుంది. బ్యాంక్ ఆఫర్‌లు మీకు తక్షణ తగ్గింపులను అందిస్తాయి, అయితే వాలెట్ ఆఫర్‌లు మీకు క్యాష్‌బ్యాక్‌ను అందిస్తాయి. బ్యాంక్ ఆఫర్‌లు క్రెడిట్ కార్డ్‌లు (మెరుగైన తగ్గింపులు), డెబిట్ కార్డ్‌లు, ఈఎంఐ, ఈఎంఐ యేతర షాపింగ్‌లపై అందిస్తాయి.

**అధిక విలువైన ఉత్పత్తులను షాపింగ్ చేయండి..**
అధిక విలువైన ఉత్పత్తులకు అధిక తగ్గింపులు లభిస్తాయి. ఎందుకంటే అవి మెరుగైన రాబడికి సహాయపడతాయి. ఇవి మొబైల్‌లు, రిఫ్రిజిరేటర్‌లు, వాషింగ్ మెషీన్‌లు, ఎయిర్ కండిషనర్లు, టెలివిజన్‌లు, ఫర్నీచర్, ల్యాప్‌టాప్‌లు మొదలైనవి కావచ్చు. ఇంతకు ముందు చెప్పినట్లుగా, బ్యాంక్ ఆఫర్‌లు పెద్ద ఆర్డర్‌లపై ఎక్కువ తగ్గింపులను ఇస్తాయి కాబట్టి మీరు ఇక్కడ కూడా ఎక్కువ ఆదా చేస్తారు.

**ముందుగా బుక్ చేయండి ..**
చాలా మంది నామమాత్రపు రేటుతో విక్రయానికి ముందు విక్రయ ధరల వద్ద ఎంపిక చేసిన ఉత్పత్తులను ప్రీ-బుకింగ్ చేయడానికి అనుమతిస్తారు. సేల్ సమయంలో మీరు మిగిలిన మొత్తాన్ని చెల్లించాలి. ఇక్కడ విక్రయ సమయంలో ధరతో సంబంధం లేకుండా మీకు ఆసక్తి ఉన్న ఉత్పత్తిని అదే విక్రయ ధరకు కొనుగోలు చేయవచ్చు. ఆ ఉత్పత్తికి అధిక డిమాండ్ ఉన్నట్లయితే, విక్రయం పెరుగుతున్న కొద్దీ దాని విక్రయ ధర పెరగవచ్చు. ఈ సమయంలో ప్రీ-బుకింగ్ మీకు సహాయపడుతుంది. అలాగే, మీరు 'అవుట్-ఆఫ్-స్టాక్' సమస్యల నుంచి తప్పించుకోవచ్చు.
వీటితో పాటు కొత్త యూజర్ ఆఫర్లు, ఎక్స్ చేంజ్ ఆఫర్లు, ఫస్ట్ డే, లాస్ట్ డే ఆఫర్లు మీకు అదనపు నగదును ఆదా చేయడానికి ఉపకరిస్తాయి.

# దేశంలోనే అత్యంత పొడవైన రైలు మార్గాలు



ఏమిటో తెలుసా?

భారతదేశంలో ప్రతిరోజూ చాలా మంది రైలులో ప్రయాణిస్తుంటారు. కొందరు వ్యక్తులు తమ గమ్యస్థానానికి చేరుకోవడానికి 1 గంట పడుతుంది. మరికొందరు తమ గమ్యస్థానానికి చేరుకోవడానికి 2 నుండి 3 రోజులు ప్రయాణం చేస్తారు. అయితే ఆసేతు హిమాచలం అంటే కన్యాకుమారి నుంచి కాశ్మీర్, ఈశాన్య భారతదేశం నుంచి దక్షిణ భారతదేశం వరకూ ప్రయాణించడానికి రైళ్లకు చాలా సమయం పడుతుంది. వీటిలో 2 నుంచి 3 రోజులు ప్రయాణించే అనేక రైళ్లు ఉన్నాయి. ఇందులో అతి సుదీర్ఘంగా ప్రయాణించే 5 రైళ్లు ఉన్నాయి. ఈ రోజు మనం భారతీయ రైల్వేలలో ఎక్కువ దూరం ప్రయాణించే రైళ్ల గురించి తెలుసుకుందాం..

**వివేక్ ఎక్స్‌ప్రెస్**
భారతదేశంలో ఎక్కువ దూరం ప్రయాణించే రైళ్లలో వివేక్ ఎక్స్‌ప్రెస్ పేరు కూడా ఉంది. ఈ రైలు అస్సాంలోని దిబ్రూఘర్ నుంచి తమిళనాడులోని కన్యాకుమారి వరకూ దాదాపు 4,200 కిలోమీటర్ల దూరం ప్రయాణిస్తుంది. రైలు వారానికోసారి నడుస్తుంది. ఈ రైలులో ప్రయాణాన్ని పూర్తి చేయడానికి సుమారు 80 గంటలు పడుతుంది. ఈ రైలు మార్గంలో 50 సార్లు కంటే ఎక్కువ ఆగుతుంది. ఈ రైలులో ప్రయాణిస్తున్నప్పుడు అస్సాంలోని పచ్చని తేయాకు తోటల నుంచి కన్యాకుమారిలోని ఇసుక బీచ్‌ల వరకు ఉండే అందమైన దృశ్యాలను ప్రయాణికులు చూడవచ్చు.

**హిమసాగర్ ఎక్స్‌ప్రెస్**
హిమసాగర్ ఎక్స్‌ప్రెస్ అనేది తమిళనాడులోని కన్యాకుమారి నుంచి జమ్మూ కశ్మీర్‌లోని కత్రా వరకు నడిచే వారపు రైలు. ఇది దాదాపు 3,800 కి.మీ.ల దూరాన్ని కవర్ చేస్తుంది. ఇది పొడవైన రైల్వే మార్గం. ఈ రైలు తన ప్రయాణాన్ని పూర్తి చేయడానికి సుమారు 73 గంటల 5 నిమిషాలు తీసుకుంటుంది. హిమసాగర్ ఎక్స్‌ప్రెస్ 12 రాష్ట్రాల గుండా వెళుతుంది. 71 స్టేషన్లలో ఆగుతుంది. కత్రాలోని వైష్ణో దేవి ఆలయాన్ని సందర్శించే ప్రయాణికులకు ఈ రైలు ఉత్తమ ఎంపిక.

**దిబ్రూఘర్ ఎక్స్‌ప్రెస్**
సుదీర్ఘంగా ప్రయాణించే రైళ్లలో దిబ్రూఘర్ ఎక్స్‌ప్రెస్ పేరు కూడా చేర్చబడింది. అస్సాంలోని న్యూ టిన్సుకియా నుంచి బయలుదేరి చివరి గమ్యస్థానానికి చేరుకునే ఈ రైలు 3,547 కి.మీ. ప్రయాణాన్ని పూర్తి చేయడానికి సుమారు 68 గంటలు పడుతుంది. మార్గంలో 35 స్టాప్‌లు ఉన్నాయి. దిబ్రూఘర్ ఎక్స్‌ప్రెస్‌లో ప్రయాణిస్తూ, ప్రయాణికులు గౌహతి, కోల్‌కతా, బెంగళూరు, విశాఖపట్నం, విజయవాడ వంటి నగరాల ద్వారా సుందరమైన ప్రయాణాన్ని ఆనందిస్తారు.

**కేరళ సంపర్క్ క్రాంతి ఎక్స్‌ప్రెస్**
కేరళ సంపర్క్ క్రాంతి ఎక్స్‌ప్రెస్ కేరళలోని తిరువనంతపురంను పంజాబ్‌తో కలుపుతూ 3,398 కి.మీ ప్రయాణిస్తుంది. ఈ ఎక్స్ ప్రెస్ తన గమ్యాన్ని చేరుకోవడానికి దాదాపు 54 గంటల 25 నిమిషాల సమయం పడుతుంది. యాత్రికులు భారతదేశం దక్షిణ, ఉత్తర ప్రాంతాల మధ్య ఉండే అందమైన ప్రదేశాలను చూడవచ్చు.

**సిల్చార్ సూపర్ ఫాస్ట్ ఎక్స్‌ప్రెస్**
ఈ రైలు ప్రతివారం సిల్చార్, అస్సాం, సికింద్రాబాద్, గౌహతి మీదుగా తెలంగాణలో నడుస్తుంది. ఇది 2,875 కిలోమీటర్ల దూరాన్ని కవర్ చేస్తుంది. అలాగే ఈ ట్రైన్ ప్రయాణాన్ని పూర్తి చేయడానికి 54 గంటల 45 నిమిషాలు పడుతుంది.

Publisher suresh peddinti printed and published by him on behalf of SWANSIKAASRE PUBLICATIONS PUBLISHED AT 49-54-5/1, BALAYYASASTRY LAY OUT, VISAKHAPATNAM, 530013, 0891 2519333, 9603 22 3333, APTEL 2021/15454.feedback :jayajayahey@gmail.com